www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 15 సంచిక : 121 సోమవారం, జనవరి 26, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

## మున్సిపల్ ఎన్నికల వేళ అనూహ్య నిర్ణయం

### తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి



హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మున్సిపల్ ఎన్నికలు ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారు తున్నా యి. సీఎం రేవంత్ ఇప్పటికే మంత్రులకు జిల్లాల వారీగా మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు బాధ్యతలను అప్పగించారు. జిల్లాల పర్యటనలకు సిద్ధం అయ్యారు. బీజేపీ రాష్ట్ర ఇంఛార్జ్ లు హైదరాబాద్ లో మకాం వేసి మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ ని సమాయత్తం చేస్తున్నారు. ఇదే సమయంలో బీఆర్ఎస్ నాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పురపోరులో సత్తా చాటాలని భావిస్తోంది. మున్సిపల్ ఎన్నికలకు కౌంట్ డౌన్ మొదలైంది. ఒకటి, రెండు రోజుల్లోనే మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. ఈ మేరకు ఎన్నికల సంఘం తుది కసరత్తు చేస్తోంది. పార్టీలు సైతం కార్యాచరణ వేగవంతం చేసాయి. నేరుగా సీఎం రేవంత్ మున్సిపల్ ఎన్నికల కోసం జిల్లాల వారీగా కసరత్తు చేస్తున్నారు. అభ్యర్థుల ఖరారు నుంచి గెలుపు వరకు మంత్రులకు బాధ్యతలను సీఎం అప్పగించారు. జిల్లా పర్యటనల్లో వరాలు ప్రకటిస్తున్నారు. అటు పార్టీ హైకమాండ్ సైతం ఈ పుర పోరును సీరియస్ గా తీసుకుంది. ఈ ఫలితాలు మంత్రుల సమర్థతకు పరీక్షగా మారనున్నాయి. త్వరలో జరిగే మంత్రివర్గ విస్తరణలో ఈ ఫలితాలు కీలకంగా మారనున్నాయి. కాగా, ప్రతిపక్ష పార్టీలు బీఆర్ ఎస్.. బీజేపీ సైతం ఈ ఎన్నికల కోసం తమ వ్యూహాలను అమలు చేస్తున్నాయి. ఇందు కోసం తాజాగా మాజీ సీఎం కేసీఆర్ తో కేటీఆర్ సమావేశం అయ్యారు.కీలక నిర్ణయాలు కేసీఆర్ సూచనల మేరకు కేటీఆర్, హరీష్ మున్సిపల్ ఎన్నికల బాధ్యతలను స్వీకరించారు. తాజాగా...మున్సిపల్ ఎన్నికల కోసం బీఆర్ఎస్ ఇన్‌ఛార్జులను నియమించింది. ఎన్నికలు జరగనున్న కార్పొరేషన్లు, మున్సిపాల్టీల వారీగా సమన్వయ కర్తల జాబితాను ప్రకటిం చారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మున్సిపాలిటీ, కార్పొరేషన్‌కి సీనియర్ నాయకుడికి ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగించారు. ప్రజల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు.

## జల సంకల్పానికి మోదీ సలాం



అనంతపురం :కరవుతో కుంగిపోయిన ప్రాంతాల్లో కూడా... ప్రజల సంకల్పం ఉంటే మార్పు సాధ్యమని ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న నీటి కొరత సమస్యను తట్టుకుని నిలబడేందుకు చేపట్టిన స్వచ్ఛంద ప్రయత్నాలను ఆయన హృదయపూర్వకంగా ప్రశంసించారు. ఆదివారం నిర్వహించిన మన్ కీ బాత్ 130వ ఎపిసోడ్‌లో ఈ అంశాన్ని ప్రధాని ప్రస్తావించారు.వర్షపాతం తీవ్రంగా తగ్గిపోవడంతో అనంతపురం ప్రాంతంలో నీటి ఎద్దడి సాధారణ సమస్యగా మారిందని ప్రధాని గుర్తు చేశారు. అయితే, ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు అక్కడి ప్రజలు స్వయంగా ముందుకు వచ్చి జలాశయాల పునరుద్ధరణకు నడుం బిగించారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో ఇప్పటివరకు పది కంటే ఎక్కువ చెరువులు, పేర్కొన్నారు.

## మూడో ప్రపంచ ఆర్థిక వ్యవస్థగా భారత్.. జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి గణతంత్ర ప్రసంగం



న్యూఢిల్లీ: భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్ర దేశమైన భారతదేశానికి మూలస్తంభమని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రేపు(సోమవారం) జనవరి 26 సందర్భంగా రాజ్యాంగ నిర్మాతలకు ఘనంగా నివాళులర్పించారు రాష్ట్రపతి. దేశ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ హోదా, గతం, వర్తమానం, భవిష్యత్తులో దేశ దిశానిర్దేశాన్ని చాటిచెప్పే అమూల్యమైన సందర్భం ఇదని రాష్ట్రపతి అన్నారు. ప్రపంచంలో పలుచోట్ల అనిశ్చిత పరిస్థితి ఉన్నప్పటికీ భారతదేశం త్వరలోనే ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా నిలువనుందని చెప్పారు. సోమవారం నాడు దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనున్న నేపథ్యంలో రాష్ట్రపతి ఆదివారం నాడు దేశ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు.భారతదేశ ప్రజాస్వామ్య జర్నీని వివరిస్తూ, పొందుపరిచి ఉన్నాయని అన్నారు.

## టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌కు కవిత ఓపెన్ ఆఫర్



హైదరాబాద్ :తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మున్సిపల్ ఎన్నికల వేళ కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. మున్సిపల్ ఎన్నికలు ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠా త్మకంగా మారుతున్నాయి. ఇదే సమయంలో కవిత నాయకత్వంలో జాగృతి సైతం ఎన్నికల బరిలో దిగేలా నిర్ణయం తీసుకుంది. పార్టీ గుర్తు ఖరారు చేసింది. కాగా, ఇప్పుడు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు కవిత ఇచ్చిన ఓపెన్ ఆఫర్ రాజకీయంగా సంచలనంగా మారుతోంది.జాగృతి సంస్థ రాజకీయంగా ఎంట్రీ ఇస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతోంది. ఈ సమయంలో కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్ లో చేరనుందనే ప్రచారం పైన తీవ్రం గా స్పందించారు. తాను కాంగ్రెస్ లో ఎందుకు చేరుతానని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో జాగృతి గెలువబోతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తనను బద్నాం చేసే పనిలో మహేశ్ గౌడ్ ఉన్నారని ఆరోపించారు. మహేష్ గౌడ్ తన మానసిక పరిస్థితి చెక్ చేసుకోవాలని హితవు పలికారు. బలమైన రాజకీయ పార్టీగా జాగృతిని మార్చే ప్రయత్నం చేస్తున్నానని కవిత పేర్కొన్నారు. మహేష్ గౌడ్ జాగృతి లో చేరాలని.. మంచి పోస్టు ఇస్తానని బంపరాఫర్ ఇచ్చారు.టార్గెట్ హరీష్‌కాగా, మరోసారి హరీష్ రావు లక్ష్యంగా కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. సృజన్ రెడ్డికి కాం( టాక్టర్లు ఇప్పించింది ఆయన పెద్ద తిమింగలంగా మారటానికి హరీశ్‌రావునే కారణమని చెప్పారు. అదే సమయంలో సృజన్ రెడ్డి.. రేవంత్‌రెడ్డి బావమరిది అని హరీశ్‌రావుకు అప్పుడు తెలియదా అంటూ ప్రశ్నించారు. హరీశ్‌రావు తవ్విన గుంతలో మాజీ మంత్రి కేటీఆర్ పడటం బాధాకరమని వ్యాఖ్యానించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాయనని హరీశ్‌రావు అనటం దళిత ఉప ముఖ్యమంత్రిని అవమానించటమేనని చెప్పుకొచ్చారు.కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి మాత్రమే లేఖ రాస్తానని హరీశ్‌రావు అంటున్నారని... రాష్ట్ర ప్రభుత్వం అడగకుండా రాష్ట్రానికి సీబీఐ ఎలా వస్తుందని ప్రశ్నించారు. 2014 నుంచి జరిగిన సింగరేణి టెండర్లపై విచారణ జరపాలని ఆయన అంటున్నారని..

అంటే కేసీ ఆర్ పాలనపై కూడా హరీశ్‌రావు విచారణ కోరుతున్నట్లే కదా అంటూ కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. హరీష్ రావు బాధ అంతా కమీషన్ల కోసమే అని కవిత ఆరోపించారు.

## మందు బాబులకు అలర్ట్
## వైన్స్, బార్లు బంద్



న్యూఢిల్లీ: మద్యం ప్రియులకు అలర్ట్. దేశ గణతంత్ర వేడుకల సందర్భంగా జనవరి 26న మద్యం విక్రయాలకు పూర్తిస్థాయి బ్రేక్ పడనుంది. జాతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం రేపటి రోజును డ్రై డేగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో వైన్ షాపులు లిక్కర్ దుకాణాలు, బార్లు పూర్తిగా మూత పడనున్నాయి. ప్రజా శాంతి భద్రతలు, వేడుకల నిర్వహణ సజావుగా సాగాలన్న ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.రిపబ్లిక్ డే రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఎక్సైజ్ శాఖ ఈ ఆదేశాలు జారీ చేసింది. నిబంధనలను అతిక్రమించి మద్యం విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో వైన్ షాపుల యజమానులు వినియోగదారులకు సమాచారం అందిస్తూ షాపుల వద్ద నోటీసులు ఏర్పాటు చేస్తున్నారు.ప్రతి సంవత్సరం జాతీయ ప్రాముఖ్యత కలిగిన రోజుల్లో మద్యం అమ్మకాలను నిలిపివేయడం పరిపాటిగా కొనసాగుతోంది. గణతంత్ర దినోత్సవంతో పాటు స్వాతంత్ర్య దినోత్సవం, గాంధీ జయంతి వంటి సందర్భాల్లో కూడా ఇదే విధమైన ఆంక్షలు అమలులో ఉంటాయి. ఈ నిర్ణయంతో ఒక్కరోజు పాటు మద్యం విక్రయాలకు విరామం లభించనుంది.డ్రై డే ముగిసిన అనంతరం జనవరి 27 నుంచి సాధారణంగా మద్యం విక్రయాలు పునఃప్రారంభం కానున్నాయి.

## సీఎం రేవంత్ కు హరీష్ అనూహ్య డిమాండ్



హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల కోసం అటు ఎన్నికల సంఘం.. ఇటు రాజకీయ పార్టీలు సిద్ధం అవుతున్నాయి. ఒకటి, రెండు రోజుల్లోనే షెడ్యూల్ విడుదల అయ్యే అవకాశం ఉంది. ఈ సమయంలోనే ఫోన్ ట్యాపింగ్, సింగరేణ్ గనుల వ్యవహారం వివాదాస్పదంగా మారుతోంది. మూడు ప్రధాన పార్టీల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. ఈ సమయంలో సీఎం రేవంత్ కు బీఆర్ఎస్ ముఖ్య నేత హరీష్ అనూహ్య డిమాండ్ చేసారు.

ముఖ్యమంత్రి రేవంత్ లక్ష్యంగా మాజీ మంత్రి హరీష్ కీలక వ్యాఖ్యలు చేసారు. సింగరేణి స్కాంలో రేవంత్‌రెడ్డినే లబ్ధిదారుడని ఆరోపించారు. స్కాంలు, కాంగ్రెస్ అరాచకాలతో సింగరేణి సంస్థపై భారం పెరిగిందని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో స్కీంలు లేవు.. కానీ స్కాంలు పెరిగిపోయాయని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ కాదని.. రేవంత్‌రెడ్డి స్కాంల క్యాలెండర్‌ను తెచ్చారని హరీష్ వ్యాఖ్యానించారు. ఆంధ్రా నేతలతో రేవంత్‌రెడ్డి చేతులు కలిపి.. నదీ జలాల్లో తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో అత్యుత్తమ హోదా పొందటానికి అందరికంటే ఎక్కువ అర్హత ఉన్న నాయకుడు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కనేనని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. అంతటి అనుభవం ఉన్న భట్టి విక్రమార్క.. రేవంత్‌రెడ్డి కళ్లల్లో ఆనందం కోసం పనిచేయటం బాధాకరమని పేర్కొన్నారు. సింగరేణి స్కాంపై సీబీఐ లేదా సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని హరీష్ డిమాండ్ చేశారు.కాగా, డిప్యూటీ సీఎం భట్టి లబ్ధిదారుడా లేదా అనేది విచారణలో తేలుతుందని తెలిపారు. అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు గతంలో మంత్రులు రాజీనామా చేసేవారని ప్రస్తావిం చారు. సింగరేణి ఓబీ వర్క్సకు సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం తెచ్చిందే కాంగ్రెస్ అని గుర్తుచేశారు. తనకు లేఖ రాస్తే.. ముఖ్యమంత్రితో మాట్లాడుతానని భట్టి అనటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. రేపో, మాపో తమకు మరో ప్రేమ లేఖ(సిట్ నోటీసు) వస్తుందని సెటైర్ వేసారు. సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది బాగోతం బయట పడకుండా.. భట్టి రక్షిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ నేతల స్వార్థం కోసం వారికి అనుకూలంగా సింగరేణి విధనాలను మార్చారని ఆక్షేపించారు. 2018లోనే సైట్ విజిట్ సర్టిఫికెట్ ఉందని భట్టి తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. భారతదేశంలో ఓబీ వర్క్స సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానమే లేదని స్పష్టం చేశారు. 2018 నుంచి 2024 వరకు అనేక ఓబీ వర్క్సకు టెండర్లు జరిగాయని... వాటికి సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం లేదని ప్రస్తావించారు.

## ఏపీ ప్రభుత్వ సలహాదారు పదవి, మంతెన అనూహ్య నిర్ణయం



అమరావతి :ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏపీ ప్రభుత్వం తాజాగా ఆయన్ను ప్రకృతి వైద్య సలహాదారుగా నియమించింది. ప్రత్యేకంగా ఆశ్రమం నిర్వహణతో పాటుగా ఆరోగ్య పరమైన సూచనలు.. సలహాలు ఇవ్వటం ద్వారా మంతెన ప్రముఖ గుర్తింపు పొందారు. తాజాగా సీఎం చంద్రబాబు తో మంతెన సమావేశమయ్యారు. ఈ సమయంలో ప్రకృతి వైద్య సలహాదారుగా తన బాధ్యతల పైన చర్చించారు. అదే సమయంలో సలహాదారు హోదాలో తన నిర్ణయం ఏంటో వెల్లడించారు. ప్రకృతి వైద్య రంగంలో డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు అనుభవాన్ని వినియోగించుకునే ఉద్దేశంతో ప్రభుత్వం ఆయన్ను ప్రకృతి వైద్య సలహాదారుగా నియమించింది. డాక్టర్ రాజు రెండే ళ్ల పాటు ఈ పదవిలో కొనసాగుతారు. రాష్ట్రంలో యోగా, ప్రకృతి వైద్యానికి సంబంధించిన విధానా లపై ప్రభుత్వానికి డాక్టర్ రాజు సలహాలు, సూచనలు అందించనున్నారు. మంతెన ఇప్పటికే అమరావతి సమీపంలో మంతెన ఆరోగ్యాలయం పేరుతో ప్రకృతి చికిత్సాలయం, పరిశోధన కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. కాగా, ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంతెన సత్యనారాయణ రాజు సమావేశం అయ్యారు. ముఖ్యమంత్రి డాక్టర్ మంతెన 35 సంవత్సరాల సేవలను ప్రశంసించారు. ప్రభుత్వం బిల్ గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి సంజీవని ప్రాజెక్టు వంటి అనేక ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తోందని, ఈ ప్రయత్నంలో డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు లాంటి నిపుణుల సలహాలు, సూచనలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అందువల్ల, యోగా, నాచురోపతి విభాగం నుంచి ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించాలని ఆయన డాక్టర్ రాజు కు సూచించారు.

దీనికి స్పందనగా మంతెన తన అభిప్రా యాలను వెల్లడించారు. తాను ఏ హోదాలు, పోస్టులు తీసుకోకూడదనే నియమాన్ని పెట్టుకున్నానని వివరించారు. తాను వెనుక ఉండి ప్రభుత్వానికి సలహాలు, సూచనలు అందిస్తానని, ప్రభుత్వ సహకారం ఉంటే తాను చేస్తున్న పనికి రెట్టింపు ఉత్సాహంతో, ఎక్కువ సమయాన్ని కేటాయించి సేవ చేస్తానని పేర్కొన్నారు. అయితే, హోదా లేకపోతే మాటలకు గౌరవం ఉండదని, ఆచరణలోకి వెళ్లదని, పదవిలో ఉండి చెబితే అమలుకు అవకాశాలు ఎక్కువగా ఉంటా యని ముఖ్యమంత్రి వివరించారు. దీనివల్ల ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దీంతో.. మంతెన తాను సలహాదారుగా ఉండాలంటే, క్యాబినెట్ హోదాతో వచ్చే ఏ సదుపాయాలనూ తాను తీసుకోనని స్పష్టం చేశారు. ఇందులో నెల జీతం, ప్రభుత్వ కారు, ఇతర ఖర్చులు, ఇంట్లో సహాయకుల జీతాలు, విమాన, రైలు టిక్కెట్లు, కార్యాలయ సదుపాయాలు వంటివి ఏవీ స్వీకరించనని స్పష్టం చేసారు. చివరకు మంతెన అభిప్రాయాలకు ముఖ్యమంత్రి అంగీకరించారు.

## తిరుమల కిటకిట, ఒకే రోజు ఏడు వాహనాల్లో
## శ్రీవారి దివ్య దర్శనం



తిరుమల :రథసప్తమి వేళ తిరుమల భక్తులతో కిటకిటలాడుతోంది. శ్రీవారి సన్నిధిలో ఈ రోజు సూర్య జయంతి (రథసప్తమి) పర్వదినం ఘనంగా జరుగుతోంది. బ్రహ్మోత్సవంలా జరిగే అపురూప సందర్భం. శ్రీ మలయప్ప స్వామి వారు (కోనేటిరాయుడు) ఏడు విభిన్న వాహనాలపై (సప్త వాహన సేవలు) తిరుమాడ వీధుల్లో ఊరేగి భక్తులకు దివ్య దర్శనం అందిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లోని ఇతర ప్రముఖ ఆలయాల్లోనూ రథసప్తమి వేడుకలు కొనసాగుతున్నాయి.తిరుమలలో రథసప్తమి ఒక చిన్న బ్రహ్మోత్సవంలా జరిగే అపురూప సందర్భం. స్వామి వారి దర్శనం కోసం నిన్న సాయంత్రం నుంచే భక్తులు మాడ వీధుల్లోని గ్యాలరీల్లో వేచి ఉన్నారు. టీటీడీ అధికారులు భక్తులకు అన్నప్రసాదం, పానీయాలు పంపిణీ చేస్తున్నారు. గ్యాలరీలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఈ ఉదయం 5:30 గంటలకు సూర్యప్రభ వాహన సేవతో స్వామివారి సేవలు ప్రారంభమయ్యాయి. సూర్యోదయ సమయంలో సూర్యప్రభపై శ్రీవారిని దర్శించడం భక్తులకు అద్భుత అనుభూతిని కలిగించింది. తర్వాత చిన్నశేష వాహనం, గరుడ వాహనం, హంస వాహనం, అశ్వ వాహనం, గజ వాహనం వంటి వాహనాలపై స్వామి వారు ఈ రోజు ఊరేగుతారు. రాత్రి 8:00 గంటలకు చంద్రప్రభ వాహన సేవతో ఈ దివ్య వాహన సేవలు ముగుస్తాయి. ఈ వేడుక నేపథ్యంలో ఆలయ మహద్వారం నుంచి స్వామివారి సన్నిధి వరకు వర్ణరంజిత పుష్పాలు, విద్యుత్? దీపాలతో అలంకరించారు. ఇందుకు పది టన్నుల సంప్రదాయ పువ్వులు వినియోగించారు.పెరిగిన భక్తుల రద్దీస్వామివారు విహరించనున్న తిరువీధుల్లో సకల ఏర్పాట్లూ చేపట్టారు.

సోమవారం,
జనవరి 26, 2026

హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక



# రాఘవులు గౌడ్ గారి ఆశయ సాధన కోసం పనిచేస్తాం..

**కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్**
**కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్**
**కల్లు గీత కార్మిక సంఘంమండల కమిటీ ఆధ్వర్యంలో సంతాప సభ**



**ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 25( పీపుల్స్ న్యూస్)** గోవింద రావు పేట (దుంపిల్లగూడెం ) కల్లు గీత కార్మిక సంఘం జిల్లా సీనియర్ నాయకులు దోనికెలా రాఘవులు గౌడ్ గారి సంతాప సభ దుంపిల్లా గూడెం ఉప సర్పంచ్ బండి రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సంతాప సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్ష కార్య దర్శులు గుండెబోయిన రవి గౌడ్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ రాఘవులు గౌడ్ గారు కల్లుగీత కార్మికుల హక్కుల కోసం నిరంతరం పనిచేసేవాడని అన్నారు ఆయన లేని లోటు సంఘానికి తీరని లోటని అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం సంఘం ఆధ్వర్యంలోకల్లు గీత కార్మికుల హక్కుల కోసం పనిచేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో వారి కుమారులు దొనికల యుగెందర్ గౌడ్ గోపి గౌడ్ లకు దైర్యం చెప్పి కల్లుగీత కార్మిక సంఘం ఎల్ల వేలలా వారి కుటుంబానికి అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమానికి కల్లుగీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు కందుల బాబు గౌడ్ మండల అధ్యక్షులు రుద్రబోయిన మల్లేష్ గౌడ్ కార్యదర్శి వత్సవాయి సారయ్య గౌడ్ కొండ వీరేశం గౌడ్ బొమ్మగాని జాని గౌడ్ మరికంటి సారి బాబు గౌడ్ దొనికల మల్లికార్జున్ గౌడ్ పూజరి సారంగం గౌడ్ మునిగాల ఉదయ్ కుమార్ గౌడ్ ఉప్పలయ్య గౌడ్ చింత వీరమల్లు గౌడ్ ఎలూగూరి సత్యనారాయణ గౌడ్ తోపాటు 30 తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు అసౌకర్యం కలిగించవద్దు

**రామప్ప దుకాణదారులకు ఎస్సై కౌన్సిలింగ్**
**320 పోలీసు సిబ్బందితో రామప్పలో భారీ భద్రత**
**వెంకటాపూర్ ఎస్సై చల్ల రాజు**



**ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 25 (పీపుల్స్ న్యూస్)** వెంకటాపూర్ (రామప్ప) రామప్పలో చిరు దుకాణదారులు దేవాలయానికి దర్శించుకునే భక్తులకు ఎటువంటి అసౌకర్యానికి గురి చేయవద్దని ఎస్సై చల్ల రాజు కోరారు. ఆదివారం దుకాణదారులతో మాట్లాడుతూ రోడ్డుమీద ఇరువైపులా ఆటో రిక్షాలు, తోపుడుబండ్ల ద్వారా దుకాణాలను ఏర్పాటు చేసుకుని భక్తులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారికి కౌన్సిలింగ్ నిర్వహించి వాటిని తొలగించారు. మళ్లీ పునరావృతం అయితే కేసులు నమోదు చేసి చట్టరీత్య చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు. మేడారం జాతర సందర్భంగా రామప్పలో లక్షల మంది భక్తులు వస్తారని అందుకోసం 320 పోలీసు సిబ్బందితో పాటు ఒక డిఎస్పి, నలుగురు సిఐలు, 12 మంది ఎస్ఐ,లతో భారీ భద్రత ఉంటుందని ఎస్ఐ పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఆదివారం సాయంత్రం నుండి పోలీస్ సిబ్బంది విధులలో పాల్గొంటారని అన్నారు. భక్తుల భద్రత దృశ్య రామప్ప చెరువు కట్ట మీదికి అనుమతి లేదని ఎస్ఐ చల్లరాజు తెలిపారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన సర్పంచ్ బొమ్మకంటి వంశావతీ-రమేష్





**ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 25 (పీపుల్స్ న్యూస్)**తెలంగాణా రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి,స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి డా. దనసరి అనసూయ(సీతక్క) ఆదేశాల మేరకు, జిల్లా అధ్యక్షులు-పైడాకుల.అశోక్ సూచనల మేరాకు వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట (మర్లగడ్డ)లో ఆనారోగ్యం కారణంగా మృతి చెందిన ఆవుదొడ్డి సాయమ్మ, కుటుంబాన్ని అలాగే రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆవుదొడ్డి సమ్మయ్య కుటుంబాన్ని పరామర్శించి ఇరు కుటుంబాలకు ఒక క్వింటాల్ బియ్యం వేయడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ బొమ్మకంటి వంశవతి-రమేష్ మాట్లాడుతూ మీ కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని, ఏ ఆపద వచ్చినా నా వంతు సహాయం చేస్తానని హామీ ఇస్తూ మనోధైర్యాన్ని కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా ఉప సర్పంచ్ కొండ తిరుపతి వార్డ్ నెంబర్లు మద్దెల సువర్ణ-రమేష్ కడివెండి తిరుపతి , అలాగే సీనియర్ నాయకులు గోస్కుల తిరుపతి ఉప్పుల రవీందర్ వీరగాని సాంబయ్య ముడిగె బంగారి , గోగు రాజయ్య నత్రం సారయ్య కంతి సాంబయ్య ,అల్లం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# జగద్గిరిగుట్ట సగర ఉప్పర సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**కుత్బుల్లాపూర్, జనవరి 25, (పీపుల్స్ న్యూస్ ) :** ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భంగా జగద్గిరిగుట్ట సగర ఉప్పర సంఘం కమిటీ సభ్యులు రూపొందించిన 2026 వ నూతన సంవత్సరం కాలమానాన్ని ఆదివారం పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఆవిష్కరించారు. అనంతరం జగద్గిరిగుట్ట సగర ఉప్పర సంఘం లోని నూతన కమిటీతోపాటు మహిళా సంఘం, యువజన విభాగం సంఘాలకు చెందిన నూతన కమిటీ సభ్యులను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ శాలువా కప్పి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగద్గిరిగుట్ట సగర ఉప్పర సంఘం నూతన కమిటీ అధ్యక్షులు వి. సుదర్శన్ సాగర్, ప్రధాన కార్యదర్శి భీమయ్య సాగర్, కోశాధికారి వెంకటరమణ సాగర్, మహిళా సంఘం అధ్యక్షురాలు లక్ష్మీ సాగర్, ప్రధాన కార్యదర్శి జ్యోతి సాగర్, కోశాధికారి లావణ్య సాగర్, యువజన విభాగం అధ్యక్షులు సంపత్ సాగర్, ప్రధాన కార్యదర్శి కిషోర్ సాగర్, కోశాధికారి సుమన్ సాగర్, స్టీరింగ్ కమిటీ చైర్మన్ రాంసాగర్, కన్వీనర్ శ్రీనివాస్ సాగర్, సభ్యులు సత్యనారాయణ సాగర్, కొండయ్య సాగర్, రామకృష్ణ సాగర్, గోపాల్ సాగర్, శ్రీరాములు సాగర్, శ్రీనివాస సాగర్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మేడారంలో 50 పడకల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్

**జాతర ప్రాంతాల్లో 30 ప్రాంతాల్లో ప్రత్యేకంగా**
**800 డాక్టర్లతో మెడికల్ క్యాంపులు**
**జంపన్న వాగులో సురక్షిత స్నానాలకు 325**
**మంది స్విమ్మర్లు, రక్షణ సిబ్బంది**













**ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 25 ( పీపుల్స్ న్యూస్)** మేడారం జాతరకు వచ్చే లక్షలాది భక్తుల ఆరోగ్య రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లను చేపట్టింది. ఒకవైపు సురక్షిత మంచినీటిని అందించడం, ముమ్మర పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం, జంపన్న వాగులో నీరు కలుషితం కాకుండా చర్యలుచేపట్టడంతో పాటు పెద్ద ఎత్తున వైద్య సదుపాయాలను కల్పించింది. మేడారం జాతర ప్రధాన వేదిక సమీపంలో టిటిడి కల్యాణ మండపంలో 50 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఏర్పాటు చేయడం, 30 ప్రాంతాల్లో ప్రత్యేకంగా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. మొత్తం జాతరలో ఏవిధమైన ఇబ్బందులు కలుగకండా ఉండేందుకు 5192 మంది మెడికల్, పారా మెడికల్ సిబ్బందిని వైద్యఆరోగ్యశాఖ రంగంలోకి దించింది. జాతర సమయంలో 24 గంటలు వైద్య సేవలందించేందుకు గాను 649 వైద్యాధికారులు, 154 మంది ఆయుష్ వైద్యాధికారులు, 673 నర్సింగ్ అధికారులు, 1905 ఆశ వర్కర్లు, 1111 పారామెడికల్ సిబ్బంది, 331 సూపర్వైజరి స్టాఫ్, 700 ఇతర సిబ్బందిని ప్రత్యేకంగా నియమించారు. జాతర ముగిసిన అనంతరం కూడా స్థానిక గిరిజనులకు ఏవిధమైన ఆరోగ్య సమస్యలు కలుగకుండా 10 మెడికల్ క్యాంప్స్ నిర్వహించేలా ఏర్పాట్లు చేశారు. వీటితోపాటు, మేడారం చుట్టూ పక్కలా ఉన్న ఏటూరు నాగారం, ములుగు, పస్రా, గోవిందా రావు పేట, మంగపేట సి.ఎస్.సి. ఆసుపత్రులను పటిష్ఠపరిచారు. జంపన్న వాగులో సురక్షిత స్నానాలకు 325 మంది స్విమ్మర్లు, రక్షణ సిబ్బంది మేడారం వచ్చే బీభక్తులు విధిగా జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఈ జంపన్న వాగులో ప్రమాద వశాత్తూ పడి ప్రమాదాలకు గురు కాకుండా ఉండేందుకు జంపన్న వాగు పొడుగునా సురక్షితులైన స్విమ్మర్లు, సింగరేణి, ఎస్.డి.ఆర్.ఎఫ్ సిబ్బందిని మొత్తం 325 మందిని నియమించారు. వీరిలో మత్స్య శాఖ ద్వారా 210 స్విమ్మర్లు, 12 మంది సింగరేణి రెస్క్యూ టీమ్ సభ్యులు, 100 మంది ఎస్.డీ.ఆర్.ఎఫ్ టీమ్ సభ్యులున్నారు.వీరందరికీ లైఫ్ జాకెట్లు, ప్రత్యేక టీ షర్ట్స్, సెర్చ్ లైట్స్, లైఫ్ సేవింగ్ పరికరాలు అందచేశారు.అగ్ని ప్రమాదాలు జరగకుండా 268 సిబ్బంది జాతర మొత్తం ప్రాంగణంలో ఏవిధమైన అగ్నిప్రమాదాలు జరుగకుండా రాష్ట్ర అగ్నిమాపక శాఖ విస్తృత ఏర్పాట్లు చేసింది. 15 ఫైర్ బ్రిగేడ్స్, 12 మిస్ట్ బుల్లెట్స్, రెండు ఫైర్ ఇంజన్లను జాతర ప్రాంగణంలో మోహరించారు. మొత్తం 268 ఫైర్ సిబ్బంది విధుల్లో ఉంటారు. స్పెషల్ కమీషనర్, సమాచార పౌర సంబంధాల శాఖ, హైదరాబాద్ చే జారీ చేయనైనది

# భక్తులు మెచ్చిన ఇప్పపువ్వు లడ్డు

**మొట్టమొదటిసారిగా మేడారం జాతరలో**
**భక్తులకు అందుబాటులో ఇప్పపువ్వు లడ్డు**
**మార్కెట్ లో మంచి డిమాండ్**








**ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 25 (పీపుల్స్ న్యూస్)** మేడారం వేదికగా జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఇప్ప పువ్వు లడ్డులు పంపిణీ జనవరి 13 న మేడారం వేదికగా లడ్డు విక్రయ స్టాల్స్ ప్రారంభం ఇప్పటి వరకు రూ. 3 లక్షల వ్యాపారం మేడారం పరిసరాలలో 10 స్టాల్స్ ఏర్పాటు సమ్మక్క సారలమ్మ మహిళా రైతు ఉత్పత్తుల సంఘం ఆధ్వర్యం లో తయారీ గిరిజన మహిళలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం ఆసియాలోనే అతి పెద్ద గిరిజన జాతర తెలంగాణ కుంభమేళా గా పేరు ప్రఖ్యాతలు కీర్తి ప్రతిష్ట పొందిన మేడారం మహా జాతరలో మొట్టమొదటిసారిగా ప్రత్యేకంగా గిరిజన మహిళ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో తయారుచేసిన అత్యంత పోషకాలు కలిగిన ఇప్పపువ్వు లడ్డు మేడారం వచ్చే భక్తులకు అందుబాటులో ఉంది అధిక ప్రయోజనాలు ఇప్పపువ్వు లడ్డు తినడం ద్వారా అధిక ప్రయోజనాలు చేకూరుతాయని నిపుణులు చెప్తున్నారు జీర్ణ క్రియ మెరుగుపడడం రోగ నిరోధక శక్తిని పెంచడం గుండె కొలెస్ట్రాల్ తగ్గించడం అధిక శక్తిని పొందడం బరువు నియంత్రణ తో పాటు డయాబెటిస్ తగ్గించడంలో ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్తున్నారు పూర్వకాలంలో ఆదివాసి గిరిజనులు ఇప్పపువ్వును అనేక వ్యాధులకు ముందుగా ఉపయోగించేవారు అని ఇప్పటికీ గుత్తి కోయ గూడాలలో వారి పిల్లలకు ఇప్పపువ్వు కుడుములు లడ్డూలు తినిపియడం ద్వారా పిల్లలు పౌష్టికంగా బలంగా ఉంటారని గిరిజనులు చెప్తున్నారు గర్భిణీ స్త్రీలకు ఎంతో మేలు గర్భిణీ స్త్రీలు ఇప్పపువ్వు లడ్డు తినడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందని కూడా చెప్తున్నారు. ఇందులో ఉండే ఫైబర్ విటమిన్లు ఖనిజాలు పోషకాలు గర్భిణీ స్త్రీలకు ఎంతగానో మేలు చేస్తుందని పుట్టబోయే బిడ్డ ఆరోగ్యకరంగా జన్మిస్తారని చెప్తున్నారు గిరిజన మహిళలకు ఆర్థిక భరోసా గిరిజన మహిళలకు ఆర్థిక భరోసా అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుంది దానిలో భాగంగానే ఇప్పపువ్వు లడ్డు తయారీ ద్వారా గిరిజన మహిళలకు ఆర్థిక భరోసా లభిస్తుంది. తెలంగాణ సమగ్ర జీవనోపాధి కార్యక్రమం ద్వారా గ్రామీణ పేదరిక నిర్మూలన సంఘం ద్వారా 12 మంది గిరిజన మహిళలతో ప్రత్యేకంగా సమ్మక్క సారలమ్మ మహిళ రైతు ఉత్పత్తుల సంఘం ఏర్పాటుచేసి వీరికి రాష్ట్ర గవర్నర్ దత్తత గ్రామం కొండపర్తి గ్రామంలో ఉట్నూర్ ఐటిడిఏ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం ఇప్పపువ్వు లడ్డు తయారీ క్రయ విక్రయాల గురించి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి శిక్షణ అందించారు ములుగు జిల్లా తాడ్వాయి మండలం కొండపర్తి గ్రామం లో ఇప్పపువ్వు లడ్డు తయారీ యూనిట్ ను ప్రారంభించడం జరిగింది. ఈసం మంగవేణి, ఇర్ప మంజుల , ఇర్ప మౌనిక,ఈసం సాంబలక్ష్మి, ఈసం వరలక్ష్మి వీరి ఆధ్వర్యంలో సమ్మక్క సారలమ్మ మహిళ రైతు ఉత్పత్తుల సంఘం ఏర్పాటు చేసి ఎంఎస్ఎమ్ఈ లో రిజిస్ట్రేషన్ చేసి ప్రత్యేకంగా ఫుడ్ లైసెన్స్ కూడా తీసుకోవడం జరిగింది. కన్నేపల్లి గ్రామం నుంచి చెరుప నాగమణి, గొండి అనురాధ, గొండి మాణిక్యం, గొండి స్వరూప వీరి ఆధ్వర్యంలో సార్ వాళ్ళ అమ్మ ఫుడ్ ప్రొడక్ట్స్ కూడా ఫుడ్ లైసెన్స్ పొందడం జరిగింది మేడారం మహా జాతర వేదికగా జనవరి 13వ తేదీన ఇప్పపువ్వు లడ్డు స్టాల్స్ లను స్థానిక మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారంభించింది.ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు సుమారుగా 3 లక్షల రూపాయల వ్యాపారం జరిగిందని నిర్వాహకులు చెప్తున్నారు.ప్రారంభించిన నాటి నుంచి భక్తుల నుంచి ఇప్ప పువ్వు లడ్డుకు మంచి ఆదరణ లభించడం తోపాటు మార్కెట్లో మంచి డిమాండ్ కూడా నెలకొందిఈనెల 18వ తేదీన జరిగిన మంత్రుల క్యాబినెట్ సమావేశంలో ఇప్ప పువ్వు లడ్డులను ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి,ఇతర మంత్రులతో పాటు అధికారులకు పంపిణీ చేశారు. మేడారం వచ్చే భక్తులకు జాతర పరిసరాలలో పది స్టాల్స్ ఏర్పాటు చేశా మని ఒక బాక్స్ లో 250 గ్రాములతో 150 రూపాయలకు అందు బాటులో ఉంటుందని,మాకు సహకరిస్తున్న స్థానిక మంత్రి అనసూయ సీతక్క కి, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కి, డి ఆర్ డి ఏ అధికారులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు ఇప్పపువ్వు లడ్డు ద్వారా ఎన్నో ప్రయోజనాలు చేకూరుతున్నాయని లడ్డు రుచి కూడా అమోఘంగా ఉందని గర్భిణీ స్త్రీలు ఎంతగానో ఉపయోగిస్తున్నారని కొనుగోలుదారులు చెప్తున్నారు స్పెషల్ కమిషనర్, సమాచార పౌర సంబందాల శాఖ, హైదరాబాద్ వారిచే జారీ

# మేడారం పనులను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్న మంత్రి సీతక్క

**చిలకలగుట్ట, ట్రైబల్ మ్యూజియం సందర్శన**
**భక్తులకు లోటుపాట్లు లేకుండా చర్యలు.**





**ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 25( పీపుల్స్ న్యూస్) :**శ్రీ సమ్మక్క-- సారలమ్మ మహాజాతర సమీపిస్తున్న నేపథ్యంలో మేడారంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల ఏర్పాట్లను రాష్ట్ర పంచాయతీ రాజ్?, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తున్నారు. జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు.ఈ నేపథ్యంలో ఆదివారం మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ లిదివాకర టి.ఎస్., ఎస్ పి సుధీర్ రామ్ నాథ్ కేకన్లిలతో కలిసి మేడారం పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు.ఇందులో భాగంగా చిలకలగుట్ట ప్రాంతాన్ని సందర్శించి అక్కడ భక్తుల రాకపోకలు, భద్రతా ఏర్పాట్లు, మౌలిక సదుపాయాల పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ట్రైబల్ మ్యూజియాన్ని సందర్శించి, అక్కడ చేపడుతున్న పనుల పురోగతిని సమీక్షించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, మద్యం సేవించి జంపన్న వాగులోకి వెళ్లవద్దని భక్తులను సూచించారు. అలాగే మేడారం చేరుకున్న వెంటనే జంపన్న వాగులో పుణ్యస్నానాలు ఆచరించి, అనంతరం అమ్మవార్ల దర్శనం చేసుకుని వంటావార్పు నిర్వహించుకోవాలని తెలిపారు. రద్దీ ఎక్కువగా ఉండే సమయాల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అలాగే జాతర సమయంలో చిన్నపిల్లలు, వృద్ధులను ఒంటరిగా ఎక్కడికీ వదిలివేయకూడదని మంత్రి స్పష్టం చేశారు. కుటుంబ సభ్యులు అందరూ కలిసే ఉండాలని, ఎవరికైనా దారి తప్పితే వెంటనే సమీపంలోని పోలీసు సిబ్బందిని లేదా అధికారులను సంప్రదించాలని సూచించారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ, జాతరకు వచ్చే లక్షలాది మంది భక్తులకు తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, దర్శన సౌకర్యాలు వంటి అంశాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా భక్తుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ అధికారుల ఇష్టారాజ్యం

**రిపోర్టర్లకు ప్రభుత్వం ఇచ్చిన బస్సు పాసులు చెల్లవట**
**మేడారం జాతర సందర్భంగా అమల్లోకి వచ్చిందట**






**ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 25 (పీపుల్స్ న్యూస్)**ములుగు జిల్లా ఆసియా ఖండంలోని అతిపెద్దదైన మేడారం జాతరకు దేశ నలుమూలల నుండి అనేక సంఖ్యలో భక్తులు వస్తుంటారు వచ్చే భక్తులను కవరేజ్ కొరకు జిల్లాలో ఉన్న రిపోర్టర్లు జాతరకు ఆర్టీసీ బస్సులో పోతుంటారు. కానీ మేడారం సందర్భంగా ఆర్టీసీ అధికారుల ఇష్టారాజ్యం వల్ల ప్రభుత్వం ఇచ్చిన జర్నలిస్ట్ పాసులు చెల్లవని నర్సంపేట డిపోకు చెందిన కండక్టర్ శ్రీకాంత్ అన్నారు బస్సు నెంబర్ టీ ఎస్ 0 80 జెడ్ 0110 గల బస్సు లో పస్ర నుండి మేడారం కవరేజ్ కొరకు జర్నలిస్టు ఆ బస్సు ఎక్కాడు కవరేజ్ కోసం పోతున్న జర్నలిస్టు ప్రభుత్వం ఇచ్చిన జర్నలిస్ట్ పాసు చూపించగా తిరస్కరించి బస్సు పాస్ చేల్లదని మేడారం జాతర సందర్భంగా రూల్స్ మారాయని అధికారులు చెప్పారని అన్నారు పసర నుండి మేడారం వరకు వంద రూపాయలు టికెట్ రిపోర్టర్ దగ్గర తీసుకోవడం జరిగింది ప్రభుత్వం ఇచ్చిన బస్సు పాసులు ఎందుకు చెల్లదని ఏ జీవో ప్రకారం మేడారం జాతరకు చేల్లవని అన్నప్పటికీ వరంగల్ ఆర్ఎం కు ఫోన్ చేయగా సమాధానం చక్కగా ఇవ్వలేదని జర్నలిస్ట్ అన్నారు ఆర్టీసీ అధికారులపై చర్యలు తీసుకోవాలని రిపోర్టర్ల యూనియన్ సంఘం నుండి ప్రతి ఒక్కరు స్పందించి ఆర్టీసీ అధికారులపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని రిపోర్టర్లు డిమాండ్ చేస్తున్నారు

# రిజర్వేషన్ ను గౌరవిస్తూ,, ప్రజాసేవ కొనసాగిస్తా..!!

**బిజెపి సీనియర్ నాయకులు కొండపర్తి సంజీవ్.**
**ప్రజల కోసం ప్రాణాలర్పించిన కుటుంబ నేపథ్యం మాది.**
**41 వ డివిజన్ ప్రజలే నా కుటుంబం:**
**పోటీ నుంచి తప్పుకున్న,, కానీ ప్రజల నుంచి కాదు**



**రామగుండం జనవరి 25 (న్యూస్):** 41వ డివిజన్‌కు ఈసారి ఎస్సీ జనరల్ రిజర్వేషన్ రావడంతో తాను ఎన్నికల పోటీకి దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు కొండపర్తి సంజీవ్ వెల్లడించారు. రిజర్వేషన్ నిబంధనలకు పూర్తి గౌరవం ఇస్తూ తీసుకున్న ఈ నిర్ణయం తన రాజకీయ బాధ్యతకు కాదు, కేవలం పోటీకి మాత్రమే పరిమితమని ఆయన స్పష్టం చేశారు. "పదవి ఉన్నా లేకపోయినా, 41వ డివిజన్ నా ఇంటిలాంటిదే. ఇక్కడి ప్రజలు నా అన్నలు, తమ్ముళ్లు. నేను ఎప్పుడూ మీ ఇంటికి పెద్దన్నలాగే ఉంటాను" అని సంజీవ్ భావోద్వేగం గా చెప్పారు. ఇప్పటివరకు డివిజన్ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన సంజీవ్, ఎన్నికల బరిలో లేకపోయినా ప్రజలతో తన అనుబంధం తగ్గదని తెలిపారు. రాజకీయ పదవులు తాత్కాలికమైనవైనా, ప్రజలతో ఉన్న సంబంధం శాశ్వతమని ఆయన అభిప్రాయం. డివిజన్?లోని ప్రతి వీధి, ప్రతి సమస్య తనకు తెలుసని, అవసరం ఉన్నప్పుడు ప్రజల పక్కనే నిలబడతానని ఆయన హామీ ఇచ్చారు. "ఎన్నికలు రావచ్చు, వెళ్లవచ్చు... కానీ సేవ మాత్రం ఆగదు" అన్నది కొండపర్తి సంజీవ్ సందేశం. ఈ నిర్ణయంతో ఆయన ప్రజాసేవ పట్ల ఉన్న నిబద్ధత మరోసారి స్పష్టమైందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు

# ఆర్మీ అగ్నివీర్ గా ఎంపికైన కొలిపాక విష్ణుకు ఘన సత్కారం..!!

**అంతర్గాం తహసిల్దార్ కార్యాలయంలో అభినందన కార్యక్రమం**





**రామగుండం 25 (పీపుల్స్ న్యూస్):**అంతర్గాం తహసిల్దార్ కార్యాలయంలో కుందనపల్లి జి.పి.ఓ గా విధులు నిర్వహిస్తున్న కొలిపాక పోచాలు చిన్న కుమారుడు కొలిపాక విష్ణు ఇటీవల భారత ఆర్మీ అగ్నివీర్, నావి ఎస్ ఎస్ ఆర్ ఫోర్స్ లో ఎంపికైన సందర్భంగా, అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ విష్ణును శాలువాతో ఘనంగా సత్కరించి, స్వీట్స్ అందజేసి హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ, తన కుమారుడు కూడా ప్రస్తుతం భారత ఆర్మీలో ఉన్నత వైద్యాధికారిగా సేవలు అందిస్తున్నారని తెలిపారు. దేశ రక్షణలో భాగస్వాములవుతున్న యువతపై గర్వం వ్యక్తం చేస్తూ, తల్లిదండ్రులు తమ పిల్లలను చిన్ననాటి నుంచే ఉన్నత విద్య, క్రమశిక్షణ, దేశం పట్ల ప్రేమాభిమానాలు, ప్రజల పట్ల సేవాభావం కలిగేలా ప్రోత్సహించాలని సూచించారు. దేశ భద్రత కోసం అంకితభావంతో ముందుకు సాగేందుకు యువతను సన్నద్ధం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. ఈ అభినందన కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ మల్యాల తిరుపతి,సీనియర్ సహాయకులు త్రివేణి,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీమాన్, రమేష్,సర్వేయర్ లలితా కుమారి,ఎం.పి.ఎస్.ఓ శైలజ,జూనియర్ సహాయకులు శ్రీనివాస్, ఎఫ్.టి.ఎస్. జి. వేణు కుమార్,జి.పి.ఓ లు సుమలత, వినోద, పుష్పలత, శ్రీనివాస్, రాజ్ కుమార్,జి.పి.ఓ ల సంఘం జిల్లా అధ్యక్షుడు మర్రి శంకర్ స్వామి,తో పాటు కార్యాలయంలో పని చేస్తున్న ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఆర్మీ అగ్నివీర్?గా ఎంపికై దేశ సేవకు అడుగులు వేస్తున్న కొలిపాక విష్ణుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు

# జాతీయ ఓటర్ల దినోత్సవం--2026 సందర్భంగా ములుగు జిల్లాలో విస్తృత కార్యక్రమాలు

**ఓటు ప్రాధాన్యతపై అవగాహన ర్యాలీ**
**ఓటర్ల ప్రతిజ్ఞ, సాంస్కృతిక కార్యక్రమాలు.**












**ములుగు జిల్లా ప్రతినిధి జనవరి 25( పీపుల్స్ న్యూస్)**జాతీయ ఓటర్ల దినోత్సవం--2026 సందర్భంగా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ప్రాధాన్యతపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ములుగు జిల్లాలో పలు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ములుగు పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించి, ఓటు హక్కు విలువ, ప్రజాస్వామ్యంలో పౌరుల పాత్ర, ఎన్నికల ప్రక్రియలో చురుకైన భాగస్వామ్యం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ర్యాలీ సందర్భంగా ఓటర్లలో బాధ్యతాయుతమైన భాగస్వామ్యం పెంపొందించేందుకు ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. స్వేచ్ఛాయుతంగా, న్యాయంగా, నైతికంగా ఎన్నికల్లో పాల్గొంటామని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతామని పౌరులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య వ్యవస్థకు తమ జీవితకాల సేవల ద్వారా తోడ్పడిన సీనియర్ సిటిజన్లను సన్మానించి, వారి సేవలను ఘనంగా గుర్తించారు. అలాగే ఎన్నికల ప్రక్రియను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉత్తమ బూత్ లెవల్ అధికారులు ( బిఎల్ ఓ లు)ను ప్రశంసించి అభినందించారు. అదేవిధంగా జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కవులు తమ కవితల ద్వారా ఓటు విలువ, ప్రజాస్వామ్య సూత్రాలు, పౌరుల బాధ్యతలను వివరించారు. ఈ కవి సమ్మేళనం ద్వారా ప్రజల్లో ఓటు హక్కుపై ఆలోచన, చైతన్యం మరింత పెరగాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని, ములుగు జిల్లాలోని పలు పాఠశాలల్లో విద్యార్థుల్లో ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కల్పించే కార్యక్రమాలు కూడా నిర్వహించారు. ఇందులో భాగంగా మల్లంపల్లి గ్రామంలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో రంగోలి పోటీలు నిర్వహించి, ఓటు విలువను చాటిచెప్పే విధంగా విద్యార్థులను ప్రోత్సహించారు. పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు అభినందన పత్రాలు, బహుమతులు అందజేశారు. అలాగే వెంకటాపురం మండలం లోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో కూడా జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రంగోలి పోటీలు నిర్వహించి, విద్యార్థులకు ఓటు హక్కు ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో ఓటు హక్కుపై అవగాహన పెంచడం, ఎన్నికల్లో నైతికంగా, బాధ్యతాయుతంగా పాల్గొనేలా ప్రోత్సహించడమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎం.డి. సలీమ్ ఉద్దీన్ (సూపరింటెండెంట్, కలెక్టరేట్ -- ములుగు), ఎం. నితీష్ (. డీటీ– జిల్లా ఎన్నికల విభాగం), కె. సతీష్ (డీటీ -- ములుగు), జె. మమత (డీటీ – – మల్లంపల్లి), సీహెచ్. రాజకుమారి (డీటీ -- వెంకటాపురం), వి. మనోహర్ రావు (సీనియర్ అసిస్టెంట్ -- ఎన్నికల విభాగం), సి. శివ సాయిరాం (ఐటీ సపోర్ట్), బి. రాజు (ఎన్నికల ఆపరేటర్ ములుగు) తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వయసులో పోరాటమే పునాది... సేవే లక్ష్యంగా..!!



**రామగుండం 38 వ డివిజన్ యువ స్వరం బూడిద హర్ష**







**రామగుండం జనవరి 25 (పీపుల్స్ న్యూస్):** రామగుండం కార్పొరేషన్ 38వ డివిజన్‌లో ప్రజాసమస్యలపై రాజీ లేని పోరాటం చేస్తూ ముందుకు సాగుతున్న యువ నాయకుడు బూడిద హర్ష. వయసు చిన్నదైనా, ప్రజల పట్ల ఆయనలోని బాధ్యతాభావం మాత్రం ఎంతో గొప్పది. డివిజన్‌లో తాగునీటి సమస్యలు, డ్రైనేజీ లోపాలు, రోడ్లు, పారిశుధ్యం, పేదల మౌలిక అవసరాలు,వంటి అనేక అంశాలపై ప్రజల తరఫున గట్టిగా గొంతెత్తిన నాయకుడు హర్ష. అధికారుల దృష్టికి సమస్యలు తీసుకెళ్లడమే కాదు, పరిష్కారం వచ్చే వరకు నిరంతరం పోరాడే తత్వం ఆయన ప్రత్యేకత. ఆర్ష ఫౌండేషన్ సేవకు చిరునామా,రాజకీయాలకే పరిమితం కాకుండా, ఆర్ష ఫౌండేషన్ ద్వారా సమాజ సేవను తన జీవిత లక్ష్యంగా మలిచారు. పేదలకు ఆహార పంపిణీ,విద్యార్థులకు అవసరమైన సహాయం,ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడం,సామాజిక అవగాహన కార్యక్రమాలు,ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజల హృదయాల్లో స్థానం సంపాదించారు.

# దేవాలయాల పునర్నిర్మాణం నుంచి డివిజన్ అభివృద్ధి వరకు..!!



**58 వ డివిజన్ ఆశల ప్రతిరూపం మేకల సదానందం**
**మాటల రాజకీయానికి కాదు,, పనులు నాయకత్వం.**
**వాగ్దానాలు కాదు, అమలు చేసే నాయకుడు**
**అభివృద్ధిలో వేగం అమలులో స్పష్టత**







**రామగుండం 25 (న్యూస్)** 58 వ డివిజన్ కార్పొరేటర్ అభ్యర్థిగా మేకల సదానందం ప్రజల ముందుకు వచ్చారు. అభివృద్ధే లక్ష్యంగా, సేవే ఆశయంగా ముందుకు సాగుతున్న ఆయన, ఇప్పటికే డివిజన్‌లో తన ప్రత్యేక గుర్తింపును సంపాదించు కున్నారు. డివిజన్‌లోని పాత దేవాలయాల పునర్నిర్మాణం, ఆధ్యాత్మిక కేంద్రాల అభివృద్ధిపై మేకల సదానందం ప్రత్యేక చొరవ తీసుకుంటూ వస్తున్నారు. భక్తుల సౌకర్యం, సంప్రదాయాల పరిరక్షణే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమాలు ప్రజల్లో మంచి స్పందన పొందుతున్నాయి. అంతేకాదు, దేవాలయాల అభివృద్ధితో పాటు రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, పారిశుధ్యం, వీధిదీపాలు వంటి మౌలిక సదుపాయాల మెరుగుదలపై కూడా ఆయన స్పష్టమైన ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. డివిజన్ అభివృద్ధికి ఆయనకు సాటి ఎవ్వరూ లేరని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా విని, తక్షణ పరిష్కారానికి కృషి చేయడమే మేకల సదానందం పని తత్వం. రాజకీయ పదవి కంటే ప్రజల నమ్మకమే తనకు పెద్ద బలం అని ఆయన చెబుతున్నారు. "డివిజన్ అభివృద్ధి నా బాధ్యత. మాటలకే కాదు,పనులకే నేను గుర్తుండాలి" అన్నది ఆయన స్పష్టమైన సందేశం. 58వ డివిజన్?ను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లే నాయకుడిగా మేకల సదానందంపై ప్రజల్లో విశ్వాసం రోజురోజుకూ పెరుగుతోంది.

# ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి చూపి దృఢంగా ఉండాలి

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**

**కుత్బుల్లాపూర్, జనవరి 25,(పీపుల్స్ న్యూస్ ) :** ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి చూపి దృఢంగా ఉండాలని బిఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అన్నారు. ఆదివారం దుండిగల్ సర్కిల్ దుండిగల్ లో నిర్వహించిన "దుండిగల్ ప్రీమియర్ లీగ్" కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై లీగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శంభీపూర్ కృష్ణ, జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి యాదవ్, జక్కుల కృష్ణ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, కొల్తూరు మల్లేష్, పాక్స్ ఎక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు కమ్మరి వీరేష్, నర్సింగ్ గౌడ్, ధారా మహేష్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ముస్త్యాలలో విజయవంతంగా ముగిసిన క్రికెట్ టోర్నమెంట్..!!

### ముస్త్యాల మాజి సర్పంచ్ లావణ్య నాగరాజు ఆధ్వర్యంలో



**గోదావరిఖని జనవరి 24 (పీపుల్స్ న్యూస్):** ముస్త్యాల గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ అత్యంత ఉత్సాహభరితంగా, క్రీడాస్ఫూర్తిని ప్రతిబింబిస్తూ విజయవంతంగా ముగిసింది. గ్రామీణ యువతలో క్రీడలపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, స్నేహభావం మరియు ఐక్యతను పెంచే లక్ష్యంతో ఈ టోర్నమెంట్?ను నిర్వహించారు. 11 జట్లతో ఉత్సాహంగా పోటీలుఈ టోర్నమెంట్?లో మొత్తం 11 జట్లు పాల్గొనగా, ప్రతి జట్టు ఆటగాళ్లు ఎంతో ఉత్సాహంగా పోటీపడ్డారు. కఠినమైన పోటీ మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్?లో సుందిల్ల టీం అద్భుతమైన ప్రదర్శన కనబరిచి విజేతగా నిలిచింది. విజేతగా నిలిచిన సుందిల్ల టీంకు మొదటి బహుమతిగా రూ.10,000 నగదు అందజేశారు. రన్నర్స్?గా గడ్డం పల్లె టీం ఫైనల్?లో పోటీపడిన గడ్డం పల్లె టీం రన్నర్స్?గా నిలిచి ప్రశంసనీయం అయిన ఆటతీరుతో ప్రేక్షకుల మన్ననలు పొందింది. రన్నర్స్?గా నిలిచిన గడ్డం పల్లె టీంకు రెండవ బహుమతిగా రూ.5,000 నగదు అందజేశారు.ప్రతి జట్టుకు టీ–షర్టులు -- ప్రత్యేక ఆకర్షణ ప్రత్యేక ఆకర్షణగా, ఈ టోర్నమెంట్?లో పాల్గొన్న మొత్తం 11 జట్లకు గాను ప్రతి జట్టుకు ప్రత్యేకంగా టీ–షర్టులు అందజేయడం జరిగింది. ఇది క్రీడాకారుల్లో మరింత ఉత్సాహాన్ని నింపడంతో పాటు, నిర్వాహకుల క్రీడాప్రోత్సాహక దృక్పథానికి నిదర్శనంగా నిలిచింది. ఈ సందర్భంగా మాజి సర్పంచ్ లావణ్య--నాగరాజ్ మాట్లాడుతూ, గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతను సరైన మార్గంలో నడిపించవచ్చని, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని క్రీడా కార్యక్రమాలను నిర్వహించేందుకు కృషి చేస్తామని తెలిపారు. గ్రామీణ క్రీడాస్ఫూర్తికి నిదర్శనంగ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ టోర్నమెంట్?ను విజయవంతం చేశారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ముస్త్యాల గ్రామంలో క్రీడా చరిత్రలో ఒక మధుర జ్ఞాపకంగా నిలిచింది.

# ఆకతాయిలకు 'షీ' సింహస్వప్నం

### ఏడాదిలో 1,149 ఫిర్యాదుల పరిష్కారం
### రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన 3,826 మంది పోకిరీలు



**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జనవరి 25, (పీపుల్స్ న్యూస్ ) :** నగరంలో మహిళల భద్రతకు పెద్దపీట వేస్తూ, వేధింపులకు పాల్పడే ఆకతాయిల ఆటకట్టించడంలో హైదరాబాద్ షీ టీమ్స్ మరోసారి తమ సమర్థతను చాటుకున్నాయి. ఏడాదిలో మొత్తం 1149 ఫిర్యాదులు అందగా, వాటన్నింటినీ షీటీమ్స్ అత్యంత బాధ్యతాయుతంగా పరిష్కరించారు. వివరాల్లోకి వెళ్తితే.... నమ్మి స్నేహం చేశారు. ఆ చనువుతో కొన్ని వ్యక్తిగత ఫొటోలు పంచుకున్నారు. అదే ఇప్పుడు ఆమె మెడకు ఉచ్చులా మారింది. 'డబ్బులిస్తావా..ఆ ఫొటోలను సోషల్ మీడియాలో పెట్టమంటావా?' అంటూ నిత్యం వేధింపులు. చావలేక.. బతకలేక నరకయాతన అనుభవించిన ఆ యువతి చివరకు 'షీ టీమ్స్'ను ఆశ్రయించి విముక్తి పొందారు. మరొకరు.. రోజూ ఆఫీస్?కు వెళ్తుంటే చాలు, నీడలా వెంటపడటం.. ప్రేమించకపోతే చంపేస్తానంటూ బెదిరింపులు. ఫోన్ బ్లాక్ చేసినా కొత్త నంబర్లతో బూతులు తిడుతూ పైశాచిక ఆనందం. దిక్కుతోచని స్థితిలో ఉన్న ఆ మహిళకు 'షీ టీమ్స్' అండగా నిలిచింది.ఇవి కేవలం ఉదాహరణలు మాత్రమే కాదు.. హైదరాబాద్ నగరంలో ఎంతోమంది మహిళలు అనుభవించిన మూగవేదనకు ప్రతిరూపాలు. బ్లాక్?మెయిలింగ్ భూతం.. 366 మందికి విముక్తి పొందారు. ఈ ఏడాది నమోదైన కేసులను విశ్లేషిస్తే..అత్యధికంగా 366 మంది బాధితులు 'బ్లాక్‌మెయిలింగ్' సమస్యతోనే షీ టీమ్స్‌ను ఆశ్రయించారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల ద్వారా పరిచయమై, తీయని మాటలతో నమ్మించి చనువు పెంచుకోవడం.. ఆపై వీడియో కాల్స్, వ్యక్తిగత ఫోటోల ద్వారా ఉచ్చు బిగించడం పరిపాటిగా మారింది. వీడియో కాల్ మాట్లాడుతున్నప్పుడు స్క్రీన్ రికార్డింగ్ చేయడం, పంపిన ఫోటోలను సేవ్ చేసుకుని డబ్బుల కోసం వేధిస్తున్నారు. మరికొన్ని కేసుల్లో.. ప్రేమ విఫలమైన తర్వాత, పాత ఫోటోలను అడ్డం పెట్టుకుని మాజీ ప్రేమికులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. "నాతో మాట్లాడకపోతే, వేరే పెళ్లి చేసుకుంటే.. మన పాత ఫోటోలు నీ కాబోయే భర్తకు పంపిస్తా" అంటూ వేధిస్తున్న 366 కేసుల్లో షీ టీమ్స్ బాధితులకు అండగా నిలిచింది.సాంకేతికత మాటున వేధింపులు కొందరు ప్రబుద్ధులు స్మార్ట్ ఫోన్లు, సోషల్ మీడియా యాప్స్ చాటున దాక్కుని మహిళలను వేధిస్తున్నారు. అర్ధరాత్రి వేళల్లో నిద్రపోనివ్వకుండా చేయడం, కొత్త నంబర్లు, ఇంటర్నెట్ కాల్స్ ద్వారా అసభ్యంగా మాట్లాడుతూ పైశాచిక ఆనందం పొందడం వంటి ఘటనలు 121 నమోదయ్యాయి. ఈ తరహా కాల్స్ వల్ల తీవ్ర మానసిక క్షోభ అనుభవించామంటూ 50 మంది మహిళలు ఫిర్యాదు చేయగా,పోలీసులు సాంకేతిక ఆధారాలతో నిందితులను అరెస్ట్ చేశారు. అలాగే, ఫేస్?బుక్, ఇన్?స్టాగ్రామ్?లలో నకిలీ ఐడీలు సృష్టించి వేధించడం, వాట్సాప్ ద్వారా అసభ్యకరమైన కంటెంట్ పంపడం వంటి 82 కేసులను పోలీసులు పరిష్కరించారు.ప్రేమ పేరుతో వల.. పెళ్లి అనగానే జలక్ ఈ ఏడాది అత్యంత ఆందోళన కలిగించే విషయం.. ప్రేమ, పెళ్లి పేరుతో జరిగిన మోసాలు. "నిన్ను పెళ్లి చేసుకుంటా" అని నమ్మించి శారీరకంగా లోబరుచుకోవడం, ఆర్థికంగా వాడుకోవడం, తీరా పెళ్లి ప్రస్తావన రాగానే ముఖం చాటేయడం వంటి 98 ఫిర్యాదులు అందాయి. ఇలాంటి కేసుల్లో బాధితులు తీవ్ర డిప్రెషన్?లోకి వెళ్తున్నారు. షీ టీమ్స్ వీరికి కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు, మోసగాళ్లపై క్రిమినల్ కేసులు నమోదు చేయించింది.మఫ్టీలో నిఘా.. 3,826 మందికి కౌన్సెలింగ్ కేవలం ఫిర్యాదులే కాకుండా, క్షేత్రస్థాయిలోనూ షీ టీమ్స్ దూకుడుగా వ్యవహరిస్తున్నాయి. నగరవ్యాప్తంగా 15 బృందాలు బస్టాండ్లు, కాలేజీలు, రద్దీ ప్రదేశాల్లో మఫ్టీలో నిఘా వేసి, 2025లో ఏకంగా 3,826 మందిని రెడ్ హ్యాండెడ్?గా పట్టుకున్నారు. పట్టుబడిన వారిలో మెజారిటీ ఆకతాయిలకు కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇవ్వగా, తీవ్రత ఎక్కువగా ఉన్న ఘటనల్లో ఎఫ్.ఐ.ఆర్ లు నమోదు చేసి జైలుకు పంపారు.ఆడబిడ్డల జోలికొస్తే.. కఠిన చర్యలు తప్పవు: హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్, మహిళల జోలికొస్తే.. ఇక మీ ఆటలు సాగవు. ముఖ్యంగా 'బ్లాక్?మెయిలింగ్' పేరుతో ఆడబిడ్డలను భయపెట్టాలని చూస్తే, మీ భవిష్యత్తు జైలు గోడల మధ్యే అంతమవుతుంది. సోదరీమణులారా.. అధైర్యపడకండి. మీ వివరాలు బయటపడతాయన్న భయం అస్సలు వద్దు, వాటిని అత్యంత గోప్యంగా ఉంచుతాం. వేధింపులను మౌనంగా భరించకండి.. ఎదురించండి. మీరు ఒక్క ఫోన్ కాల్ చేస్తే చాలు.. మీకు రక్షణ కవచంలా నిలబడటానికి 'షీ టీమ్స్' ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయి. ఆపదలో ఉన్నా, వేధింపులకు గురవుతున్నా తక్షణమే డయల్ 100 లేదా షీ టీమ్స్ వాట్సాప్ నెంబర్? 9490616555 ను సంప్రదించాలన్నారు.

# మద్యం సేవించి డ్రైవింగ్ చేయటం తీవ్రమైన నేరం

### సైబరాబాద్ పోలీసులు.

**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో, జనవరి 25, (పీపుల్స్ న్యూస్ ) :** మద్యం సేవించి డ్రైవింగ్? చేయటం తీవ్రమైన నేరమని సైబరాబాద్? పోలీసులు పునరుద్ఘాటించారు. సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో వీకెండ్? స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ లో భాగంగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. ఈ డ్రైవ్?లో భాగంగా మొత్తం 231 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. వీరిలో 231 ద్విచక్ర వాహనదారులు, 17 ఆటోలు, 47 కార్లు, 01 హెవీ వాహనదారులపై కేసులు నమోదయ్యాయి. బ్లడ్? ఆల్కహాల్? కాన్సన్ట్రేషన్ (బిఎసి) ఆధారంగా కేసులను వర్గీకరిస్తే 259 మంది ఎం జీ/100 ఎంఎల్ నుంచి 200 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 26 మంది 201 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 300 ఎం జీ/100 ఎంఎల్ మధ్య, 11 మంది 301 ఎం జీ/100 ఎంఎల్ నుంచి 550 ఎం జీ/100 ఎంఎల్ మధ్య ఆల్కహాల్? సేవించి పట్టుబడ్డారు. వీరందరినీ చట్టపరంగా కోర్టుకు హాజరుపర్చనున్నట్లు సంబంధిత పోలీసులు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం మత్తులో వాహనం నడిపి ప్రమాదానికి కారణమైతే, భారతీయ న్యాయ సంహిత --2023లోని సెక్షన్? 105 (కల్పబుల్? హోమిసైడ్? నాట్? అమౌంటింగ్ టు మర్డర్) కింద కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఈ నేరానికి గరిష్ట శిక్ష 10 ఏళ్ల జైలు, జరిమానా విధించే అవకాశం ఉందన్నారు. గత వారం లో మొత్తం 215 డ్రంక్? డ్రైవింగ్? కేసులను కోర్టులు పరిష్కరించాయి.వీరిలో 05 మందికి జరిమానా, జైలు శిక్ష, 08 మందికి జరిమానా, సోషల్? సర్వీస్, 202 మందికి జరిమానా విధించబడినట్లు ట్రాఫిక్? పోలీస్ అధికారులు తెలిపారు.

**DRUNK AND DRIVE REPORT FROM 23.01.2026 TO 24.01.2026**

| PS WISE BOOKED CASES | |
|---|---|
| PS NAME | NO OF CASES |
| Madhapur Tr PS | 23 |
| Gachibowli Tr PS | 24 |
| Narsingi Tr PS | 14 |
| Raidurgam Tr PS | 39 |
| Miyapur Tr PS | 48 |
| Kukatpally Tr PS | 16 |
| Balanagar Tr PS | 22 |
| Jeedimetla Tr PS | 18 |
| Patancheru | 26 |
| KPHB Tr PS | 23 |
| Medchal Tr PS | 23 |
| RC Puram Tr PS | 20 |
| RC Puram (Kollur) | 0 |
| Total | 296 |

| Wheeler type | No of cases booked |
|---|---|
| 2 Wheeler | 231 |
| 3 Wheeler | 17 |
| 4 Wheeler | 47 |
| Heavy vehicle | 1 |
| Total | 296 |

| Age Based | |
|---|---|
| Age | No of cases |
| <18 | 0 |
| 18-20 | 6 |
| 21-30 | 114 |
| 31-40 | 122 |
| 41-50 | 41 |
| 51- 60 | 12 |
| 61 Above | 1 |
| Total | 296 |

| BAC Count | No of cases booked |
|---|---|
| < 50 | 45 |
| 51-100 | 111 |
| 101-150 | 68 |
| 151-200 | 35 |
| 201-300 | 26 |
| 301-500 Above | 11 |
| Total | 296 |



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



### పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి







**పటాన్ చెరు, జనవరి 25, (పీపుల్స్ న్యూస్ ) :** రాజ్యాంగ పితామహుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. సంగారెడ్డి జిల్లా పటాన్ చెరు నియోజకవర్గం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని చైతన్య నగర్ లో గల బాబు జగ్జీవన్ రామ్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ యువజన సేవా సమితి నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు సపాన దేవ్, శంకర్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, సీనియర్ నాయకులు రుద్రారం శంకర్, నర్రా బిక్షపతి, పృథ్వీరాజు, వెంకటేష్, శ్రీ రాములు, నూతన అధ్యక్షులు బి. కృష్ణ, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, సమితి సభ్యులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అంతర్గాం తాసిల్దార్..!!!

**తూము రవీందర్ పటేల్**
**అంతర్గాం తాసిల్దార్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు,తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం.**



**రామగుండం 25 (పీపుల్స్ న్యూస్):** భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన పవిత్ర సందర్భమైన గణతంత్ర దినోత్సవం (జనవరి 26) ను పురస్కరించుకొని, పెద్దపల్లి జిల్లా, అంతర్గాం మండల ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అంతర్గాం తాసిల్దార్, అలాగే పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం.ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులకు,మాజీ ప్రజా ప్రతినిధులకు, అధికారులు, ఉద్యోగులకు,పత్రిక మిత్రులకు, వ్యాపార వేత్తలకు, సామాజిక సేవా సంఘాల కు,శ్రేయోభిలాషులందరికీ వారి తరఫున శుభాకాంక్షలు తెలియజేశారు. గణతంత్ర దినోత్సవం మనకు సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అనే విలువలను గుర్తుచేసే మహత్తర దినమని పేర్కొన్నారు. రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాసేవను మరింత బలోపేతం చేస్తూ, ప్రభుత్వ లక్ష్యాలను ప్రజల వద్దకు చేరవేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.దేశ అభివృద్ధిలో అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, మీడియా, వ్యాపార వర్గాలు, సామాజిక సంస్థలు సమిష్టిగా ముందుకు సాగితేనే బలమైన భారతదేశం సాధ్యమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ గణతంత్ర దినోత్సవం ప్రతి ఒక్కరి జీవితంలో శాంతి, ఐక్యత, అభివృద్ధి తీసుకురావాలని ఆకాంక్షిస్తూ, మరోసారి అందరికీ జనవరి 26 గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# దైవ చింతనతో మానసిక ప్రశాంతత

### బీఆర్ఎస్ ఎల్ పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జనవరి 25, (పీపుల్స్ న్యూస్ ):** దైవ చింతనతో మానసిక ప్రశాంతత చేకురుతుందని బీఆర్ఎస్ ఎల్ పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్ అన్నారు. గాజులరామారం డివిజన్ శ్రీమాతా యోగ అన్నపూర్ణేశ్వరి దేవాలయంలో యోగాచార్య పూజ శ్రీ జగన్ గురూజీ ఆధ్వర్యంలో ఆలయ 26 వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ ఎల్ పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్, కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి బండి రమేష్, కార్పొరేటర్లు రావుల శేషగిరి,కొలుకుల జగన్,మంత్రి సత్యనారాయణ,మాజీ కార్పొరేటర్ జి.సురేష్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి. దేశాల్ లు ముఖ్య అతిథులుగా హాజరై అన్నపూర్ణేశ్వరి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మాతా యోగా అన్నపూర్ణేశ్వరి అమ్మవారి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలు, అష్టైశ్వర్యాలతో జీవించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ అన్నపూర్ణేశ్వరి దేవాలయ కమిటీ సభ్యులు మురళీకృష్ణ, భాస్కర్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్,కార్తీక్,చందు, చరణ్,భాను, భవన్, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో–ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు,డివిజన్ అధ్యక్షులు డి.విజయ్ రాంరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పి.అంజన్ గౌడ్,కస్తూరి బాల్ రాజ్,అడ్వకేట్ కమలాకర్,మక్సూద్, తెలంగాణ సాయి,సుంకరి చందు,దూలప్ప,చిన్నా చౌదరి,పి.రాములు గౌడ్,పి.సమ్మయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ దైవచింతన అలవాటు చేసుకోవాలి

### పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి







**పటాన్ చెరు, జనవరి 25, (పీపుల్స్ న్యూస్ ) :** మానసిక ప్రశాంతత కోసం ప్రతి ఒక్కరూ దైవచింతన అలవాటు చేసుకోవాలని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని శాంతినగర్ హనుమాన్ మందిరంలో అఖండ హరి కీర్తన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 24 గంటల అఖండ హరి కీర్తన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో భక్తి భావం, క్రమశిక్షణ పెంపొందించేలా ప్రతి సంవత్సరం అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, నిర్వహణ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో వాటర్ ట్యాప్ ను ప్రారంభించిన కార్పొరేటర్



**అడ్డగుట్ట, జనవరి 25, (పీపుల్స్ న్యూస్ ) :** ప్రతి అంగన్వాడీ కేంద్రంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడితేనే సమాజం బలోపేతమవుతుందని కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్ అన్నారు. తుకారాం గెట్ వడ్డెర బస్తీలోని అంగన్వాడీ కేంద్రంలో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాప్ ను కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మీ శ్రీనివాస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ,ఎమ్మెల్యే పద్మారావు గౌడ్ సహకారంతో అంగన్వాడీ కేంద్రానికి స్వచ్ఛమైన తాగునీటి వసతి కల్పించడం ఎంతో అవసరమన్నారు. దీని ద్వారా చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు ఆరోగ్య పరంగా మరింత భద్రంగా ఉంటారని తెలిపారు. ముఖ్యంగా చిన్న పిల్లల ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో రాజీ పడకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. వడ్డెర బస్తీ ప్రజల అభ్యర్థన మేరకు ఈ వాటర్ ట్యాప్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి అర్ ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, నాక్క మధు, వసంత, దేవయ్య, కిట్టు, రవిమహేష్, గోపి, బస్తీ నాయకులు పల్లపు వెంకటేష్, నరసింహా, సత్యనారాయణ,శివ కుమార్,కిట్టు,వెంకట్, మహేష్, స్వామి,లక్ష్మి నారాయణ ,శ్యామ్,శివకుమార్ స్వామి, వెంకటేష్,రాజు,సుధాకర్, కుకి తదితరులు పాల్గొన్నారు..

## డెమోలేషన్ కాగితాలకే

# పరిమితమా..! ?

## లంచాలు తీసుకుంటూ... అక్రమ నిర్మాణాలకు ప్రోత్సాహమా.?


పీపుల్స్ న్యూస్

www.peoplesnews.in

25 Jan 2026 - Page 4

అధికారులకు లంచాలు..

బిల్డర్లకు అంతస్తులు

- ఎస్సార్ నగర్ లో అక్రమ నిర్మాణం.!
- అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వానికి భారీ నష్టం.
- ఇష్టారాజ్యంగా నిర్మిస్తున్న బిల్డర్లు.
- రెసిడెన్షియల్ అనుమతితో.. కమర్షియల్ భవనాలు.



**అమీర్పేట్ : జనవరి 25 (పీపుల్స్ న్యూస్)**
గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అక్రమ నిర్మాణాలు రోజు రోజుకీ విస్తరిస్తున్నాయి. అనుమతులు లేకుండా సెల్లార్లు, అదనపు అంతస్తులు, ప్లాన్?కు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలు నగర అభివృద్ధికి తీవ్ర ఆటంకంగా మారుతున్నాయి. వీటి వల్ల ట్రాఫిక్ సమస్యలు, డ్రైనేజ్ ఇబ్బందులు, వరద ముప్పు, ప్రభుత్వానికి భారీ ఆర్థిక నష్టం జరుగుతున్నట్లు నిపుణులు హెచ్చరిస్తున్నారు. అమీర్ పేట 93/2RT సదరు నిర్మాణదారుడు అనుమతులకు మించి G+5 నిర్మించాడు. కానీ ఈ నిర్మాణంపై టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం శోచనీయంగా మారింది.

### అక్రమ నిర్మాణాలపై అడ్డుకట్ట వేయాలంటే..

అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలంటే టౌన్ ప్లానింగ్ అధికారులు, జీహెచ్ఎంసీ, రెవెన్యూ యంత్రాంగం సమన్వయంతో కఠిన చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. మొదటిగా, నిర్మాణ అనుమతుల పరిశీలన వ్యవస్థను మరింత పారదర్శకంగా చేయాలి. ఆన్లైన్ బిల్డింగ్ పర్మిషన్ సిస్టమ్‌ను క్షేత్రస్థాయిలో సమర్థంగా అమలు చేస్తూ, ప్రతి దశలో తనిఖీలు జరగాలి. అనుమతులు తీసుకుని, ఆ తరువాత ప్లాన్‌కు విరుద్ధంగా నిర్మాణం చేపట్టే వారిపై వెంటనే నోటీసులు జారీ చేసి పనులు నిలిపివేయాలి. అక్రమ నిర్మాణాలపై డిమాలిషన్ చర్యలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో అమలు కావాలి. రాజకీయ ఒత్తిళ్లు, బిల్డర్ల ప్రభావం లేకుండా అధికారులు



చట్టబద్ధంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

### అధికారుల పైన అంతర్గత విచారణ..!

అక్రమ నిర్మాణాలను కట్టడి చేయాలంటే టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతిని పూర్తిగా అరికట్టేందుకు అంతర్గత విచారణలు, విజిలెన్స్ తనిఖీలు పెంచాలి. అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్న అధికారులపై కఠిన శాఖాపరమైన చర్యలు, సస్పెన్షన్లు, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పట్టణవాసులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, ప్రజల భాగస్వామ్యంతో అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదుల కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్, మొబైల్ యాప్‌ను మరింత ప్రభావవంతంగా వినియోగించాలి. ఫిర్యాదులపై తక్షణ చర్య తీసుకున్నప్పుడే ప్రజల్లో నమ్మకం పెరుగుతుందని ప్రజలు భావిస్తున్నారు. మొత్తంగా, గ్రేటర్ హైదరాబాదులో అక్రమ నిర్మాణాలను అరికట్టాలంటే చట్టాల కఠిన అమలు, అధికారుల జవాబుదారీతనం, అవినీతిపై ఉక్కుపాదం అవసరం. అప్పుడే నగరం సురక్షితంగా, సుస్థిరంగా అభివృద్ధి చెందుతుందని నగరవాసులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సోమవారం, జనవరి 26, 2026

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఏపీ ప్రజలకు ప్రభుత్వం అదిరే గుడ్ న్యూస్.. రాష్ట్రంలో వారందరికీ ఉచిత సేవలు.. గ్రామాల్లో కూడా..

**ఆంధ్రప్రదేశ్ :**ఏపీలోని కూటమి ప్రభుత్వం కొత్త నిర్ణయాలు తీసుకుంటుంది. ప్రజలకు ఉపయోగపడేలా గ్రామీణ ప్రాంతాలకు కూడా వైద్య సేవలను మరింతగా విస్తరించే ప్రయత్నం చేస్తోంది. ఉచితంగా మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తోంది. అందులో భాగంగా కూటమి సర్కార్ మరో నిర్ణయం తీసుకుంది.ఏపీలోని కూటమి ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని కిడ్నీ రోగులకు ప్రయోజనం చేకూర్చే నిర్ణయం తీసుకుంది. కిడ్నీ రోగులు డయాలసిస్ చేయించుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం పట్టణాలు, సిటీలోని ఆస్పత్రులకు వెళ్లాల్సి ఉంటుంది. ఇందుకోసం జర్నీ ఖర్చులతో పాటు ఆస్పత్రుల ఖర్చులు బోల్డెంత అవుతాయి. కిడ్నీ రోగులకు ఇది భారంతో కూడుకున్న పని. ఇక సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఇది పెద్ద ఆర్థిక భారమని చెప్పవచ్చు. దీంతో కిడ్నీ రోగులకు భారీ ఊరట కలిగించింది ఏపీ ప్రభుత్వం. ఈ మేరకు ఏపీ వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ కీలక ప్రకటన చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో కొత్తగా డయాలసిస్ కేంద్రాలను ప్రవేశపెడుతున్నట్లు వెల్లడించారు.13 కొత్త డయాలసిస్ కేంద్రాలు రాష్ట్రవ్యాప్తంగా 13 డయాలసిస్ కేంద్రాలను కొత్తగా త్వరలో ఏర్పాటు చేయనున్నట్లు సత్యకుమార్ యాదవ్ తాజాగా



ప్రకటించారు. వీటిని గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో నెలకొల్పనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ప్రభుత్వ అధ్వర్యంలో కొన్ని డయాలసిస్ కేంద్రాలు నడుస్తుండగా.. వీటితో కలిపి మొత్తం 25 కేంద్రాలు సేవలు అందిస్తాయని చెప్పారు. దీని వల్ల సామాన్యులు ఉచితంగా డయాలసిస్ సేవలు పొందవచ్చని, ముఖ్యంగా మారుమూల గ్రామాల్లోని కిడ్నీ రోగులకు ఉపయోగపడతాయని తెలిపారు. సెకండరీ హాస్పిటల్స్?లో వీటిని ఏర్పాటు చేయనున్నామని, ఇందుకోసం చర్యలు ప్రారంభించినట్లు స్పష్టం చేశారు. కొత్తగా ఏర్పాటు చేయనున్న వాటిల్లో రెండు కేంద్రాలను గిరిజన ప్రాంతాల్లో అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించా మన్నారు. త్వరలోనే ఈ రెండు నెలకొల్పుతామని, మిగతా 11 కేంద్రాలు ఏప్రిల్ నాటికి ప్రారంభిస్తామన్నారు.నిధులు మంజూరు ప్రధానమంత్రి నేషనల్ డయాలసిస్ ప్రొగ్రామ్ క్రింది వీటిని ఏర్పాటు చేయనున్నట్లు సత్యకుమార్ యాదవ్ చెప్పారు. ఇప్పటికే నిధులు మంజూరు అయ్యాయన్నారు. ప్రస్తుతం ఇవి టెండర్ దశలో ఉన్నాయన్నారు. ప్రకాశం జిల్లా అద్దంకి, కొండపి, నంద్యాల జిల్లాలోని సున్నిపెంట, పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం, కడప జిల్లాలోని జమ్మలమడుగు, మైదుకూరు, చిత్తూరు జిల్లాలోని పీలేరు, నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి, పార్వతీపురం మన్యం జిల్లాలోని సీతంపేట, విజయనగరం జిల్లాలోని ఎస్.కోట, తిరుపతి జిల్లాలోని రైల్వేకొండూరు, తూర్పుగోదావరి జిల్లాలోని కొవ్వూరు, ఎన్టీఆర్ జిల్లాలోని నందిగామ ప్రాంతాల్లో డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు కానున్నట్లు పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యేల నుంచి వచ్చిన వినతులతో స్పందించి ఈ కేంద్రాలను మంజూరు చేసినట్లు చెప్పారు. రూ.11.03 కోట్లు ఖర్చు పెట్టి వీటిని అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. ప్రతీ కేంద్రంలో రూ.85 లక్షల విలువ చేసే పరికరాలు ఉంటాయన్నారు. కూటమి ప్రభుత్వం అందుబాటులోకి వచ్చాక కొత్తగా ఇప్పటికే 12 డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు.

# ఇంటర్మీడియట్ హాల్ టికెట్లు విడుదల.. డౌన్‌లోడ్ లింక్ ఇదే




రాష్ట్ర వ్యాప్తంగా 2025–26 విద్యా సంవత్సరానికిసంబంధించి ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్ ఇయర్ పబ్లిక్ పరీక్షలు ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మొదలుకానున్న సంగతి తెలిసిందే. ఇక ప్రాక్టికల్ పరీక్షలు ఇంటర్ ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు, వృత్తివిద్యా కోర్సులకు జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు..అమరావతి, జనవరి 25: ఆంధ్రప్రదేశ్? రాష్ట్ర వ్యాప్తంగా 2025–26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియట్ ఫస్ట్, సెకండ్? ఇయర్? పబ్లిక్? పరీక్షలు ఫిబ్రవరి 23వ తేదీ నుంచి మొదలుకానున్న సంగతి తెలిసిందే. ఇక ప్రాక్టికల్ పరీక్షలు ఇంటర్ ప్రాక్టికల్స్ ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు, వృత్తివిద్యా కోర్సులకు జనవరి 27 నుంచి ఫిబ్రవరి 10 వరకు జరగనున్నాయి. ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు రెండు విడతలుగా ఇంటర్? ప్రాక్టికల్స్ నిర్వహిస్తారు.ఫిబ్రవరి 1 నుంచి మొదలయ్యే ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను ఇంటర్ బోర్డు విడుదల చేసింది. ఈ మేరకు బోర్డ్? ఆఫ్? ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ ఆంధ్రప్రదేశ్ (BIEAP) హాల్ టికెట్లను శనివారం జనవరి 24 నుంచి అందుబాటులోకి తీసుకువచ్చింది. ప్రాక్టికల్ పరీక్షలకు హాజరయ్యే ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు (సీనియర్ ఇంటర్) బోర్డు అధికారిక వెబ్?సైట్ bie.ap.gov.in నుంచి తమ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. 2026 ఫిబ్రవరి 1వ తేదీ నుంచి 10 వరకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి.

# ఓడినా నిస్పృహకు గురికాని నాయకుడు వాజ్‌పేయి..: వెంకయ్యనాయుడు



**విజయవాడ, జనవరి 25:** క్యారెక్టర్, క్యాలిబర్, కండక్ట్, కెపాసిటీ ఉన్న ఏకైక నాయకుడు.. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్?పేయి అని భారత మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్య నాయుడు అభివర్ణించారు. ఎన్నికల్లో పార్టీ ఓటమి పాలైనా.. నిస్పృహకు గురికాని నాయకు డు వాజ్?పేయి అని గుర్తు చేశారు. ఆదివారం విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో అటల్ బిహారీ వాజ్?పేయి విగ్రహాన్ని ఏపీ బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, స్థానిక ఎమ్మెల్యే సుజనా చౌదరితో కలిసి వెంకయ్య నాయుడు ఆవిష్కరించారు. అనంతరం వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. నేషన్ ఫస్ట్, పార్టీ నెక్స్ట్, సెల్ఫ్ లాస్ట్ అనే సిద్ధాంతాన్ని వాజ్?పేయి నమ్మారని వివరించారు. మూడు సార్లు ఎన్డీయే కూటమి అధికారంలోకి రావడానికి వాజ్?పేయి, అద్వానీ కారణమని చెప్పారు.వాజ్?పేయిని ఆదర్శంగా తీసుకొని అడుగులు వేయాలంటూ మాజీ ఉప రాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు పిలుపుని చ్చారు. అట్టడుగున ప్రతి ఒక్కరికీ న్యాయం చేయడమే లక్ష్యంగా పని చేశారంటూ వాజ్?పేయి సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. బడి, గుడి, అమ్మ ఒడిలో మాతృబాషలో మాట్లాడా లని సూచించారు. ఇంగ్లీషు రాకపోతే చదువు రాదనే మాట అబద్ధమన్నారు. వీధి బడిలో చదువుకున్న తాను ఉప రాష్ట్రపతి అయ్యానని.. మాతృభాషలో చదువుకున్న వాళ్లు రాష్ట్రపతి అయ్యారని వివరించారు. ప్రభుత్వంలో పని చేసే వాళ్లు అవినీతికి దూరంగా ఉండాలని హితవు పలికారు. పేదరికాన్ని దేశంలో నిర్మూలించాలని..అప్పుడే దేశాభివృద్ధి చెందుతోం దన్నారు. అమెరికా అధ్యక్షుడు మాట్లాడిన మాటలకు మనం సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. బలంగా, ధైర్యంగా ఉన్నప్పుడు సమాధానం అందరికీ చెప్పాల్సిన అవసరం ఏముందని అభిప్రాయపడ్డారు. పార్లమెంట్, అసెంబ్లీలో అర్థవంతమైన చర్చలు జరగాలన్నారు. శాసన సభ్యులంతా సుజనా చౌదరిని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. చాలా మంది ఎమ్మెల్యేలకు భిన్నంగా సుజనా చౌదరి ఉంటారని పేర్కొన్నారు. ప్రస్తుతం ఎన్నికైన ఎమ్మెల్యేలు ఎలా ఉంటున్నారో.. చూస్తూనే ఉన్నామన్నారు. పార్టీలు బాగుండాలంటే వారి ప్రతినిధులు బాగుండాలని చెప్పారు.చట్టసభల్లో గౌరవంగా మాట్లాడితే బాగుంటుందని తెలిపారు.గత ప్రభుత్వంలో చట్టసభల పట్ల గౌరవం తగ్గిందని గుర్తు చేశారు. ప్రజా ప్రతినిధులు గౌరవంగా మెలుగుతూ.. పని చేయాలన్నారు. నాయకులకు సరైన మార్గదర్శనం చేయాలంటూ రాజకీయ పార్టీలకు ఈ సందర్భంగా ఆయన సూచించారు.SIR పై అనవసర వివాదం సృష్టిస్తున్నారని వెంకయ్యనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఓటర్ల సవరణ, మార్పులు, చేర్పులు రాజకీయ పార్టీల కార్యకర్తలు చేయడం లేదని పెదవి విరిచారు. అది మన పని కాదని కార్యకర్తలు వదిలేయడంతో ఆ నిర్ణయాన్ని ఇప్పుడు ఎన్నికల కమిషన్ తీసుకుందన్నారు.

# మన్‌కీ బాత్‌లో అనంత ప్రజల కృషిని అభినందించిన ప్రధానమంత్రి మోదీ

**అనంతపురం** జిల్లాలో జలసంరక్షణపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. అనంతపురంలో జలసంరక్షణతో పచ్చదనం పెరిగిందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో జలాశయాలను శుద్ధిచేశారని చెప్పారు. 10 జలాశయాలను పునరుద్ధరించారని, ఏడు వేలకుపైగా మొక్కలను నాటారని ప్రధాని అభినందించారు. జలసంరక్షణకు కృషి చేయడాన్ని ప్రజలు కర్తవ్యంగా భావించారని మోదీ దేశ ప్రజలకు వివరించారు.అనంతపురం జిల్లాలో జలసంరక్షణపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. అనంతపురంలో జలసంరక్షణతో పచ్చదనం పెరిగిందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో జలాశయాలను శుద్ధిచేశారని చెప్పారు. 10 జలాశయాలను పునరుద్ధరించారని, ఏడు వేలకుపైగా మొక్కలను నాటారని ప్రధాని అభినందించారు. జలసంరక్షణకు కృషి చేయడాన్ని ప్రజలు కర్తవ్యంగా భావించారని మోదీ దేశ ప్రజలకు వివరించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అదివారం (జనవరి 25) 2026 తొలి "మన్ కీ బాత్"లో జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఇది 2026 తొలి "మన్ కీ బాత్" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అనంతపురం తీవ్ర కరువుతో సతమతమవుతోందని, దాని నేల ఎర్రగా, ఇసుకతో నిండి ఉంది, ఫలితంగా నీటి కొరత ఏర్పడిందని ప్రధాని మోదీ అన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి, స్థానికులు నీటి వనరులను శుభ్రం చేయాలని నిర్ణయించుకున్నారు. అధికారుల మద్దతుతో, అనంతపురం నీటి రక్షణ ప్రాజెక్టు ప్రారంభించారు. ఈ ప్రయత్నం 10 కి పైగా నీటి వనరులను పునరుద్ధరించారు.



ఇప్పుడు నీరు.. నీటి వనరులను నింపుతోందని ప్రధాని అన్నారు. ఇక జనవరి 26న, మనం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామని ప్రధాని మోదీ తెలిపారు. మన రాజ్యాంగం ఈ రోజున అమల్లోకి వచ్చింది. జనవరి 26 మన రాజ్యాంగ వ్యవస్థాపకులకు నివాళులర్పించే అవకాశాన్ని అందిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అలాగే, జనవరి 25వ తేదీ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ముఖ్యమైన పండుగలా జరుపుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఓటర్లు ప్రజాస్వామ్యానికి ఆత్మ అని, ఒక యువకుడు మొదటిసారి ఓటరుగా మారినప్పుడల్లా, మొత్తం పొరుగు ప్రాంతం, గ్రామం, నగరం వారిని అభినందించడానికి స్వీట్లు పంచి అభినందించాలన్నారు. ఇది ఓటు వేయడం గురించి అవగాహన పెంచుతుంది. మీకు 18 ఏళ్లు నిండితే, వెంటనే మీరు ఓటరుగా నమోదు చేసుకోండి అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.నదుల గురించి ప్రస్తావించిన ప్రధాని, ఉత్తరప్రదేశ్?లోని అజంగఢ్ గుండా ప్రవహించే తంసా నదికి ప్రజలు కొత్త జీవం పోయారని ప్రధాని మోదీ అన్నారు. అయోధ్యలో ఉద్భవించి గంగానదిలో కలిసిన ఈ నది ఒకప్పుడు ఈ ప్రాంత ప్రజల జీవితాలకు కేంద్రంగా ఉండేదన్నారు. కానీ కాలుష్యం దాని నిరంతర ప్రవాహానికి అంతరాయం కలిగించింది.దీని తరువాత, స్థానికులు దానిని పునరుద్ధరించడానికి ఒక ప్రచారాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. నదిని శుభ్రపరిచారు. నీడనిచ్చే, ఫలాలను ఇచ్చే చెట్లను దాని ఒడ్డున నాటారు. స్థానిక ప్రజలు విధి నిర్వహణలో నిమగ్నమయ్యారు. అందరి ప్రయత్నాల ఫలంచి, నదిని పునరుద్ధరించారని ప్రధాని ప్రశంసించారు.'భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను కలిగి ఉంది' అని ప్రధాని మోదీ అన్నారు. నేడు భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. స్టార్టప్ ఇండియా ఈ అద్భుతమైన ప్రయాణంలో హీరోలు మన యువ స్నేహితులు. వారి కంఫర్ట్ జోన్ నుండి బయటపడటం ద్వారా వారు చేసిన ఆవిష్కరణలు చరిత్రలో నమోదు అవుతున్నాయి. ూ×, స్పేస్, న్యూక్లియర్ ఎనర్జీ, సెమీకండక్టర్స్, మొబిలిటీ, గ్రీన్ హైడ్రోజన్, బయోటెక్నాలజీ, మీరు ఏమి పేరు పెట్టారో, కొన్ని భారతీయ స్టార్టప్?లు ఆ రంగంలో పనిచేస్తున్నట్లు కనిపిస్తాయని ప్రధాని మోదీ అన్నారు.

# ఏపీ ప్రభుత్వ సలహాదారుగా మంతెన.. కేబినెట్ హోదా.. జీతం ఎంత..?

**ఆంధ్రప్రదేశ్** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆహ్వానం మేరకు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు యోగా, ప్రకృతి వైద్య ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యారు. అయితే, ఆయన క్యాబినెట్ హోదాకు సంబంధించిన ఎలాంటి జీతం, భత్యాలు,ప్రభుత్వ సదుపాయాలు స్వీకరించకూడదని నిర్ణయించుకున్నారు. తన 35 ఏళ్ల సిద్ధాంతాలకు కట్టుబడి, ప్రజల సొమ్ము తీసుకోవడం సరికాదని ఆయన పేర్కొన్నారు.గత ఏడాది డిసెంబరు నెలలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ప్రముఖ యోగా, ప్రకృతి వైద్య నిపుణులు డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజును ఆహ్వానించి పావుగంట సేపు మాట్లాడారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి డాక్టర్ మంతెన 35 సంవత్సరాల సేవలను ప్రశంసించారు. తెలుగు ప్రజలకు ప్రివెంటివ్ హెల్త్, యోగా, నాచురోపతి రంగాలలో ఆయన అందించిన అపారమైన సేవలను, అనుభవాన్ని ముఖ్యమంత్రి గుర్తించారు. ప్రజలకు ఆరోగ్యాన్ని మరింతగా అందించాలంటే ఈ విధానాల ఆవశ్యకత ఎక్కువగా ఉందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బిల్ గేట్స్ ఫౌండేషన్?తో కలిసి సంజీవని ప్రాజెక్టు వంటి అనేక ఆరోగ్య కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి ప్రయత్నిస్తోందని, ఈ ప్రయత్నంలో డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు లాంటి నిపుణుల సలహాలు, సూచనలు ప్రజలకు ఎంతో మేలు చేస్తాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అందువల్ల, యోగా, నాచురోపతి విభాగం నుంచి ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు స్వీకరించాలని ఆయన డాక్టర్ రాజును ఆహ్వానించారు. ముఖ్యమంత్రి ప్రతిపాదనకు డాక్టర్ రాజు కృతజ్ఞతలు తెలుపుతూ, మొదట తాను ఎప్పుడూ ఏ హోదాలు, పోస్టులు తీసుకోకూడదనే నియమాన్ని పెట్టుకున్నానని వివరించారు. తాను వెనుక ఉండి ప్రభుత్వానికి సలహాలు, సూచనలు అందిస్తానని, ప్రభుత్వ సహకారం ఉంటే తాను చేస్తున్న పనికి రెట్టింపు ఉత్సాహంతో, ఎక్కువ సమయాన్ని కేటాయించి సేవ చేస్తానని పేర్కొన్నారు. అయితే,హోదా లేకపోతే



మాటలకు గౌరవం ఉండదని, ఆచరణలోకి వెళ్లదని, పదవిలో ఉండి చెబితే అమలుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయని ముఖ్యమంత్రి వివరించారు. దీనివల్ల ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని ముఖ్యమంత్రి నచ్చజెప్పారు.ముఖ్యమంత్రి వాదనతో డాక్టర్ రాజు ఒక శరతు విధించారు. తాను సలహాదారుగా ఉండాలంటే, క్యాబినెట్ హోదాతో వచ్చే ఏ సదుపాయాలనూ తాను తీసుకోనని స్పష్టం చేశారు. ఇందులో నెల జీతం, ప్రభుత్వ కారు, ఇతర ఖర్చులు, ఇంట్లో సహాయకుల జీతాలు, విమాన, రైలు టిక్కెట్లు,కార్యాలయ సదుపాయాలు వంటివి ఏవీ స్వీకరించనని వివరించారు. తన 35 ఏళ్ల జీవితంలో ఎవరి నుంచీ ఒక రూపాయి గానీ, వస్తువు గానీ, బహుమతి గానీ, ప్రయాణ టిక్కెట్లు గానీ తీసుకోలేదని, చివరికి తన తల్లిదండ్రుల ఆస్తిలో ఒక్క సెంటు భూమిని కూడా తీసుకోలేదని ఆయన ముఖ్యమంత్రికి తెలియజేశారు.కష్టపడకుండా సంపాదించిన ఆస్తిని తీసుకోవడం దోషం అనే నియమం తనకు ఉందని,ఈ రోజుకీ తనకు బ్యాంకు అకౌంట్,ఏటీఎం కార్డు, పాన్ కార్డు లేవని స్పష్టం చేశారు.ప్రశాంతంగా, ఆనందంగా జీవించడానికి కొన్ని ప్రిన్సిపల్స్ ను నమ్ముకున్నానని, ప్రభుత్వ సలహాదారుగా ఉండి ప్రజల సొమ్మును తీసుకోవడం అంటే తాను పాపం చేసినట్లేనని, ఎందుకంటే ప్రభుత్వం ఇచ్చే డబ్బు ప్రజలదేనని డాక్టర్ రాజు వాదించారు. తాను తన సంస్థ నుంచి కూడా జీతం తీసుకోనని, సొంత డబ్బుతోనే ఖర్చులు భరిస్తానని తెలిపారు. తన మనోభావాలను గౌరవిస్తూ తాను చెప్పిన షరతులకు ముఖ్యమంత్రి అంగీకరించారు. ఈ నిర్ణయంతో డాక్టర్ రాజు తన 35 ఏళ్ల కృషికి ప్రభుత్వం తోడవడంతో ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు.యోగా, ప్రకృతి వైద్య విధానాలు అనేవి జబ్బులు రాకుండా కాపాడుకోవడానికి, మంచి అలవాట్లు నేర్పడానికి గొప్ప విద్య అని తాను 35 సంవత్సరాల క్రితమే గ్రహించానని, భవిష్యత్తు అంతా దీనిపైనే ఉంటుందని నమ్మినట్లు తెలిపారు. గతంలో ఫార్మసీ చదువుకున్నా, మందుల కంటే ఈ విధానాలే మేలైనవని గ్రహించి ఒంటరిగా కృషి చేశానని, ఇప్పుడు ప్రభుత్వ సహకారంతో మరింత మందికి చేరవేయగలనని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ భాగస్వామ్యంతో ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలందరికీ పిల్లల నుంచి పెద్దల వరకు, పేదల నుండి ధనికుల వరకు–జబ్బులు తగ్గించుకోవడానికి,మందుల వినియోగాన్ని తగ్గించుకోవడానికి, హాస్పిటల్ బిల్లులు తగ్గించు కోవడానికి,ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని నేర్చుకోవ డానికి, మంచి అలవాట్లు పెంచుకోవడానికి సహాయపడనున్నారు.అంతే కాకుండా, రాష్ట్రంలో నాచురోపతి కాలేజీలు, హాస్పిటల్స్ మరింత పెరగడానికి కృషి చేస్తామని డాక్టర్ మంతెన సత్యనారాయణ రాజు తెలిపారు.తన ఈ ప్రయాణంలో తనకు మద్దతుగా నిలిచిన ప్రజలందరికీ ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.కాగా మంతెన ఈ పదవిలో రెండేళ్లు కొనసాగనున్నారు.కేబినెట్‌హోదా కలిగిన వ్యక్తులకు రూ.2 లక్షల వరకూ జీతం ప్రభుత్వం చెల్లిస్తుంది. ఇవి కాకుండా పీఏ, పీఎస్, ఓఎస్, డ్రైవర్ జీతాల కింద రూ.70 వేలు, వెహికల్ అలవెన్సుల కింద రూ.60 వేలు, మొబైల్ ఫోన్ డేటా కనెక్షన్ నిమిత్తం రూ.500, ప్రయాణాల నిమిత్తం ఇంటర్నేషనల్ అయితే బిజినెస్ క్లాస్, దేశీయంగా విమానాలు, రైలులో తిరిగేందుకు అలవెన్సులతో కలిపి రూ.4.50 లక్షల వరకూ ప్రభుత్వం వారికి చెల్లిస్తుంది.

# వైభవంగా శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం







**పటాన్ చెరు, జనవరి 25. (పీపుల్స్ న్యూస్ ) :** పటాన్ చెరు నియోజకవర్గం ముత్తంగి డివిజన్ పరిధిలోని వెలిమ లలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ , వేడుకలకు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రవీందర్ రెడ్డి, కొమరయ్య, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, అంజయ్య యాదవ్, రాజ్ కుమార్, సీనియర్ నాయకులు, కురుమ సంఘం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# 25 వేల అడుగుల జాతీయ జెండా

రాజమహేంద్రవరంలోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో శనివారం వందేమాతరం 150 ఏళ్ల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పర్యాటక మంత్రి దుర్గేశ్? హాజరయ్యారు.వందేమాతరం స్ఫూర్తిని కొనసాగించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ సందర్భంగా స్టూడెంట్? యునైటెడ్? నెట్?వర్క్? సంస్థ అధ్యక్షుడు బసవ కృష్ణమూర్తి ఆధ్వర్యంలో రూపుదిద్దుకున్న 25 వేల చదరపు అడుగుల త్రివర్ణ పతాకాన్ని వర్సిటీ ప్రాంగణంలో ప్రదర్శించారు. ఈ ర్యాలీ విశేషంగా ఆకట్టుకుంది.



# వీణవంక మినీ మేడారం జాతర స్వర్ణోత్సవ సంబరాలు

**- మంత్రి శ్రీధర్ బాబుకు ఆహ్వానం**



**వీణవంక, జనవరి 25 :** కరీంనగర్ జిల్లా, వీణవంక గ్రామంలో అత్యంత వైభవంగా జరిగే మినీ మేడారం శ్రీ సమ్మక్క-సారలమ్మ మహాజాతర ఈ ఏడాది చారిత్రాత్మక ఘట్టానికి చేరుకుంది. గత 50 ఏళ్లుగా నిరంతరాయంగా కొనసాగుతున్న ఈ జాతర, 2026వ సంవత్సరంతో స్వర్ణోత్సవ (50 ఏళ్లు) వసంతంలోకి అడుగుపెడుతోంది. పాడి రామకృష్ణా రెడ్డి మరియు పాడి ఉదయ్ నందన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రతి రెండేళ్లకోసారి అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ వేడుకలు ఈ నెల 28వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో, జాతర స్వర్ణోత్సవ వేడుకలకు రావాల్సిందిగా కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని, నిర్వాహకులు మర్యాదపూర్వకంగా కలిశారు. యుప్ టివి మరియు టురిటో వ్యవస్థాపకులు మరియు సీఈఓ పాడి ఉదయ్ నందన్ రెడ్డి మంత్రిని కలిసి, జాతర విశిష్టతను వివరించి 50వ ఏట అడుగుపెడుతున్న సందర్భంగా ప్రత్యేకంగా రూపొందించిన ఆహ్వాన పత్రికను అందజేశారు. రాష్ట్రవ్యాప్తంగా భక్తులు తరలివచ్చే ఈ ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొని అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని వారు ఈ సందర్భంగా మంత్రిని కోరారు.

# కులం నుండి బహిష్కరించినందుకు ఎనిమిది మందిపై కేసు నమోదు



**జమ్మికుంట, జనవరి 25 :** కుటుంబ కలహాల నేపథ్యంలో ఓ వ్యక్తిని కులం నుండి బహిష్కరించిన ఎనిమిది మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళ్తే, కేశవాపూర్ గ్రామానికి చెందిన బాణాల వెంకటేష్ (50) తల్లి కమలమ్మ ఏడాది క్రితం అనారోగ్యంతో మృతి చెందింది. అప్పట్లో ఆమె పదవ రోజు కార్యక్రమ ఖర్చుల విషయంలో వెంకటేష్?కు, అతని అక్క మనమ్మ భర్త కర్నే రాములు మరియు వారి నలుగురు కుమారులు (వెంకటేష్, రమేష్, భాస్కర్, శ్రీకాంత్) మధ్య గొడవ జరిగింది. అప్పటి నుండి ఇరు వర్గాల మధ్య మాటలు లేవు. కాగా, ఈ నెల 23న తన తల్లి ప్రథమ వర్ధంతి సందర్భంగా, బాణాల వెంకటేష్ తన మేనల్లుళ్లను పిలవలేదు. దీనిని మనసులో పెట్టుకున్న రాములు మరియు అతని కుమారులు వెంకటేష్ ఇంటికి వెళ్లి బూతులు తిడుతూ గొడవకు దిగారు. ఈ వివాదంపై కుల పంచాయతీకి రావాలని పెద్దమనుషులు కర్నే గోపాల్, కర్నే నరేందర్, బాణాల లక్ష్మణ్ ఒత్తిడి తెచ్చారు. అయితే తన తప్పు లేదని భావించిన బాణాల వెంకటేష్ పంచాయతీకి వెళ్లడానికి నిరాకరించారు. దీంతో ఆగ్రహించిన రాములు,అతని కుమారులు మరియు కుల పెద్దమనుషులు కలిసి వెంకటేష్‌ను కులం నుండి బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా, దీనికి సంబంధించిన వీడియోను తీసి సోషల్ మీడియా గ్రూపుల్లో ప్రచారం చేసి తన పరువుకు భంగం కలిగించారని బాధితుడు పోలీస్ స్టేషన్?లో ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు మొత్తం ఎనిమిది మందిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హుజురాబాద్ లో 'జనతా ఆర్థో అండ్ జనరల్ హాస్పిటల్' ప్రారంభం



**హుజురాబాద్, జనవరి 25 :** హుజురాబాద్ పట్టణ కేంద్రంలోని, సూపర్ బజార్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన 'జనతా ఆర్థో అండ్ జనరల్ హాస్పిటల్' ఆదివారం రోజున ఘనంగా ప్రారంభమైంది. ముక్కెర నవీన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వైద్యశాలను ప్రముఖ వైద్యులు డాక్టర్ జక్కం శివకుమార్ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీసీ జేఏసీ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ, హుజురాబాద్ ప్రజలకు అత్యాధునిక ఎముకల వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. వైద్య వృత్తిని దైవ కార్యంగా భావించి, డాక్టర్ శివకుమార్ రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని ఆయన కోరారు. ముఖ్యంగా ప్రమాదాలకు గురైన వారికి, ఎముకల వ్యాధులతో బాధపడే సామాన్య ప్రజలకు తక్కువ ఖర్చుతో మెరుగైన చికిత్స అందిస్తూ, పట్టణంలోనే ఉత్తమ వైద్యశాలగా జనతా హాస్పిటల్ పేరు గడించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో, బీసీ జేఏసీ అధ్యక్షులు సందేల వెంకన్న, ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల సాగర్, పల్లె ప్రశాంత్, నడిగొట్టి రమేష్, మామునూరి ప్రవీణ్, శ్రీకాంత్, తిరుపతి, నరేష్?తో పాటు పలువురు ప్రముఖులు, స్థానికులు పాల్గొన్నారు.

# సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను వేగవంతం చేయాలి

**- జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ అయాజ్**





**జమ్మికుంట, జనవరి 25 :** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అత్యంత వైభవంగా జరిగే శ్రీ సమ్మక్క-సారలమ్మ జాతర ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ శనివారం రోజున క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జాతర ప్రదేశాన్ని సందర్శించిన ఆయన, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, జాతర ప్రాంగణంలో జేసీబీలు, బ్లేడ్ వాహనాల సహాయంతో పిచ్చిమొక్కలను తొలగించి, స్థలాన్ని శుభ్రం చేయించామని తెలిపారు. మిగిలి ఉన్న అన్ని పనులను మరో రెండు రోజుల్లోగా పూర్తి చేసి, జాతరకు సర్వం సిద్ధం చేయాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పారిశుధ్యం విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని, వచ్చే భక్తులకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించడమే తమ ప్రాధాన్యతని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, మున్సిపల్ ఏఈ వికాస్, టీపీఓ శ్రీధర్, రాజ్?కుమార్, శానిటరీ ఇన్?స్పెక్టర్ మహేష్, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# జై భీం మహాసేవ మానవ హక్కుల పరిరక్షణ సంఘం అంజన్న ఆధ్వర్యంలో మీడియా సమావేశం



**కుత్బుల్లాపూర్, జనవరి 25 :** జై భీం మహాసేవ మానవ హక్కుల పరిరక్షణ సంఘం (జే ఎన్ పి ఎస్) జాతీయ వ్యవ స్థాపకులు. రాజ్యాంగం అంజన్న ఆధ్యార్యంలో జై భీం అంబేద్కర్ కమ్యూనిటి హాల్ బహదూర్ పల్లి లో జరిగిన విలేకరుల సమావేశములో సంఘ సభ్యులు అందరూ పాల్గొన్నారుఈ కార్యక్రమములో రాజ్యాంగం అంజన్న వారు మాట్లాడుతూ 26-01-2026 నాడున తల పెట్టిన భారత రాజ్యాంగ పాఠ్యంశ రథయాత్ర కార్యక్రమము కొన్ని అనివార్య కారణాల వల్ల వాయిదా వేయడం జరుగతున్నదని ఈ విషయాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ప్రజలకు తెలియ జేస్తన్నాను. అదే విధంగా అతిత్వరలో రాజ్యాంగ రథమాత్రా కార్యక్రమము తెలియజేస్తామని తెలుపుతున్నము.అలగే మేము ప్రభుత్వాని ఒకటే అడుగుతున్నాము 6 వ తరగతి నుండి 10వ తరగతి ఆ పైన ఉన్న చదువులలో కూడా భారత రాజ్యాంగం పాఠ్యాంశంగా చేర్చాలి అని గత ప్రభుత్వానికి ఇపుడున్న ప్రభుత్వానికి అనేక రకాలుగా తెలియ చేశాము కానీ భారత రాజ్యాంగాన్ని ఎందుకు అందించలేకపోతు న్నారు.మేము గత 6 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నాం. భారత రాజ్యాంగం పాఠ్యాంశంగా చేర్చనీ పక్షాన ఇకముందు జరిగే పోరాటాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి అని ముక్తా కంఠంగా తెలియజేస్తున్నాము.ఈ కార్యక్రమములో ఎ.ఏస్తేరు రాన్ని , వై ప్రభు ,అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దుడ్డు కిషన్రావు, దుడ్డు చందు బాలస్వామి యాదక్క బంద్ శ్రీనివాసులు పాల్గోని ప్రెస్ మీన్ జయప్రదం చేసారు.ఇట్లు జై భీం మహాసేవ మానవహక్కుల పరిరక్షణ సంఘం

# అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేస్తా..

**- కొత్తయశ్వడా స్వాగత తోరణం ఏర్పాటు చేస్తా..**
**- చల్ల హరిశంకర్**





**కరీంనగర్, జనవరి 25, :** కరీంనగర్ లోని 21 డివిజన్లో గల కొత్తయశ్వడలోని హనుమాన్, పోచమ్మ దేవాలయంలో బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ కార్పొరేటర్ అభ్యర్థి చల్ల హరిశంకర్ కు ఆలయ కమిటీ సభ్యులు స్వాగతం పలికి, తీర్థప్రసాదాలు అందచేశారు. అనంతరం చల్ల హరిశంకర్ మాట్లాడుతూ..ఈ వార్డును అభివృద్ధి చేయడం లో స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ గారి కృషి ఎంతో ఉందని ఇప్పుడు నా వంతుగా 21డివిజన్ కార్పొరేటర్ గా గెలిస్తే మరింతఅభివృద్ధి చేస్తానని ఆలయఅభివృద్ధికి,కొత్త యశ్వడా స్వాగత తోరణం ఏర్పాటు చేస్తానని చల్ల హరిశంకర్ అన్నారు. 21 డివిజన్ ప్రజలు ఆశీర్వదించి కార్పొరేటర్ గా అధిక మెజార్టీతో గెలిపిస్తే మేయర్ పీఠాన్ని కైవసం చేసుకుంటా మని అప్పుడు మరింత అభివృద్ధి చేసుకుందామని ఆయన అన్నారు. అనంతరం కొత్తయశ్వడలోని పలు కాలనీల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, డివిజన్ వాసులు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంచార్జి కలెక్టర్ కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు

**- జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ నుంచి స్వీకరణ**
**పలువురి శుభాకాంక్షలు**




**రాజన్న సిరిసిల్ల, జనవరి25,:** ఓటర్ల నమోదు ఓటరు అవగాహన కార్యక్రమాలు పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందజేశారు.గరిమ అగ్రవాల్ గతంలో సిద్దిపేట జిల్లా దుబ్బాక శాసనసభ నియోజకవర్గానికి ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఈ ఆర్ ఓ గా పనిచేసిన సమయంలో ఓటర్ల నమోదు ఓటరు అవగాహన కార్యక్రమాలు పారదర్శకమైన ఎన్నికల నిర్వహణలో విశేష కృషి చేసినందుకు ఈ అవార్డుకు ఎంపికయ్యారు.16వ జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా మై ఇండియా మై ఓట్ అనే థీమ్ తో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో ఆదివారం వేడుకలు నిర్వహించి ఉత్తమ సేవలు అందించిన జిల్లా కలెక్టర్లు ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ ఈఆర్ఓ లకు అవార్డులు అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సీఈఓ సుదర్శన్ రెడ్డి నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు అందుకున్నారు. ఉత్తమ సేవలు అందించి అవార్డు పొందిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు జిల్లా అధికారులు యంత్రాంగం శుభాకాంక్షలు తెలియజేశారు.

# మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి

**- అన్ని వార్డుల్లో అభ్యర్థుల ను నిలబెట్టండి**
**- గెలుపే లక్ష్యంగా పనిచేయాలి**
**- కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రజలకు వివరించాలి**
**- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి**




**భద్రాద్రి కొత్తగూడెం, జనవరి 25, :** త్వరలో జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కొత్తగూడెం కార్పొరేషన్ పై బిజెపి జెండా ఎగరాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తగూడెం క్లబ్లో మున్సిపల్ ఎన్నికల విజయ సంకల్ప సభ బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సభకు కిషన్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ పీఠం దక్కించుకోవడంతోపాటు ఇల్లెందు, అశ్వరావుపేటలో సైతం వార్డ్ మెంబర్లను మున్సిపల్ చైర్పర్సన్ లను గెల్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కొత్తగూడెంకు తొలిసారిగా జరుగుతున్న మున్సిపాలిటీ కార్పొరేషన్ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలన్నారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించాలని కోరారు. లబ్ధిదారులకు ఏ పథకాలు కేంద్ర నుంచి వచ్చాయి అనేది నిశితంగా పరిశీలించాలని అన్నారు. తెలంగాణ సాధించుకున్న తర్వాత పదేళ్ల కాలం టిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని దోచుకుందన్నారు. కొత్తగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల కాలంలో తన వంతు దోపిడీ చేస్తుందన్నారు. గడచిన 12 సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ కాంగ్రెస్ రెండు ప్రభుత్వాలు ప్రజల సంపదను లూటీ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం విధానాల వల్ల తెలంగాణ ఆగమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలు మార్పు కోరుకుంటు న్నారని వచ్చే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి బిజెపి అభ్యర్థులను గెలిపించాలని కిషన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.సంక్షోభంలో సింగరేణి.. సింగరేణి కాలరీస్ కంపెనీ సంక్షోభంలో పూర్తిగా కూరుకుపో యిందని దీనికి కారణం ప్రధానంగా బీఆర్ఎస్ కాంగ్రెస్ ప్రభుత్వాలేనని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.సింగరేణికి రావాల్సిన దాదాపుగా 51 వేల కోట్ల బకాయిలు గత ప్రభుత్వం ఈ ప్రభుత్వం ఒక పైసా కూడా చెల్లించలేదన్నారు బకాయిలు చెల్లించనందున సింగరేణి నష్టాల్లో నడుస్తుందన్నారు. సింగరేణికి వచ్చిన సొమ్మును ఆ రెండు పార్టీలు ఏటీఎం లాగా వాడుకుంటున్నాయని అసహనం వ్యక్తం చేశారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం 35 వేల కోట్ల రూపాయల అప్పు చేసి పోయిందన్నారు.సింగరేణిలో కొత్త మిషనరీ రక్షణకు సంబంధించిన ఎలాంటి చర్యలు చేపట్టలేదని కాంగ్రెస్ బీఆర్ఎస్ లను విమర్శించారు. సింగరేణి అభివృద్ధి కొరకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన రహదారిపై మీటింగ్ లా...!

**- అనుమతులేలా ఇస్తారు..?**



**కరీంనగర్, జనవరి 25, :** అల్గునూర్ రాజీవ్ రహదారి పై ఆదివారం కాంగ్రెస్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేయడం పై తిమ్మాపూర్ మండల బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి అభ్యంతరం వ్యక్తం చేసారు. అల్గునూర్ చౌరస్తా లో ప్రజలకు సంక్షేమ కోసం గానీ,రాజకీయ పార్టీ ల అవసరాలకోసం గానీ రాస్తా రోఖో లేదా ధర్నా చేసినట్లయి తే సుమారు కిలో మీటర్ వరకు ట్రాఫిక్ జాం జరుగు తుంది. ఈ ట్రాఫిక్ ను సరి చేయడానికి అరకొరగా ఉన్న పోలీసులకు చాలా ఇబ్బంది జరుగుతుంది. అందుకే పోలీసులు ఇటువంటి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వకుండా ఇబ్బందులు చేస్తారు. ఒకవేళ అనుమతి లేకుండా కార్యక్రమాలు చేస్తే కేసులు భాద్యులపై నమోదు చేయడం జరుగుతుంది.ఇదే నిబంధన కాంగ్రెస్ పార్టీ నాయకులకు వర్తించదా..? ఈనాటి సమావేశం నిర్వహించిన భాద్యులపై కేసులు నమోదు చేస్తారా అని ప్రశ్నించారు.కాంగ్రెస్ సమావేశానికి ఏమైనా అనుమతులున్నాయా అని పోలీస్ వారిని అడిగితే తెలియదని సమాధానం చెప్పినట్లు బీజేపీ అధ్యక్షులు తెలిపారు. త్వరలో జరగబోయే ఎన్నికల కోసం ట్రాఫిక్ జాం వల్ల ప్రజలకు ఇబ్బంది జరిగే ప్రాంతాలలో ఎటువంటి సభలకు, సమావేశాలకు అనుమతులు ఇవ్వరాదని మీడియా ద్వారా అధికార యంత్రాంగాన్ని కోరినట్లు తెలిపారు.ప్రజలకు ఇబ్బంది జరిగేలా నడిరోడ్లపై సభలుఏర్పాటు చేసే కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలిని ఖండిస్తున్నట్లు ప్రకటన లో పేర్కొన్నారు.

సోమవారం, జనవరి 26, 2026
హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# యూట్యూబ్ స్టార్ శ్రీలతకు ఉత్తమ కళాకారిణి అవార్డు

**-యూట్యూబ్ నుంచి అవార్డు వేదిక వరకు...**
**-జక్కిని శ్రీలత నేతకు ఘన సత్కారం**



(గోదావరిఖని) జనవరి 25 :కరీంనగర్ ఫిలిం భవన్ వేదికగా నిర్వహించిన నిర్మాతల మండలి ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమంలో గోదావరిఖనికి చెందిన యూట్యూబ్ నటి జక్కిని శ్రీలత నేత ప్రతిభకు అరుదైన గుర్తింపు లభించింది.ఆమెకు ఉత్తమ కళాకారిణి అవార్డు అందజేస్తూ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.నవ్వుల రారాజు ఆర్ఎస్ నంద సమక్షంలో, ప్రముఖ నటి రాధిక చేతుల మీదుగా శ్రీలత ఈ అవార్డును అందుకున్నారు. ప్రేక్షకులను నవ్విస్తూ, ఆకట్టుకుంటూ తనదైన నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న శ్రీలతకు ఈ పురస్కారం మరింత ఉత్సాహాన్ని నింపింది.ఈ సందర్భంగా పలువురు సినీ, సామాజిక రంగ ప్రముఖులు శ్రీలతను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ కళాకారిణి అవార్డు రావడం తన జీవితంలో మరపురాని క్షణమని, ఈ గౌరవం తనను ఇంకా మంచి పాత్రలు చేయడానికి ప్రేరణ ఇస్తుందని శ్రీలత భావోద్వేగంగా తెలిపారు.

# పెద్దంపేట గ్రామంలో ఘనంగా 16వ జాతీయ ఓటరు దినోత్సవం



(గోదావరిఖని) జనవరి 25 :ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఓటు హక్కు ప్రాముఖ్యతను ప్రజలకు చాటి చెప్పే ఉద్దేశంతో 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దంపేట గ్రామంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఎల్ఓ సూపర్వైజర్ మర్రి శంకర స్వామి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ప్రతి అర్హత కలిగిన పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.కార్యక్రమంలో బిఎల్వోలు కోమల, మిన్ని, హేమలత, కవిత, వనజ, పద్మావతి, లక్ష్మి, కేత, ఫీల్డ్ అసిస్టెంట్ రాజయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్న వారికి సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమం విజయవంతంగా ముగియడంతో గ్రామ ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు.

# సామాజిక సేవలో ఆదర్శ దంపతులు

**-దేవి స్రవంతి- లక్ష్మీ నరసయ్యలకు మధర్ థెరిస్సా స్ఫూర్తి సేవా పురస్కారం**



(గోదావరిఖని) జనవరి 25 :సమాజ హితమే లక్ష్యంగా నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, రాజకీయ--సామాజిక రంగాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిన కన్నాల మాజీ ఎంపీటీసీ దేవి స్రవంతి లక్ష్మీ--నరసయ్య దంపతులకు ప్రతిష్ఠాత్మక "మధర్ థెరిస్సా స్ఫూర్తి సేవా పురస్కారం" ప్రకటించారు వసుంధర విజ్ఞాన వికాస మండలి అనుబంధ సంస్థ అయిన వైద్యుల గ్లోబల్ ఫౌండేషన్ ఈ పురస్కారాన్ని ప్రకటిస్తూ, వారి సేవా దృక్పథం, నిస్వార్థ త్యాగం, ప్రజల పట్ల ఉన్న అంకిత భావం అందరికీ ఆదర్శమని ప్రశంసించింది.ఈ పురస్కారాన్ని త్వరలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో నిర్వహించనున్న ఘన కార్యక్రమంలో అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా వివిధ రంగాల ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అభిమానులు దేవి స్రవంతి లక్ష్మీ--నరసయ్య దంపతులకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# అతివేగం ప్రాణాంతకం

**- హుజురాబాద్ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు**
**- హుజురాబాద్ లో డ్రైవర్లకు రహదారి భద్రతపై అవగాహన**



హుజురాబాద్, జనవరి 25 : జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా, హుజురాబాద్ పట్టణంలో క్యాబ్, ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు మాట్లాడుతూ, రహదారి నిబంధనలు పాటించడమే క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోవడానికి ఏకైక మార్గమని స్పష్టం చేశారు. అతివేగం వల్లనే అత్యధిక శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకుని డ్రైవర్లు సంయమనంతో వ్యవహరించాలని ఆయన సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపడం నేరమని, వాహనం నడిపేటప్పుడు పక్కవారితో మాట్లాడటం లేదా సెల్?ఫోన్ ఉపయోగించడం వంటి పనులు ప్రాణాపాయానికి దారితీస్తాయని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల డ్రైవర్లే కాకుండా ఎదుటివారు కూడా బలి అవుతున్నారని అధికారి ఆవేదన వ్యక్తం చేశారు. వాహనదారులు రాత్రి సమయాల్లో ప్రయాణించేటప్పుడు తప్పనిసరిగా డిప్పర్ వాడాలని, మలుపుల వద్ద సరైన హ్యాండ్ సిగ్నల్స్ ఇవ్వాలని సూచించారు. అలాగే, ఆటోలు మరియు క్యాబ్?లలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోకూడదని, వాహనానికి సంబంధించిన ఇన్సూరెన్స్, టాక్స్, పొల్యూషన్ సర్టిఫికేట్లు సక్రమంగా ఉండాలని ఆదేశించారు. "మీరు క్షేమంగా ఇంటికి వస్తారని మీ కుటుంబ సభ్యులు వెయ్యి కళ్లతో ఎదురుచూస్తుంటారని, ప్రమాదం జరిగితే ఆ కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని" డ్రైవర్లను ఉద్దేశించి ఆయన భావోద్వేగంగా మాట్లాడారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో, ట్రాన్స్?పోర్ట్ కానిస్టేబుల్ నాగరాజు, హోంగార్డ్ బుర్ర సురేష్?తో పాటు పలువురు డ్రైవర్లు పాల్గొన్నారు.

# సింగరేణి ఆర్జీ--3 ఏరియాలో అక్రమ ఓబి రవాణా

**-ప్రజా భద్రతకు తీవ్ర ముప్పు**



(గోదావరిఖని) జనవరి 25 :సింగరేణి కోలియరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సి సి ఎల్) పరిధిలోని ఆర్జీ--3 ఏరియాలో ఓసిపి--1 నుంచి ఏఎల్పి రోడ్డు మీదుగా పన్నూరు సెంటర్ వరకు ఓబి (ఓవర్ బుర్డెనోవర్) మట్టిని అక్రమంగా, అధిక లోడుతో భారీ వాహనాల్లో రవాణా చేస్తున్నారని సింగరేణి కార్మికులు మరియు స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ రహదారిపై 24 గంటల పాటు నియంత్రణ లేకుండా భారీ వాహనాలు తిరుగుతుండటంతో రోడ్డు పూర్తిగా ధ్వంసమవుతోంది. ప్రజాధనానికి లక్షల రూపాయల నష్టం జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.ప్రధాన సమస్యలు:అధిక లోడుతో వాహనాల రాకపోకల వల్ల ప్రమాదాల ముప్పు తీవ్రంగా పెరగడం రహదారిపై వాటర్ స్ప్రింక్లింగ్ చేయకపోవడం వల్ల తీవ్రమైన దుమ్ము దుమ్ము షాపులు, నివాస గృహాల్లోకి చేరి ప్రజల ఆరోగ్యానికి ముప్పు డ్యూటీ సమయాల్లో కార్మికులు రహదారి దాటడానికే భయపడాల్సిన పరిస్థితి ప్రమాదం జరిగితే ప్రాణనష్టం తప్పదన్న పరిస్థితి కనిపిస్తున్నా నిర్లక్ష్యం కొనసాగడం ఈ పరిస్థితి వల్ల సింగరేణి కార్మికులతో పాటు జిఎం కార్యాలయ సిబ్బంది కూడా తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ప్రజా భద్రత బాధ్యత ఉన్నా ఆర్జీ--3 ఏరియా జనరల్ మేనేజర్, ఏఎల్పి జనరల్ మేనేజర్, అలాగే అధిక లోడుతో వాహనాలు తిరుగుతున్నా చర్యలు తీసుకోని ఆర్టీవో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. డిమాండ్లు: ఓబి రవాణాను చట్టప్రకారం మాత్రమే నిర్వహించాలి అధిక లోడుతో వాహనాల రవాణాను వెంటనే నిలిపివేయాలి రహదారిపై నిత్యం వాటర్ స్ప్రింక్లింగ్ చేయాలి డ్యూటీ సమయాల్లో భారీ వాహనాల రాకపోకలను నియంత్రించాలి ప్రమాదాలు జరగకుండా తక్షణ భద్రతా చర్యలు తీసుకోవాలి ఈ అంశంపై స్పందన లేకపోతే సింగరేణి సీ డ ఎండీ, డైరెక్టర్ (పర్సనల్), విజిలెన్స్ విభాగానికి అధికారిక ఫిర్యాదు చేస్తామని కార్మికులు, స్థానిక ప్రజలు హెచ్చరిస్తున్నారు.ఇది వ్యక్తిగత ఆరోపణలు కాదు.ప్రజల ప్రాణాలు, ఆరోగ్యం, ప్రజాధనం రక్షణ కోసమే ఈ ఉద్యమం. సమస్య పరిష్కారం కాకపోతే ఈ విషయాన్ని కేంద్ర బొగ్గు గని శాఖ మంత్రి గౌరవనీయులు శ్రీ జి. కిషన్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రకటించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీలు, పురం బీజేపీ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, దొంతుల సురేష్, గుండ శంకరయ్య, బీఎంఎస్ నాయకుడు ఎండి జానీ తదితరులు పాల్గొన్నారు.

# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో..

**- ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మెంబర్లకు ఘన సన్మానం**



గోదావరిఖని, జనవరి 25, :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్థాయిలో నియమించే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులకు ఘన సన్మానం జరిగింది. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్వాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో.. ఆదివారం గోదావరిఖని పట్టణంలోని తెలంగాణ అంబేద్కర్ ట్రస్ట్ భవన్లో, ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైసా రాజేష్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం జరిగింది, పెద్దపెల్లి జిల్లా కు నూతనంగా ఎన్నికైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు కవ్వంపల్లి సతీష్, దావు రమేష్ ఇరుగురాల భాగ్యలక్ష్మి, జాడి ప్రభాకర్,, లకు ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కురుమ పల్లి మాజీ సర్పంచ్, మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, పూలమాల వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు, స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు,మామిడిపల్లి బాపయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు మైసరాజేష్ మాట్లాడారు, పెద్దపల్లి జిల్లాలో ఎస్సీ ఎస్టీ అనగారిన వర్గాల దళిత వర్గాల వారు అనేక సమస్యలతో సతమతమవు తున్నారని అన్నారు. దళితు లపై దాడులు జరిగిన పోలీసు అధికారులు ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకునే పరిస్థితిలో లేదన్నారు, జిల్లాలో దళిత ఆదివాసి వర్గాలపై జరుగుతున్న దాడులు, కుల వివక్ష అణచివేతపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మోనిరింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారు ప్రత్యేక చెరువు చూపి దళిత వర్గాలకు బాధితు లకు అండగా ఉండాలన్నారు. విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. దళిత అన్నగారిన ఆదివాసి వర్గాలకు డివిఎంసి మెంబర్లు అండగా ఉండాలన్నారు. దళితులకు ఎల్లవేళలా అండగా ఉంటామని కవ్వంపల్లి సతీష్ అన్నారు. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న డివిఎంసి సభ్యులు కవ్వంపల్లి సతీష్ మాట్లాడారు, దళిత అనగారిన వర్గాల సమస్యలను బాధలను అనుదినం దగ్గరుండి చూసిన వాళ్లుగా వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అండగా ఉంటామన్నారు, దళితులు అనగారిన ఆదివాసీలు ఎదుర్కొంటున్న పలు కుల వివక్ష, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు, తదితర సమస్యల విషయంలో జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామన్నారు, తన నియామకం కోసం కృషిచేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు ఆల్ ఇండియా అంబేద్కర్ యువ జన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మైస రాజేష్ అధ్యక్షతన జరిగిన, ఈ సన్మాన కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడి పల్లిబాపయ్య,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇరుగురాల కిష్టయ్య జిల్లా కో కన్వీనర్లు, ఆకునూరి బాల అంకుష్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు కొంకటి లింగమూర్తి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా కోకన్వీనర్లు, పెగడపల్లి నారాయణ, పోగుల రంగయ్య, అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ వైస్ చైర్మన్ శనిగరపు రామస్వామి మాజీ కార్పొరేటర్ కలవల సంజీవ్,ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు జనగామ రాజనర్సు, బూడిద సమ్మయ్య,మేకల సురేష్, యాసర్ల చిరంజీవి, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం, సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు, బత్తుల శంకర్ పానుగంటి రాజలింగం, ఉదయ్, మహంకాళి శంకర్ దయాల్ శర్మ,కల్వల మహేందర్,శనిగరం పోచం గాలి పెల్లి రాజేష్, జిలకం రామస్వామి బోసెల్లి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో ప్రధాని 'మన్ కీ బాత్' ప్రసంగం

**- ఆసక్తిగా వీక్షించిన స్థానిక యువత**





జమ్మికుంట, జనవరి 25 :జమ్మికుంట పట్టణంలోని, 24వ వార్డులో భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రసంగించిన 130వ 'మన్? కీ బాత్' కార్యక్రమాన్ని స్థానిక ప్రజలు, యువతతో కలిసి వీక్షించారు. బిజెపి ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి రాజేష్ ఠాకూర్ నివాసంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దేశాభివృద్ధిలో యువత పాత్రను కొనియాడుతూ, వారికి పెద్దపీట వేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న అంశాలను వారు ఆసక్తిగా విన్నారు. దేశ పురోగతికి యువత నూతన ఆలోచనలతో ముందుకు రావాలని ప్రధాని ఇచ్చిన పిలుపును రాజేష్ ఠాకూర్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుధా వేణుమాధవ్, చంద్రగిరి శ్రీనివాస్, రాకేష్ ఠాకూర్, తాళ్లపల్లి ప్రభాకర్, కైలాష్ కోటి రాహుల్, టి. సంపత్, ఎండి షబ్బీర్, కార్తికేయ సామ్రాట్, యశ్వంత్, తాళ్లపల్లి హరీష్ మరియు వార్డుకు చెందిన పలువురు యువకులు, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# ఓటు హక్కు దేశ భవిష్యత్తుకు మార్గదర్శకం

**- టేకుర్తి సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్**



ఇల్లందకుంట, జనవరి 25 : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, టేకుర్తి గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. ఆదివారం రోజున స్థానిక అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన "మై ఇండియా -- మై ఓట్" అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో పౌరుల పాత్ర కీలకమని, ప్రతి ఓటరు తన ఓటు హక్కును నమోదు చేసుకోవడంతో పాటు ఎన్నికల సమయంలో తప్పనిసరిగా ఓటు వేయడం ప్రాథమిక ధర్మమని పేర్కొన్నారు. ముఖ్యంగా యువత ఓటు ప్రాముఖ్యతను గుర్తించి చైతన్యవంతులు కావాలని ఆయన ఆకాంక్షించారు. "నా ఓటు – నా దేశ భవిష్యత్తు" అనే నినాదంతో ప్రతి కుటుంబం ఓటు విలువను తెలుసుకోవాలని,తద్వారా బలమైన భారతదేశాన్ని నిర్మించవచ్చని అభిప్రాయపడ్డారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గ్రామస్థాయిలో ఇటువంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని ఆయన కొనియాడారు. ఓటు అవగాహనలో టేకుర్తి గ్రామాన్ని జిల్లాలోనే ఆదర్శంగా నిలుపుతామని ఈ సందర్భంగా సర్పంచ్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, సహాయ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇల్లందకుంట మండల డీటీఎఫ్ నూతన కమిటీ ఎన్నిక





ఇల్లందకుంట, జనవరి 25 :ఇల్లందకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఆదివారం రోజున డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) ఇల్లందకుంట మండల కార్యవర్గ ఎన్నికలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ ఎన్నికల్లో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా ఏబూసి శ్రీనివాస్ వ్యవహరించగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం. సదానందం, జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి పరిశీలకులుగా వ్యవహరించి నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతన అధ్యక్షులుగా ఎస్. సంపత్, ప్రధాన కార్యదర్శిగా సిహెచ్. వేణు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా జి. ప్రకాష్, టి. సంతోష్, డి. ఉమాదేవి, ఆర్. రాజిరెడ్డి; కార్యదర్శులుగా కె. అనిల్, సిహెచ్. రామకృష్ణ, టి. రమాదేవి, వి. శ్రీనివాస్ బాధ్యతలు చేపట్టారు. జిల్లా కౌన్సిలర్లుగా ఏ. శ్రీనివాస్, ఎం సమ్మిరెడ్డి, టి. శ్రీధర్, వి. శాంతమ్మ, బి. రమాదేవి ఎన్నికవగా, ఆడిట్ కమిటీ కన్వీనర్?గా డి. ఆనందం, సభ్యులుగా ఎస్. నికిత, ఏ. అపర్ణలు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పీఆర్సీ నివేదికను తెప్పించుకుని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీ మేరకు సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. అనంతరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సంపత్, వేణు మాట్లాడుతూ, ఉపాధ్యాయులకు పెండింగ్?లో ఉన్న ఐదు డీఏలు, పీఆర్సీ, జీపీఎఫ్ బకాయిలతో పాటు పెన్షనర్లకు రావాల్సిన బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కార్యదర్శి ఏ. శ్రీనివాస్, సీనియర్ నాయకులు మందారపు సదానందం తదితరులు పాల్గొన్నారు.

# అవినీతికి అడ్డుకట్ట పడుతుందనే 'విబిజి రాంజీ'

**- చట్టంపై కాంగ్రెస్ అక్కసు: బీజేపీ కిసాన్ మొర్చా రాష్ట్ర అధ్యక్షులు బస్వా లక్ష్మీనరసయ్య**





**సిరిసిల్ల, జనవరి 25, :**"నూతన వి బి జి రాంజీ చట్టంతో కాంగ్రెస్ పాలకుల కమీషన్ల దందాకు కేంద్రం చెక్ పెట్టిందని, అందుకే విబిజి రాంజీ చట్టంపై ఆ పార్టీ నేతలు విషం గక్కుతున్నారు" అని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు బసవపురం లక్ష్మీనరసయ్య నిప్పులు చెరిగారు. సిరిసిల్లలో బీజేపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో నూతన చట్టం పైనిర్వహించిన కార్యశాల కు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన కాంగ్రెస్ వైఖరిని ఎండగట్టారు. డిజిటల్ హాజరు, జియో ట్యాగింగ్?తో కూలీల సొమ్ము నేరుగా వారి ఖాతాల్లోకే చేరుతోందని మధ్యలో నొక్కేయడానికి వీల్లేకపోవడంతోనే కాంగ్రెస్ ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తూ 'దివాలాకోరు' రాజకీయాలు చేస్తోందని, పనిదినాలను 125 రోజులకు పెంచడమే కాకుండా, పని కల్పించలేక పోతే నష్టపరిహారం చెల్లించాలనే నిబంధన కూలీలకు వరప్రదయనిగా ఉన్నదని ఆయన పేర్కొన్నారు. 80శాతం అదనపు బడ్జెట్?తో గ్రామాల రూపురేఖలు మార్చేందు కు మోదీ ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని గ్రామాల్లో గిడ్డంగు లు, రోడ్లు, ఆసుపత్రుల నిర్మాణంతో గ్రామాలు వికసించడం కాంగ్రెస్?కు ఇష్టం లేదా? అని ఆయన ప్రశ్నించారు. రఫేల్ నుంచి రామమందిరం వరకు దేశానికి ఏ మంచి జరిగినా అడ్డుకోవ డమే అజెండాగా పెట్టుకున్న ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, నేడు ప్రజల దృష్టిలో 'యాంటీ నేషనల్ కాంగ్రెస్' గా ముద్ర పడిందని ధ్వజమెత్తారు. వ్యవసాయ పని దినాల్లో 60 రోజుల పాటు పనులకు విరామం కల్పించడం తో అటు కూలీలకు అదనంగా వ్యవసాయ పనులు చేసుకునే అవకాశం కలగడం తో పాటు రైతులకు కూలీల లభ్యత పెరుగుతుందని ఆయన వివరించారు. పని ప్రదేశాల్లోనే 'విబిజి రాంజీ' చట్టం గొప్పతనాన్ని కూలీలకు వివరించి, కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని, మండల జిల్లా కేంద్రాల్లో వివిధ వర్గాల ప్రజలతో సభలు సమావేశాలు నిర్వహించాలని ఆయన కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ లింగంపల్లి శంకర్, మట్ట వెంకటేశ్వర రెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడి పల్లి గోపాల్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ జిల్లా ఉపాధ్యక్షురాలు, లక్ష్మి అన్నాడి జలపతి రెడ్డి బిజెపి మండల అధ్యక్షులు మరియు కిసాన్ మోర్చా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టెడ్ టాక్ స్పీచ్ పోటీల్లో మగ్గిడి విద్యార్థిని ప్రతిభ

**రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి సాధించిన చైత్ర**






**ధర్మపురి,జనవరి 25:** మండలంలోని మగ్గిడి ఆదర్శ పాఠశాల విద్యార్థిని హైదరా బాద్?లోని అనురాగ్ యూని వర్సిటీ వేదికగా నిర్వహించిన రాష్ట్రస్థాయి టెడ్ టాక్ స్పీచ్ పోటీల్లో మగ్గిడి మోడల్ స్కూల్?కు చెందిన పదవ తరగతి విద్యార్థిని చైత్ర అద్భుత ప్రతిభ కనబర్చి ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకు న్నారు.?రూ.నిర్వాహకులు రూ. 10,000 నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాన్ని అందజే శారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు హాజరైన ఈ పోటీలో చైత్ర విజేతగా నిలవడం విశేషం.గ్రామీణ ప్రాంత విద్యార్థులు రాష్ట్రస్థాయిలో రాణించడం పట్ల పాఠశాల ప్రి న్సిపాల్ పద్మ, వైస్ ప్రిన్సిపాల్ మహేష్,అధ్యాపక బృందం,?గ్రామీణ ప్రాంత విద్యా ర్థులు రాష్ట్రస్థాయిలో రాణించడం పట్ల స్థానికులు,తోటి విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా....

**ధర్మపురిని ఆధ్యాత్మిక హబ్‌గా తీర్చిదిద్దుతాం**
**రూ. 2.54 కోట్లతో అభివృద్ధి పనులకు**
**మంత్రి లక్ష్మణ్ కుమార్ శంకుస్థాపన**





**ధర్మపురి, జనవరి 25 :**నన్ను ఒక సోదరుడిగా ఆశీర్వ దించి అసెంబ్లీకి పంపిన ధర్మపురి ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయనని,నియో జకవర్గంలో అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తా అని రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్? కుమార్? అన్నారు.ఆదివారం ధర్మపురి మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో రూ. 2.54 కోట్ల వ్యయంతో చేపట్టను న్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపనలు చేశారు.?ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ ?సంక్షేమం,అభి వృద్దే లక్ష్యం గా ?పట్టణ అభివృద్ధి కోసం సీఎస్?ఆర్? నిధులు రూ. 50 లక్షలు, ఎస్డిఎఫ్ నిధుల నుంచి రూ. 2.04 కోట్లు వెచ్చిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గెలిచినా ఓడినా నేను ప్రజల మధ్యే ఉంటాను. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన నైట్ కాలేజీని తిరిగి ప్రారంభిం చాం.ధర్మపురిని రెవెన్యూ డివిజన్?గా మార్చడమే కాకుండా,త్వరలోనే బస్సు డిపోను కూడా ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు.2027లో రానున్న గోదావరి పుష్కరాల కోసం ఆరు నెలల ముందే పనులు పూర్తయ్యేలా ప్రణాళి కలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి వెల్లడిం చారు. ధర్మపురిని ఒక అందమైన ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దడానికి స్థానిక ప్రజలు, మేధావుల సలహాలు తీసుకుంటామని పేర్కొన్నారు.షాదీ ఖానా,ఎస్సీ కమ్యూనిటీ హాల్, ఆర్య వైశ్య భవనం, పద్మశాలి, మున్నూరు కాపు, బ్రాహ్మణ కర్మ భవనం సహా పలు కుల సంఘాల భవనాలకు భూమి పూజ చేశారు.పోచమ్మ, పెద్దమ్మ ఆలయాల నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు.రిటైర్డ్ ఉద్యోగుల పెన్షన్ భవనం కోసం రూ. 5 లక్షలు మంజూరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. చింతామ ణి చెరువు కట్టపై నూతనంగా ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్?ను, హైమాస్ట్ స్ట్రీట్ లైటింగ్?ను మంత్రి ప్రారంభించారు.?ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ నాయకులు సంఘనబట్ల. దినేష్, వేముల.రాజేష్ ,ఎఎంసి వైస్ ఛైర్మన్ సంగ. నరసింహులు, చిలుముల లక్ష్మణ్, ఇందారపు రామన్న,మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి.సత్తెమ్మ, సంగనభట్ల.సంతోషి,వేముల నాగలక్ష్మి,జక్కు పద్మ,గరిగే. అరుణ, ఓజ్జాల.సౌజన్య అయ్యోరి వేణు,ఎండి షబ్బీర్,ఎస్డి యూనిస్,సయ్యద్ అలీమ్, ఎండి. రఫియోద్దీన్,సొల్లు. భీమయ్య, సింహారాజు.ప్రసాద్, జె.సుముఖ్, చిపిరిశెట్టి.రాజేష్ ,ఆ శాఖల అధికారులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**ర్యాలీగా తరలివచ్చిన విద్యార్థులు**




**ధర్మపురి,జనవరి 25 :**ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంత మైన ఆయుధమని, దేశ భవిష్య త్తును నిర్ణయించే బాధ్యత ఓటర్ల పైనే ఉందని ధర్మపురి తహశీల్దార్ ఎరుకొండ శ్రీనివాస్ అన్నారు. ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో భారీ అవగా హన కార్యక్రమాలను నిర్వహిం చారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయం నుండి కమలాపూర్ చౌరస్తా వరకు విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, ఓటు ప్రాముఖ్యతపై నినాదాలు చేశారు.?ఓటు హక్కు వినియోగంపై ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. అర్హులైన విద్యార్థు లందరూ ఓటరు జాబితాలో చేరేలా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ఓటరు చైతన్య కార్యక్రమాల్లో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో బూత్ లెవల్ అధికా రులు వినూత్నం గా ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఓటు వేయండి - దేశాన్ని కాపాడండి అనే సందేశాలతో కూడిన ముగ్గులు ప్రజలను ఆకట్టుకు న్నాయి.?ఈ కార్యక్రమంలో నాయబ్ తహశీల్దార్ తిరుపతి, మండల గిర్దావర్ భాస్కర్ రావు, సీనియర్ అసిస్టెంట్ అనిల్, కార్యాలయ సిబ్బందితో, గ్రామ పాలనా అధికారులు,బి.ఎల్.ఓలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య సంఘం ఆలేరు మండల అధ్యక్షులుగా నాగా బండి మధు సూదన్





**యాదాద్రి భువనగిరి,జనవరి, 25:** యాదాద్రి భువనగిరి జిల్లా నియోజకవర్గం కేంద్రమైన ఆలేరు పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం భవనం లో ఆదివారం ఆలేరు మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో జిల్లా అధ్యక్షులు మల్లిగారి శ్రీనివాస్, చేతుల మీదుగా మండల అధ్యక్షుడు నాగమండి మధుసూదన్, ప్రమాణ స్వీకారం చేయడం జరిగినది ప్రధాన కార్యదర్శి ఐత వెంకటేష్,కోశాధికారి కస్తూరి వెంకటేష్, ఉపాధ్యక్షులుగా జిల్లా శ్రీనివాసులు,సముద్రాల శ్రీనివాస్ ఆయిల్ మిల్, సహాయ కార్యదర్శిగా నీలం రామన్న, ప్రమాణ స్వీకారం చేయడం జరిగినది. సలహాదారులు,కార్యవర్గ సభ్యులు,ఆర్యవైశ్య సంఘం ఆలేరు పట్టణ అధ్యక్షులు ఐడియా శ్రీనివాస్ పడకంటి సందీప్, సరబ్ సంతోష్ కుమార్,ఆలేరు పట్టణ ఏడవ వార్డ్ లో బిజెపి పార్టీ తరపున కౌన్సిలర్ గా నిలబడుతున్న సముద్రాల కల్పన, ఆర్యవైశ్య సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా సహాయకార్యదర్శి, ఆలేరు పట్టణ కార్యదర్శి మంచన మల్లేశం,సభ్యులు, తదితరులు సమావేశంలో పాల్గొనడం జరిగినది.

# క్రీడలతో శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**




**కుత్బుల్లాపూర్, జనవరి 25 :** దుండిగల్ సర్కిల్ లో నిర్వహించిన ప్రీమియర్ లీగ్ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై లీగ్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందించాలని, కాబట్టి ప్రతి ఒక్కరూ క్రీడల పట్ల ఆసక్తి చూపి దృఢంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శంభీపూర్ కృష్ణ, జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, మేడ్చల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రవి యాదవ్, జక్కుల కృష్ణ యాదవ్, నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ రెడ్డి, జక్కుల శ్రీనివాస్ యాదవ్, కొల్తూరు మల్లేష్, పాక్స్ ఎక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, నాయకులు కమ్మరి వీరేష్, నర్సింగ్ గౌడ్, ధారా మహేష్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కార్పొరేటర్ జివి రమణ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు



**కరీంనగర్, జనవరి 25,** కరీంనగర్ పట్టణం అశోక్ నగర్ మాజీ కార్పొరేటర్ గొట్టే ముక్కుల ఉమారాణి వెంకటరమణ ఆధ్వర్యంలో ఆదివారం రోజున క్రికెట్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. డివిజన్లోని యువత క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో ఇట్టి క్రికెట్ పోటీలు నిర్వహించినట్టు ఉమారాణి వెంకటరమణ తెలిపారు. క్రీడల్లో గెలుపొందిన జట్టులను ప్రోత్సహించడానికి బహుమతులను కూడా అందజేయనున్నట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు.

# బీర్పూర్ జాతరకు మంత్రి అడ్లూరి కి ఆహ్వానం



**ధర్మపురి జనవరి25** బీర్పూర్ మండల కేంద్రం లో నిర్వహించే శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలకు రావాల్సిందిగా శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ కమిటీ ఆదివారం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ కు మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆహ్వాన పత్రికను అందజేశారు. జనవరి 28వ తేదీ నుండి ఫిబ్రవరి 8వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# స్వామివారికి ప్రత్యేక పూజలు






**వేములవాడ, జనవరి 25,** వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రోజున నూతనంగా కన్ఫామ్ ఐఏఎస్ అధికారిగా నియామకమైన శ్యామ్ ప్రసాద్ లాల్ కుటుంబ సమేతంగా మరియు తెలంగాణ రాష్ట్ర హస్తకళ ల కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భం గా స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు శాస్త్రోక్తంగా ఆశీర్వచనం అందజేశారు. అనంతరం ఆలయ కార్యనిర్వ హణాధికారి శ్రీమతి ఎల్. రమాదేవి స్వామివారి శేష వస్త్రం కప్పి, లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

# సమ్మక్క-- సారలమ్మ జాతర ప్రభావంతో భీమేశ్వరాలయంలో భారీ భక్తుల రద్దీ

**- 96,051 మంది దర్శనం**





**వేములవాడ, జనవరి 25, :**వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం రోజున భారీగా భక్తుల రద్దీ నెలకొంది. సమ్మక్క--సారలమ్మ జాతర సమీపిస్తున్న నేపథ్యంలో, వేములవాడ వచ్చి స్వామివారిని దర్శించు కోవడం ఆనవాయితీగా కొనసాగుతుండటంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ఈ సందర్భంగా ఆదివారం రోజున స్వామివారిని మొత్తం 96,051 మంది భక్తులు దర్శించుకోగా, భక్తులు 8,259 కోడె మొక్కులు సమర్పించా రు. అదేవిధంగా స్వామివారిని దర్శించుకుని భక్తులు వివిధ మొక్కులు చెల్లించుకున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వాహణ అధికారి శ్రీమతి రమాదేవి స్వయంగా పర్యవేక్షించారు. దర్శనాలు సజావుగా సాగేందుకు ఆలయ ఉద్యోగులకు పలు సూచనలు జారీ చేసి, భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించారు.

## ఓటు హక్కు ప్రాముఖ్యతను వివరించిన తహసిల్దార్ సంధ్యారాణి



**జనవరి 25 నిర్మల్ జిల్లా ప్రతినిధి//:** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలో జాతీయ ఓటరు దినోత్సవ సందర్భంగా ఆదివారం నాడు అడెల్లి పోచమ్మ కమాన్ వద్ద ఓటు హక్కు ప్రాముఖ్యతను ఓటు యొక్క విలువను యువతకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరలు నిండిన ప్రతి పౌరుడు ఓటు హక్కును నమోదు చేసుకోవాలని, ఓటు హక్కు ఎంత విలువైనదో ప్రతి పౌరుడు బాధ్యతగా ఓటు వినియోగించుకోవాల్సిన అవసరాన్ని విస్తృతంగా ఎమ్మార్వో సంధ్యారాణి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కునేరు భూమన్న రెవెన్యూ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది యువత గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా వివేకానంద హై స్కూల్ లో నమూనా ఎన్నికలు



**జనవరి 25 నిర్మల్ జిల్లా ప్రతినిధి//** నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని వివేకానంద హై స్కూల్ ఓటర్ల దినోత్సవం సందర్భంగా నమూనా ఎన్నికలు జరిపారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులు తమ ఓటుని వేసి పాఠశాల లీడర్ ను ఎన్నుకున్నారు. ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని,అలాగే ఓటు హక్కు పై ఆవశ్యకతను గురించి వివరించే పాటలు , నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సముద్రాల గీత , ప్రిన్సిపాల్ విమల మరియు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## 'నా ఓటు, నా దేశం' ఇతివృత్తంతో ఓటర్ దినోత్సవం




**జైపూర్,** :జైపూర్ మండల కేంద్రంలో 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం సోషల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థులతో కలిసి మండల అధికారులు 'నా దేశం, నా ఓటు'అనే ఇతివృత్తం తో నిర్వహించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు విలువను ప్రజలకు చాటి చెప్పుతూ... స్థానిక గ్రామంలో ర్యాలీ నిర్వహించి, బస్టాండ్ సమీపాన మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన తహసీల్దార్ వనజ రెడ్డి నా ఓటు నా బాధ్యత అనే సందేశాన్ని వివరించారు.ఓటరు పాత్ర పై అవగాహన కల్పించారు. ప్రతి పౌరుడు వేసే ఓటు దేశ భవిష్యత్తును నిర్ణయించే శక్తివంతమైన ఆయుధం అన్నారు.

## గణంగా పోచమ్మ బోనాలు నిర్వహించిన- గ్రామ సర్పంచ్ మేడారం వీర్ పాల్





**పెద్దపల్లి జిల్లా జనవరి 25 :** పెద్దపల్లి పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతర, పురస్కరించుకొని ముందస్తుగా గ్రామంలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ మేడారం వీర్ పాల్ మాట్లాడుతూ ప్రతి ఏటా ప్రత్యేక సాంప్రదాయంగా కొలిచే అటువంటి శ్రీ సమ్మక్క- సారలమ్మ జాతరకు ముందుగా గ్రామం నుండి పోచమ్మ బోనాలు ఎత్తుకొని గ్రామ పోచమ్మకు బోనాలు సమర్పించుకొని గ్రామంలోని కుటుంబ సభ్యులు అందరిని కూడా ఆ పోచమ్మ తల్లి, సమ్మక్క-సారలమ్మ తల్లి చల్లగా చూడాలని ఆ పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడారం వీర్ పాల్-అనూష దంపతులు,ఉప సర్పంచ్ అరిగే రవి దంపతులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బాసరలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



**జనవరి 25 ( బాసర ప్రతినిధి )** :నిర్మల్ జిల్లా బాసర మండల కేంద్రంలో ఆదివారం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ప్రధానోపాధ్యాయులు మండల తాసిల్దార్ పవన్ చంద్ర. బాసర సర్పంచ్ తీగల వెంకటేష్ గౌడ్ అధికారులతో కలిసి 16వ అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీని విద్యార్థులతో పాఠశాల నుండి బాసర గ్రామంలో విధుల గుండా విద్యార్థుల చేత ఓటు హక్కు నమోదు పై ర్యాలీ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో,తహసీల్దార్ పవన్ చంద్ర మాట్లాడారు, ప్రజా స్వామ్యంలో ఓటు హక్కు అత్యంత పవిత్రమైనదని, ప్రతి అరుదైన పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.యువత రాజకీయ అవగాహన పెంపొందించు కోవాల్సిన అవసరం ఉందని తెలిపాడు. ఎలాంటి భయాలు, ప్రలోభాలకు లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి లభించిన అత్యంత విలువైన హక్కు ఈ హక్కును వినియోగించుకోవడం మన బాధ్యతని, ఒక్క ఓటుతో దేశ భవిష్యత్తును నిర్ణయించే అవకాశం మనకు లభిస్తుందని అన్నారు. యువత ముందుకొచ్చి ఓటు హక్కును వినియోగించినప్పుడే ప్రజాస్వామ్యం బలోపేతం అవుతుందని అన్నారు. అంతర్జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు అధికారులు ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు వయస్సు నిండిన యువతి.యువకులు ఓటు నమోదు చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో. ప్రధాన ఉపాధ్యాయులు . ప్రభుత్వ అధికారులు. సర్పంచ్ వెంకటేష్ గౌడ్ . గ్రామస్తులు. విద్యార్థులు. తదితరులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ చట్టంపై కేంద్రం కక్ష పేదల పొట్ట కొట్టడమే బిజెపి లక్ష్యం

### యువజన కాంగ్రెస్ హుస్నాబాద్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల చైతన్య కుమార



**ఎల్కతుర్తి. :** కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం గాంధీ పేరుతో వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని చెరిపేయాలని యత్నం చేస్తుందని ఎర్రోళ్ల చైతన్య మండల కేంద్రంలో మాట్లాడుతూ విబి జి,రామ్, జి,చట్టంతో కూలీలకు కష్టాలు తప్పవని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నిరుపేదల సంక్షేమం కోసం యూపీఏ ప్రభుత్వం 2005లో రూపొందించిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పై కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కక్ష గట్టిస్తుందని చైతన్య ఆగ్రహం వ్యక్తం చేశారు గత యుపిఏ సర్కార్ గ్రామీణ నిరుపేదల సంక్షేమం కోసం పకడ్బందీగా ఉపాధి హామీ చట్టం అమలు చేసిందని పేర్కొన్నారు, గాంధీ పేరును చెరిపేయాలని కుట్రతో బిజెపి ప్రభుత్వం ఇప్పుడు దానిని రద్దు చేసిందని విమర్శించారు ఎంజి నరేగా పథకం గ్రామీణ జీవనోపాధి భద్రతకు మూల స్తంభంగా ఉందని అభివర్ణించారు, ఈ పథకంలో ఏటా దేశవ్యాప్తంగా 5 కోట్ల కుటుంబాల ఉపాధి పొందుతాయని గుర్తు చేశారు, దీనివల్ల గ్రామాల్లో వలసలను తగ్గించడంతోపాటు పేదలు బలహీన వర్గాల జీవన ప్రయాణాలు పెంచే వెసులుబాటు కలిగిందని తెలిపారు, గతంలో ఈ పథకం కింద నిధులను కేంద్రమే భరించిందని, కానీ కొత్త చట్టం ద్వారా 40 శాతం బడ్జెట్ కోతపెట్టే రాష్ట్రాల మీద భారం మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు, గ్రామ పంచాయతీల హక్కులను తీసేసారని ఆరోపించారు,వి, బిజీ, రామ్. జి చట్టం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు, ఈ చట్టం వల్ల కేంద్రం నోటిపై చేసే బడ్జెట్ కేటాయిస్తేనే ప్రజలకు పని లభిస్తుందని తెలిపారు, గతంలో ఏ గ్రామంలోనైనా పని కోరే వీలు ఉండేదని ప్రస్తుతం చట్టం వల్ల కేంద్రం ఎంపిక చేసిన పంచాయతీలలో మాత్రమే పని చేయవలసి ఉంటుందని అన్నారు, గతంలో ఏడాది పొడవునా పని కల్పించే వారిని ఇప్పుడు వ్యవసాయ సీజన్లో 60 రోజుల పనులపై నిషేధం విధించారని తెలిపారు, దీనివల్ల కూలీలకు పనులు తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు, గతంలో పనులు గ్రామ సభలో నిర్ణయించగా ప్రస్తుతం ఢిల్లీ నిర్ణయం పై ఆధారపడి ఉంటాయని వివరించారు, పాత చట్టంలో గ్రామ సభలు పంచాయతీలు ఉపాధి పనుల కోసం ఖర్చులను నిర్ణయిస్తే ఇకపై పనులను నిధులను కేంద్ర ప్రభుత్వమే నిర్ణయిస్తుందని చెప్పారు, గతంలో పనులు గ్రామ ఆస్తులుగా ఉండగా నేడు కాంట్రాక్టర్ ఆదారిత ప్రాజెక్టులు గా మారబోతున్నాయని వారు దియపట్టారు దీనివల్ల కనీస వేతనాల కన్నా తక్కువ చెల్లించే కూలీలను దోపిడికి గురి చేసే అవకాశాలు ఉన్నాయని పేర్కొన్నారు, కొత్త చట్టంతో మహిళల ఉపాధి అవకాశాలు తగ్గడం దళిత ఆదివాసి కుటుంబాలు తీవ్రంగా నష్టపోతాయని వెల్లడించారు, కొత్త చట్టం వల్ల పంచాయతీలు కేవలం నిర్ణయాలు అమలుపరిచే సంస్థలుగా మారి స్థానిక పనులపై నిర్ణయధికారులను కోల్పోతాయన్నారు, , విబి,జి రామ్ జి, చట్టాన్ని వెంటనే ఉపసహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని చైతన్య డిమాండ్ చేశారు.

# భారత ప్రజాస్వామ్య పౌరుల 16 వ ఓటు హక్కు అమలు దినోత్సవ వేడుకలు

### విద్యార్థులకు ప్రజల ఓటు హక్కుపై అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.





**అదిలాబాద్ జిల్లా ప్రతినిధి:**నిర్మల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో 16వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులందరూ సమాజంలో ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించాలన్నారు. ఓటు హక్కు అనేది ప్రజాస్వామ్యానికి సూచిక అని తెలిపారు. భారతదేశంలో ఓటు హక్కు అమలైన తీరును వివరించారు. విద్యాసంస్థల్లో ఉపాధ్యాయులు, పిల్లలందరికీ చిన్ననాటి నుంచే ఓటు హక్కు ప్రాముఖ్యతను తెలపాలన్నారు. సమావేశానికి హాజరైన వారితో కలిసి ఓటరు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమాలలో పాలుపంచుకున్న విద్యార్థులకు, అధికారులకు, క్రమం తప్పకుండా పలు ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకుంటున్న ఓటర్లను, కలెక్టర్ సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేశారు. వీరంతా సమాజానికి ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన సైకిల్ ర్యాలీని కలెక్టరేట్ ప్రాంగణంలో జెండాను ఊపి కలెక్టర్ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సేవా బాంధవి గడ్డం సుభాష్

### ఆపదలో ఆపద్బాంధవుడిలా నిలుస్తున్న మానవతావాది







**ముధోల్:జనవరి 25 :**ముధోల్:గతంలోనే ఎందరో ప్రాణాలు కాపాడి ప్రజల మన్నలను పొందిన మండల కేంద్రానికి సేవాబాంధవి గడ్డం సుభాష్ మరోసారి తన మానవతా దృక్పథాన్ని చాటుకున్నాడు.శనివారం రాత్రి పిచ్చికుక్క దాదాపు 12 మందికి కరవడం జరిగింది.బాసర కాలనీకి చెందిన పల్లోల్ల శివాబాయి,శాంతాబాయి కి తీవ్రంగా కరవడం జరిగింది.రాత్రి సమయంలో కుక్క కరవడం సహాయం కొరకు ఎవరిని ఆశ్రయించాలో తెలియని సమయంలో సేవాభావి, ఆపద్బాంధవుడైన గడ్డం సుభాష్ ను సంప్రదించగా అర్ధరాత్రి సమయంలో స్పందించి వారిని తన స్వంత వాహనంలో భైంసా ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్ళి అక్కడున్న సిబ్బందితో మాట్లాడి కుక్క కాటుకు విరుగుడు మందైన ఇంజెక్షన్లు ఇప్పించి అనంతరం శస్త్ర చికిత్స చేసిన పిదప తిరిగి వారిని సురక్షితంగా ఇంటికి తరలించారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు ఆపద్బాంధవుడి లా తమను ఆదుకున్నందుకు ఆయనకు ఎంతో ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.చేసిన సహాయానికి ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు.బాధితులకు ఏవైనా ఇబ్బందులు కలిగిన తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఎల్లపుడు గ్రామస్తులకు సహాయం చేయడానికి ముందుంటానని హామీనిచ్చారు.వారు చేసిన సేవలను గ్రామస్తులు సైతం అభినందించారు.

# మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పునరుద్ధరణ కోసం డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ప్రచారం





**ఆదిలాబాద్ జిల్లా ప్రతినిధి :**అసిఫాబాద్జిల్లా జైనూరు కెరమెరి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (MGN-REGA)ను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ, ఈనెల 26న రిపబ్లిక్ డే సందర్భంగా గ్రామ పంచాయతీల్లో తీర్మానం చేయాని ఏఐసీసీ, టీపీసీసీ పిలుపునిచ్చిన నేపథ్యంలో కుంరం భీమ్ ఆసిఫాబాద్ డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క ఆదివారం జైనూర్, కెరమెరి మండలాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జైనూర్ మండల కేంద్రంతో పాటు,జంగాం, కెరమెరి మండలం గోయెగావ్ తదితర గ్రామాలను సందర్శించిన సుగుణక్క, సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలను కలుసుకొని తీర్మానం ప్రాధాన్యతను వివరించారు. MGNREGA అనేది ఏ రాజకీయ పార్టీకి సంబంధించిన అంశం కాకుండా, పూర్తిగా గ్రామీణ ప్రజల ఉపాధి, గ్రామాల అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించినదని ఆమె స్పష్టం చేశారు.గ్రామ పంచాయతీల్లో తీర్మానం చేసి, సంబంధిత సర్పంచ్ సంతకం, ముద్రతో కూడిన ప్రతిని కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా డీసీసీ కార్యాలయానికి పంపాలని ఆమె కోరారు. ఈ విషయంలో అన్ని గ్రామాల సర్పంచ్లు, ప్రజాప్రతినిధులు పార్టీలకతీతంగా సహకరించి గ్రామాల అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రాథోడ్ రమేష్, జైనూర్ మండల అధ్యక్షుడు ముఖీద్, జంగాం సర్పంచ్ పేందూర్ అనసూయ-అర్జున్,ఉప సర్పంచ్ సయ్యద్ సజాద్,నాయకులు సుదర్శన్, భగవంత్ రావు, రహీం,అజ్జులాల,అబ్దుల్,ఇర్ఫాన్, సిద్దేశ్వర్, జైరామ్,ప్రకాష్, రఫీక్,కెరమెరి మండలం గోయెగావ్ సర్పంచ్ ఆత్రం ఆనంద్ రావు,ఉప సర్పంచ్ మొహోలీ, రామదాసు, వార్డు మెంబర్ సముద్రాల తిరుపతి, కాంగ్రెస్ కార్యకర్తలు కనక చరణ్ దాస్, కేంద్రే గణేష్ , మొహర్లే బుచన్న ,ఆడే దిలీప్, వాడాయి జీవన్,ఆడే బాపూజీ, పార్టీ లక్ష్మణ్, మందడే విశ్వనాథ్, ఖైరి ఉప సర్పంచ్ తక్సండే వినోద్, మొహర్లె సంతోష్ , మొహర్లే ఆత్మేశ్వరి,ఆడే శారద, నీకోడే ప్రశాంతి, వడై శంకర్ ,ఆడే రామ రావు జీ, ఆత్రం రాజు, ఆత్రం తిరుపతి, గుర్నులే హేమాజీ, షేక్ మహమ్మద్, షేక్ అహ్మద్,మహమ్మద్ సుజాయిత్ ఖాన్,మందడే తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ అభిమానులకు క్రేజీ అప్‌డేట్.. నేడు టీ20 మ్యాచ్ టికెట్ల విక్రయం




భారత్, న్యూజిలాండ్(India vs New Zealand) మధ్య ఐదు మ్యాచుల టీ20 సిరీస్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇప్పటి వరకు జరిగిన రెండు మ్యాచుల్లో టీమిండియానే విజయం సాధించింది. రెండో మ్యాచ్?లో ఇషాన్ కిషన్, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ అద్భుత ఇన్నింగ్స్ ఆడారు. దీంతో 208 పరుగుల భారీ టార్గెట్?ను నాలుగు ఓవర్లు మిగిలి ఉండగానే భారత జట్టు ఛేదించింది. ఇవాళ(ఆదివారం) గువాహటి వేదికగా మూడో టీ20 మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచులో గెలిచి.. సిరీస్?ను కైవసం చేసుకోవాలని భారత్ పట్టుదలగా ఉంది. ఇది ఇలా ఉంటే.. క్రికెట్ అభిమానులకు ఓ క్రేజీ అప్ డేట్ వచ్చింది. వైజాగ్ వేదికగా జరిగే మ్యాచుకు సంబంధించిన టికెట్ల విక్రయం(×అంఖు చీవష ్గ ఝశ్రీఖఅ ౯ష్ట ౨20 ్ఞఅఔఎవ ఝశ్రీవ) ప్రారంభం కానుంది.విశాఖ పట్నం వేదికగా భారత్?, న్యూజిలాండ్ మధ్య నాలుగో టీ20 మ్యాచ్? జరగనుంది. దీనికి సంబంధించి రెండో దశ టికెట్లను ఇవాళ(ఆదివారం) సాయంత్రం 5 గంటలకు విక్రయించనున్నారు. డిస్ట్రిక్ట్ యాప్? ద్వారా ఆన్?లైన్?లో టికెట్లు కొనుగోలు చేయవచ్చు. కనిష్ఠం ధర రూ.1,200 నుంచి గరిష్ఠంగా రూ.15,000 వరకు వివిధ డినామినేషన్లలో టికెట్లు అందుబాటులో ఉంటాయి. స్టేడియంలోని మొత్తం 18 స్టాండ్?లతో పాటు కార్పొరేట్? బాక్స్? టికెట్లను కూడా ఈ విడతలో విక్రయించనున్నారు. వైజాగ్ స్టేడియం మొత్తం సామర్థ్యం 27,251. ఇప్పటికే ఈ నెల 23న జరిగిన తొలి దశ విక్రయాల్లో చాలా వరకు టికెట్లు హాట్ కేకుల్లా అమ్ముడయ్యాయి. జనవరి 28న జరిగే నాలుగో మ్యాచ్? ఆడేందుకు భారత్, న్యూజిలాండ్? జట్లు ఈ నెల 26న విశాఖ చేరుకోనున్నాయి. 27న ఇరు జట్లు ఏసీఏ వీడీసీఏ స్టేడియంలో(Vizag 2026 cricket match) ప్రాక్టీస్? చేయనున్నాయి. 28వ తేదీ రాత్రి 7 గంటలకు మ్యాచ్? ప్రారంభం కానుంది.

## ఓటమి దిశగా హైదరాబాద్



**హైదరాబాద్:** ముంబైతో రంజీ మ్యాచ్?లో హైదరాబాద్? ఓటమి దిశగా పయనిస్తోంది. ముంబై తొలి ఇన్నింగ్స్? స్కోరు 560 పరుగులకు జవాబుగా..ఓవర్?నైట్? స్కోరు 138/2తో శనివారం తొలి ఇన్నింగ్స్? కొనసాగించిన హైదరాబాద్ 267 రన్స్?కు ఆలౌటైంది. దాంతో ఫాలోఆన్?లో పడిన హైదరాబాద్ రెండో ఇన్నింగ్స్?లో మూడోరోజు ఆఖరికి 166/7 స్కోరుతో కష్టాల్లో పడింది. ముంబై తొలి ఇన్నింగ్స్ స్కోరుకు 127 రన్స్? దూరంలో ఉన్న హైదరాబాద్‌కు చేతిలో 3 వికెట్లే ఉన్నాయి.

## వామ్మో.. పసిడి ధరలు.. మరీ ఇంతలా పెరిగాయేంటి!




బంగారం, వెండి ధరలు రోజుకో కొత్త రికార్డును సృష్టిస్తున్నాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, బలహీనపడుతున్న రూపాయి విలువ, కేంద్ర బ్యాంకుల బంగారం కొనుగోళు వెరసి ధరలు అంతకంతకూ పెరుగుతూనే ఉన్నాయి. హైదరాబాద్ బులియన్ మార్కెట్?లో శనివారం పసిడి, వెండి ధరలు మరోసారి భగ్గుమన్నాయి. మేలిమి బంగారం ధర రూ.3 వేల మేర, కిలో వెండి ధర రూ.5 వేల మేర పెరిగాయి. గుడ్ రిటర్న్స్ వెబ్?సైట్ ప్రకారం, హైదరాబాద్?లో ఆదివారం ఉదయం 6.00 గంటల సమయంలో 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం రూ.1,60,260గా ఉంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర కూడా రూ.1,46,900కు ఎగబాకింది. విజయవాడ, వైజాగ్ నగరాల్లో కూడా ఇదే రేటు ఉంది ఇక కిలో వెండి ధర ప్రస్తుతం రూ.3,65,000 వద్ద తచ్చాడుతోంది. వైజాగ్, విజయవాడల్లో దాదాపు ఇదే రేటు కొనసాగుతోంది. ఇక ముంబై, ఢిల్లీల్లో కిలో వెండి ధర అత్యల్పంగా రూ.3,35,000 వద్ద కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్?లో ప్రస్తుతం ఔన్స్ 24 క్యారెట్ బంగారం ధర రూ.4982 డాలర్ల వద్ద, ఔన్స్ వెండి ధర 103 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. రాబోయే రోజుల్లో ధరలు మరింత పెరుగుతాయని కూడా మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

## రూ.18 వేల ఇన్వెస్ట్‌మెంట్‌తో రూ.2.5 కోట్ల లాభం..!

స్టాక్ మార్కెట్లో నేరుగా పెట్టుబడి పెట్టడానికి ఇష్టపడని వారికి మరో ఫీచర్ మ్యూచువల్ ఫండ్. మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా అధిక లాభాలు పొందవచ్చని ప్రస్తుతం చాలా మంది మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారు. ఈ పరిస్థితిలో మ్యూచువల్ ఫండ్లలో పెట్టుబడి పెట్టడం ద్వారా నెలకు రూ.లక్ష ఆదాయం ఎలా పొందాలో వివరంగా చూద్దాం.మ్యూచువల్ ఫండ్ పథకాలు ఎలా పని చేస్తాయి ఒక వ్యక్తి మ్యూచువల్ ఫండ్?లో పెట్టుబడి పెడితే ఆ కంపెనీలు అతను పెట్టుబడి పెట్టిన డబ్బును మరికొన్ని కంపెనీలలో పెట్టుబడి పెడతాయి. అలా పెట్టుబడి పెట్టడం ద్వారా వచ్చే లాభం మ్యూచువల్ ఫండ్ సంపాదించే లాభం. SIP ద్వారా మ్యూచువల్ ఫండ్ పథకాలలో ప్రతి నెలా కొంత మొత్తాన్ని పెట్టుబడి పెట్టడం చాలా మందికి మంచి పెట్టుబడి అవకాశాన్ని అందిస్తుంది. దీని ప్రకారం.. ఒక వ్యక్తి మ్యూచువల్ ఫండ్ పథకంలో పెట్టుబడి పెడితే, నిర్దిష్ట సంవత్సరాల తర్వాత అతనికి మంచి మొత్తంలో లాభం లభిస్తుంది.మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు అద్భుతమైన రాబడిని ఇస్తాయని చాలా మందికి తెలిసినప్పటికీ, వాటిలో ఎలా పెట్టుబడి పెట్టాలో చాలామందికి తెలియదు. ఈ పరిస్థితిలో మీరు సరళమైన పద్ధతిని ఉపయోగించి పెట్టుబడి పెడితే, మీరు నెలకు రూ. లక్ష ఆదాయం సంపాదించవచ్చని CA నితిన్ కౌశిక్ తన శ పేజీలో పోస్ట్ చేశారు.అంటే మీరు నెలకు రూ. 18,000 ూఖ్రా పద్ధతిలో పెట్టుబడి పెట్టాలి. దీనిని ప్రతి సంవత్సరం 6 శాతం చొప్పున పెంచాలి. అంటే మీరు పెట్టుబడి పెట్టే మొత్తాన్ని ప్రతి సంవత్సరం 6 శాతం పెంచాలి. ఈ విధంగా మీరు వరుసగా 20 సంవత్సరాలు ఈ పద్ధతిని అనుసరించాలి. అప్పుడు, 20 సంవత్సరాల చివరి నాటికి, మీరు 2.5 కోట్ల వరకు నిధిని సృష్టించుకుంటారు. ఇందులో మీరు రూ.80 లక్షలు మాత్రమే పెట్టుబడి పెడతారు. ఈ విధంగా 20 సంవత్సరాలు క్రమపద్ధతిలో పెట్టుబడి పెట్టినందుకు ప్రతిఫలం లభిస్తుంది. మీరు ఆ కార్పస్ నుండి సంవత్సరానికి 5% ఉపసంహరించుకుంటే మీరు చాలా సంవత్సరాల పాటు రూ. 80,000- రూ. 1 లక్ష వరకు సులభంగా సంపాదించవచ్చని కౌశిక్ పేర్కొన్నాడు.

## పన్నుల తగ్గింపుపైనే ఆశలు..!

కేంద్ర బడ్జెట్ దగ్గర పడుతోంది. ఇందుకు మరికొద్ది రోజులే సమయం ఉంది. ఆదివారమైనా సరే..ఫిబ్రవరి 1నే బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్? సిద్ధమయ్యారు. దీంతో ఎప్పటిలానే వచ్చే కేంద్ర బడ్జెట్?పైనా మదుపరులు చాలా ఆశలు పెట్టుకున్నారు. ఆ ఆశలు ఏంటో తెలుసుకుందాం.కేంద్ర బడ్జెట్ అంటే అందరికీ కోటి ఆశలు. అందులోనూ క్యాపిటల్ మార్కెట్ మదుపరుల ఆశల గురించైతే ఇక చెప్పాల్సిన పనే లేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాలు, పెరుగుతున్న అంతర్జాతీయ ఉద్రిక్తలతో సెన్సెక్స్?, నిఫ్టీ ఇప్పటికే 'బేర్?' పట్టులోకి జారుకున్నాయి. డిఫెన్సివ్? షేర్లుగా ముద్ర పడిన కంపెనీల షేర్లూ ఇప్పుడు నేలచూపులు చూస్తున్నాయి. ఈ నేపథ్యంలో వచ్చే కేంద్ర బడ్జెట్? (2026-27)పై మదుపరుల అంచనాలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం.ద్రవ్య స్థిరీకరణ ద్రవ్య స్థిరీకరణ ఎంత బలంగా ఉంటే దేశ ఆర్థిక వ్యవస్థ, క్యాపిటల్ మార్కెట్లకు అంత మంచిది.

# ఐసీసీ చురకలు.. టీ20 ప్రపంచ కప్‌నకు జట్టును ప్రకటించిన పాకిస్తాన్

ఫిబ్రవరి 7 నుంచి టీ20 ప్రపంచ కప్ 2026 సమరం ప్రారంభం కానుంది.దీనికి భారత్-శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యమిస్తున్నాయి. ఈ మెగా టోర్నీ(T20 World Cup) కోసం పాకిస్తాన్ తమ జట్టును ప్రకటించింది. అయితే బంగ్లాదేశ్‌ను ప్రపంచ కప్ నుంచి తప్పించిన నేపథ్యంలో.. పాక్ కూడా అదే బాటలో నడుస్తుందని వార్తలు వచ్చాయి. బంగ్లాదేశ్?కు మద్దతు ఇచ్చిన పాక్?పై ఐసీసీ(ICC) తీవ్ర స్థాయిలో హెచ్చరికలు జారీ చేయడంతో పీసీబీ వెనక్కి తగ్గినట్లు తెలుస్తోంది. తాజాగా ఈ టోర్నీ కోసం 15 మందితో కూడిన జట్టును ప్రకటించింది. సల్మాన్ అలీ అఘూ సారథ్యంలో పీసీబీ(PCB) జట్టును ప్రకటించింది. బాబర్ ఆజం, షాహిన్ అఫ్రిదీలు తిరిగి జట్టులో చోటు దక్కించుకోగా.. హారిస్ రౌఫ్?పై వేటు పడింది.బంగ్లాను టీ20




ప్రపంచ కప్ నుంచి తప్పించిన నేపథ్యంలో ఆ దేశానికి బాసటగా పాక్ కూడా టోర్నీ నుంచి వైదొలుగుతుందా అన్న చర్చ మొదలైంది. దీనిపై పీసీబీ చీఫ్ మోసిన్ నఖ్వీ స్పందించాడు. 'ప్రభుత్వ నిర్ణయం ప్రకారమే పీసీబీ నడుచుకుంటుంది. మా ప్రభుత్వం వద్దంటే వాళ్లు ఇంకో జట్టును ఆహ్వానించవచ్చు' అని నఖ్వీ అన్నాడు. అయితే ఈ వ్యాఖ్యలను ఐసీసీ సీరియస్?గా తీసుకుంది. ఒకవేళ పాకిస్తాన్ కూడా టీ20 ప్రపంచకప్? నుంచి వైదొలిగితే ఆ దేశ క్రికెట్‌పై తీవ్ర ఆంక్షలు విధించేందుకు రంగం సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలోనే పాకిస్తాన్ మెగా టోర్నీ కోసం తమ జట్టును ప్రకటించింది.పాక్ జట్టు ఇదే..సల్మాన్ అలీ అఘూ, అబ్రార్ అహ్మద్, బాబర్ ఆజం, ఫహీం అష్రఫ్, ఫఖర్ జమాన్, ఖవాజా మహ్మద్, మహ్మద్ నవాజ్, మహ్మద్ సల్మాన్ మిర్జా, నసీం షా, ఫర్హాన్, సయం ఆయుబ్, షాదాబ్ ఖాన్, షాహీన్ షా అఫ్రిది, ఉస్మాన్ ఖాన్, ఉస్మాన్ తారిక్

# నో ఎన్‌ఓసీ -- నో సిరీస్.. పాకిస్థాన్‌ను ఏకాకిని చేసేందుకు ఐసీసీ మాస్టర్ ప్లాన్

నఖ్వీ చేసిన ఈ వ్యాఖ్యలపై ఐసీసీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. కేవలం హెచ్చరికలతో సరిపెట్టకుండా, ఒకవేళ పాకిస్థాన్ గనుక వరల్డ్ కప్?ను బహిష్కరిస్తే ఆ దేశంపై ఎన్నడూ లేని విధంగా కఠిన ఆంక్షలు విధించేందుకు ఐసీసీ సిద్ధమైంది. అవే గనుక అమలులోకి వస్తే పాకిస్థాన్ క్రికెట్ మనుగడకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉంది. ఐసీసీ విధించాలనుకుంటున్న ప్రధాన ఆంక్షలు ఇవేద్వైపాక్షిక సిరీస్?ల రద్దు: ఇతర దేశాలతో పాకిస్థాన్ ఆడే సిరీస్?లను పూర్తిగా నిలిపివేయడం.ఆసియా కప్ నుంచి బహిష్కరణ: ఆసియా క్రికెట్ కౌన్సిల్ నుంచి పాక్?ను తొలగించడం.పీఎస్?ఎల్?కు చెక్: పాకిస్థాన్ సూపర్ లీగ్?లో ఆడే విదేశీ ఆటగాళ్లకు వారి వారి క్రికెట్ బోర్డుల నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ రాకుండా చూడటం. దీనివల్ల పీఎస్?ఎల్ క్రేజ్ పూర్తిగా తగ్గిపోతుంది.ఆర్థిక ఆంక్షలు: ఐసీసీ నుంచి పాకిస్థాన్?కు అందే నిధులను నిలిపివేయడం.మొహ్సిన్ నఖ్వీ ఈ




విషయంలో తన పట్టు వీడటం లేదు. బంగ్లాదేశ్ ఒక పూర్తి స్థాయి ఐసీసీ సభ్య దేశమని, పాకిస్థాన్, భారత్ జట్లకు గతంలో హైబ్రిడ్ మోడల్ వర్తింపజేసినప్పుడు, బంగ్లాదేశ్?కు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ఆయన ప్రశ్నిస్తున్నారు. అయితే ఐసీసీ మాత్రం భద్రతా కారణాలపై స్వతంత్ర సంస్థలు ఇచ్చిన నివేదికల ప్రకారం భారత్?లో ఎటువంటి ముప్పు లేదని స్పష్టం చేస్తోంది. ప్రస్తుతం పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ విదేశీ పర్యటనలో ఉన్నారు. ఆయన తిరిగి వచ్చాక పాకిస్థాన్ ప్రభుత్వం తీసుకునే నిర్ణయంపైనే ఆ దేశ క్రికెట్ భవిష్యత్తు ఆధారపడి ఉంది. ఒకవేళ మొండిగా ముందుకెళ్తే మాత్రం పాకిస్థాన్ క్రికెట్ కోలుకోలేని దెబ్బ తినడం ఖాయమని క్రీడా విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. టీ20 వరల్డ్ కప్ 2026 వేదిక వివాదం ఇప్పుడు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మెడకు చుట్టుకునేలా కనిపిస్తోంది. భారత్?లో ఆడటానికి నిరాకరించి టోర్నీ నుంచి తప్పుకున్న బంగ్లాదేశ్?కు మద్దతుగా నిలిచిన పాకిస్థాన్?కు.. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ గట్టి వార్నింగ్ ఇచ్చింది. ఒకవేళ పాకిస్థాన్ కూడా వరల్డ్ కప్?ను బహిష్కరిస్తే, ఆ దేశాన్ని క్రికెట్ ప్రపంచం నుంచి పూర్తిగా ఏకాకిని చేస్తామని ఐసీసీ హెచ్చరించినట్లు తెలుస్తోంది

# ఒకే కార్డులోనే డెబిట్, క్రెడిట్ కార్డు సేవలు.. బ్యాంక్ కస్టమర్లకు రిలీఫ్.. ఇండియాలో లాంచ్..!

ప్రస్తుతం డెబిట్, క్రెడిట్ కార్డుకు రెండు వేర్వురు కార్డులు ఉన్నాయి. డెబిట్ కార్డ్ సేవలు వినియోగించుకోవాలంటే ఏటీఎం కార్డు సవరేటుగా ఉంటుంది. ఇక క్రెడిట్ కార్డు కోసం మరో ప్రత్యేక కార్డు ఉంటుంది. అయితే త్వరలో రెండింటికి ఒకే కార్డు రానుంది.ఇప్పటివరకు క్రెడిట్ కార్డ్ అంటే ప్రత్యేక కార్డు ఉండేది. ఇక డెబిట్ కార్డ్?కు ప్రత్యేక కార్డ్ ఉండేది. కానీ త్వరలో రెండింటికి ఒకే కార్డు రానుంది. ఈ మేరకు క్రెడిట్, డెబిట్ కార్డులు జారీ చేసే సంస్థల్లో ఒక్కటైన వీసా ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. త్వరలోనే ఈ విధానాన్ని అందుబాటులోకి తీసుకురానుంది. ఇప్పటివరకు ప్రతీ దానికి ప్రత్యేక కార్డులు ఉండటం వల్ల బ్యాంక్ కస్టమర్లకు మెయింటైన్ చేయడం కష్టమవుతుంది. పర్సు మొత్తం కార్డులతో నిండిపోతుంది. రాబోయే రోజుల్లో ఈ సమస్య తప్పనుంది. క్రెడిట్, డెబిట్ కార్డు ఉపయోగానికి క్రెడిట్ కమ్ డెబిట్ కార్డులను తీసుకురానున్నట్లు కార్డుల జారీ నెట్?వర్క్ సంస్థ వీసా వెల్లడించింది. ఇప్పటికే జపాన్?లో తీసుకురాగా.. త్వరలో భారత్?లోనూ ఈ కార్డులను జారీ చేసేందుకు సన్నాహాలు చేస్తోంది.ఒకే కార్డు రెండింటికి.. కొంతమంది నాలుగైదు బ్యాంక్ అకౌంట్లు కలిగి ఉంటున్నారు.



దీని వల్ల నాలుగైదు డెబిట్ కార్డులు ఉంటున్నాయి. అలాగే నాలుగైదు క్రెడిట్ కార్డులను కూడా వినియోగిస్తున్నారు. దీని వల్ల అన్ని కార్డులను పర్సులో క్యారీ చేయడం కష్టమవుతుంది. దీనిని చెక్ పెట్టేందుకు వీసా ఫ్లెక్సిబుల్ క్రెడిన్షియల్ పేరుతో ఒకే కార్డులో రెండు సేవలు ఉపయోగించుకేలా కొత్త పద్ధతిని తీసుకొస్తుంది. ఈ కార్డు ద్వారా చిన్న లావాదేవీలకు డెబిట్ కార్డు, పెద్ద మొత్తాలకు క్రెడిట్ కార్డు ఉపయోగించుకునే బ్యాంకుల యాప్స్?లో సెట్టింగ్స్ పెట్టుకోవచ్చు. అలాగే ఈ కార్డును ఫారెక్స్, ప్రీపెయిడ్ కార్డు గానూ వినియోగించుకోవచ్చు. వేర్వేరు అవసరాలకు ప్రత్యేక కార్డులు వాడాల్సిన అవసరం లేకుండా ఒకే కార్డు విధానాన్ని తీసుకొచ్చినట్లు వీసా సంస్థ పేర్కొంది.త్వరలో ఇండియాలో లాంచ్ ఇప్పటికే జపాన్?లో 50 లక్షల మంది ఈ కార్డులను వాడుతుండగా.. వియాత్నంలోనూ ఇలాంటి కార్డులను వీసా ప్రవేశపెట్టింది. త్వరలో భారత్?లో కూడా ఈ కార్డులను మనం చూడవచ్చన్నమాట. ఇప్పటికే ఆర్బీఐ అనుమతి కోసం వీసా సంస్థ దరఖాస్తు చేసుకుంది. ఆర్బీఐ, ఇతర నియంత్రణ సంస్థల నుంచి అనుమతి వచ్చాక వీటిని ఇండియాలో అధికారికంగా లాంచ్ చేయనుందని తెలుస్తోంది. ఇండియాలోని బ్యాంకులతో భాగ్యస్వామ్యంతో ఈ కార్డులను తీసుకురానుంది. ఇప్పటికే దేశంలోని ప్రైవేట్ బ్యాంక్ అయిన ఇండస్ ఇండ్ ఇలాంటి కార్డులను తీసుకొచ్చింది. ఒకే కార్డుపై ముందువైపు ఒక చిప్, వెనుకవైపు మరో చిప్ ఉంటుంది. ఇరువైపులా రెండు వేర్వేరు నెంబర్లు ఉంటాయి. ఇది ఒకవైపు డెబిట్.. మరోవైపు క్రెడిట్ కార్డులా పనిచేస్తుంది వీసా కొత్తగా తీసుకొస్తున్న కార్డుల తో త్వరలో అన్ని బ్యాంకుల్లో మనం ఇలాంటి కార్డులను చూడవచ్చు.

# ఇస్రోలో ఉద్యోగాలకు నోటిఫికేషన్ విడుదల.. నెలకు రూ.2 లక్షల జీతం

అహ్మదాబాద్‌లోని స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ISRO SAC)లోని వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న సైంటిస్ట్? ఇంజినీర్? ఉద్యోగాల భర్తీకి అర్హులైె అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్? విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్? కింద మొత్తం 49 పోస్టులను భర్తీ చేయనుంది..బెంగుళూరు కేంద్రంగా పని చేస్తున్న భారతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో).. అహ్మదాబాద్?లోని స్పేస్ అప్లికేషన్ సెంటర్ (ISRO SAC)లోని వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న సైంటిస్ట్? ఇంజినీర్ ఉద్యోగాల భర్తీకి అర్హులైె అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతూ నోటిఫికేషన్? విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్? కింద మొత్తం 49 పోస్టులను భర్తీ చేయనుంది. అర్హత కలిగిన అభ్యర్థులు జనవరి 23వ తేదీ నుంచి ఆన్?లైన్? విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చు.ఇతర వివరాలు ఈ కింద చెక్? చేసుకోవచ్చు.




.ఇస్రోలో సైంటిస్ట్?/ఇంజినీర్? (ఎస్?డీ/ఎస్?సీ) పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు పోస్టులను అనుసరించి సంబంధిత విభాగంలో పీహెచ్?డీ లేదా ఎంఈ లేదా ఎంటెక్? లేదా ఎంఎస్సీ లేదా బీఈ/బీటెక్? లేదా బీఎస్సీలో ఉత్తీర్ణత పొంది ఉండాలి. అలాగే నోటిఫికేషన్?లో సూచించిన విధంగా సంబంధిత పని అనుభవం కూడా ఉండాలి. అభ్యర్థుల వయోపరిమితి 2026 ఫిబ్రవరి 12వ తేదీ నాటికి 18 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి. ఓబీసీలకు మూడేళ్లు, ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు ఐదేళ్లు, దివ్యాంగులకు పదేళ్ల వరకు వయోపరిమితిలో సడలింపు ఉంటుంది.ఈ అర్హతలు ఉన్న వారు ఎవరైనా ఆన్?లైన్? విధానంలో ఫిబ్రవరి 12, 2026వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు ఫీజు కింద రూ.750 చొప్పున చెల్లించవల్సి ఉంటుంది. రాత పరీక్ష లేదా స్కిల్? టెస్ట్?, ఇంటర్వ్యూ ఆధారంగా తుది ఎంపిక ఉంటుంది. ఎంపికైన వారికి నెలకు రూ.56,100 నుంచి రూ.2,08,700 వరకు జీతంగా చెల్లిస్తారు. ఇతర వివరాలు ఈ కింది నోటిఫికేషన్?లో చెక్? చేసుకోండి.

# వివాహం తర్వాత ఆధార్ కార్డులో భర్త పేరును ఎలా జోడించాలి?



ఆధార్ కార్డు అనేది ఏ భారతీయ పౌరుడికైనా అత్యంత ముఖ్యమైన పత్రాలలో ఒకటి. అయితే మహిళకు పెళ్లి అయిన తర్వాత అత్తారింటికి వెళ్లాక ఆధార్?లో తండ్రి పేరు స్థానంలో భర్త పేరు చేర్చడం చాలా ముఖ్యం. మరి ఈ పేరులో ఎలా యాడ్? చేయాలో తెలుసుకుందాం..ఆధార్ కార్డు అనేది ఏ భారతీయ పౌరుడికైనా అత్యంత ముఖ్యమైన పత్రాలలో ఒకటి. ఇది కొన్ని ప్రభుత్వ సంబంధిత ప్రయోజనాల కోసం అవసరం. మీరు ఇటీవల వివాహం చేసుకుని మీ భర్త పేరును మీ ఆధార్ కార్డులో చేర్చాలనుకుంటే సులభంగానే ఉంటుంది. ఇది బ్యాంక్ ఖాతా అప్?డేట్?లు, పాస్?పోర్ట్, రేషన్ కార్డ్, బీమా లేదా ఉమ్మడి ఖాతాల వంటి ప్రయోజనాల కోసం ధృవీకరణను సులభతరం చేస్తుంది.మీ ఆధార్ కార్డులో మీ భర్త పేరును జోడించడానికి వివాహ ధృవీకరణ పత్రం అత్యంత ముఖ్యమైన పత్రం. అదనంగా భార్య, మీ భర్త ఇద్దరి ఆధార్ కార్డులు అవసరం. ఎంచుకున్న ID కార్డులు కూడా అవసరం కావచ్చు. మీ ఆధార్ కార్డుకు లింక్ చేసిన మొబైల్ నంబర్ యాక్టివ్?గా ఉండాలి. మీరు UIDAI వెబ్‌సైట్‌లో చెల్లుబాటు అయ్యే, ప్రభుత్వం ఆమోదించిన పత్రాల జాబితాను చూడవచ్చు.మీ దగ్గర అవసరమైన అన్ని పత్రాలు ఉంటే మీరు UIDAI వెబ్‌సైట్‌లో అపాయింట్?మెంట్ బుక్ చేసుకోవచ్చు. దీని కోసం ముందుగా అధికారిక UIDAI వెబ్?సైట్?ను సందర్శించండి. ఇక్కడ మీరు బుక్ యాన్ అపాయింట్?మెంట్ ఆప్షన్?ను ఎంచుకుని, సమీపంలోని సపోర్ట్ సెంటర్, టైమ్ స్లాట్?ను ఎంచుకోండి. ఇప్పుడు ఇక్కడ మీరు అవసరమైన సమాచారాన్ని పూరించడం, అపాయింట్?మెంట్?ను నిర్ధారించడం వంటి కొన్ని సమాచారాన్ని పూరించమని అడుగుతారు. ఆ తర్వాత నిర్ణీత సమయంలో ఆధార్ సేవా కేంద్రానికి చేరుకుని మిగిలిన ప్రక్రియను పూర్తి చేయండి.మీరు ఆన్?లైన్ అపాయింట్?మెంట్ తీసుకోకూడదనుకుంటే, మీరు నేరుగా ఆధార్ అప్?డేట్ లేదా కరెక్షన్ ఫారమ్?ను పూరించవచ్చు. కేర్ ఆఫ్ (C/O) విభాగంలో మీ భర్త పేరును జోడించే ఎంపికను ఎంచుకోండి. అవసరమైన పత్రాలను జత చేసి బయోమెట్రిక్ ధృవీకరణ తర్వాత ఆధార్ సేవా కేంద్రానికి సమర్పించండి. మీరు ఇక్కడి నుండి అప్?డేట్ స్లిప్?ను పొందుతారు.మీ ఆధార్ కార్డులో ఈ మార్పు చేయడానికి రూ.50 రుసుము చెల్లించాలి. దానిని మీరు ఆధార్ సేవా కేంద్రంలో చెల్లించాలి. మీ భర్త పేరును మీ ఆధార్ కార్డులో చేర్చడం తప్పనిసరి కాదు. కానీ చాలా సందర్భాలలో ఇది సౌకర్యవంతంగా ఉంటుంది. ఆధార్ కార్డు అప్?డేట్? చేయడానికి 7 నుండి 15 రోజులు పట్టవచ్చు. మీరు UIDAI వెబ్?సైట్?లోని అప్?డేట్? స్టేటస్?తో తనిఖీ చేయవచ్చు.

# ప్రియాంక 'ద బ్లఫ్' ట్రైలర్ చూశారా మహేష్ బాబు





గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా నటిస్తున్న హాలీవుడ్ యాక్షన్ థ్రిల్లర్ 'ద బ్లఫ్' ట్రైలర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ ట్రైలర్‌పై టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు స్పందించిన తీరు ఇప్పుడు నెటిజన్ల మనసు గెలుచుకుంటోంది.మహేష్ బాబు ప్రశంసలు.. మురిసిపోయిన ప్రియాంక చోప్రాఎస్ఎస్ రాజమౌళి ప్రతిష్టాత్మక చిత్రం 'వారణాసి' మహేష్ బాబు, ప్రియాంక చోప్రా కలిసి నటించబోతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వీరిద్దరి మధ్య సాన్నిహిత్యం పెరుగుతోంది. తాజాగా ప్రియాంక నటిస్తున్న హాలీవుడ్ సినిమా 'ద బ్లఫ్' ట్రైలర్‌ను చూసిన మహేష్ బాబు, తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ప్రత్యేకంగా పోస్ట్ చేశారు.మహేష్ బాబు తన పోస్ట్‌లో ఇలా రాసుకొచ్చారు. "ట్రైలర్ చాలా బాగుంది. ప్రియాంక చోప్రా మరోసారి చాలా పవర్‌ఫుల్, స్ట్రాంగ్ రోల్‌లో కనిపిస్తోంది. ఫిబ్రవరి 25న విడుదల కాబోతున్న 'ద బ్లఫ్' టీమ్ మొత్తానికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు." అంటూ మహేష్ బాబు ప్రశంలు కురిపించారు. మహేష్ బాబు తనను అచంచలమైన, అద్భుతమైన నటిగా అభివర్ణించడంపై ప్రియాంక చోప్రా ఫిదా అయిపోయింది. వెంటనే ఆయన పోస్ట్‌కు రిప్లై ఇస్తూ.. "థాంక్యూ దోస్త్" అంటూ రెడ్ హార్ట్, నమస్కారం చేస్తున్న ఎమోజీలను జత చేసింది.'ద బ్లఫ్' విశేషాలుఈ సినిమాలో ప్రియాంక చోప్రా 'బ్లడీ మేరీ' అనే మాజీ సముద్రపు దొంగ పాత్రలో కనిపిస్తోంది. తన గతాన్ని వదిలేసి ప్రశాంతంగా బ్రతకాలనుకునే ఆమెకు ఎదురైన సవాళ్లే ఈ సినిమా కథ. ఈ చిత్రం ఫిబ్రవరి 25న అమెజాన్ ప్రైమ్ వీడియోలో నేరుగా విడుదల కానుంది.'వారణాసి'లో మహేష్–ప్రియాంక జోడీ రాజమౌళి దర్శకత్వంలో రాబోతున్న అడ్వెంచర్ డ్రామా 'వారణాసి' పై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా 2027 సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో మహేష్, ప్రియాంకలతో పాటు పృథ్వీరాజ్ సుకుమారన్, ప్రకాష్ రాజ్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రియాంక చోప్రా ఫస్ట్ లుక్ (పసుపు రంగు చీరలో తుపాకీ పట్టుకున్న స్టిల్) వైరల్ అయ్యింది. కొన్నేళ్ల తర్వాత ప్రియాంక చోప్రా నేరుగా ఓ భారతీయ చిత్రంలో, అది కూడా మహేష్ బాబు సరసన నటిస్తుండటంతో ఎదురుచూస్తున్నారు.

## బన్నీ, సందీప్ రెడ్డి వంగా మూవీ ఫిక్స్..




ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప 2 మూవీతో పాన్ ఇండియా రేంజ్ లో క్రేజ్ సంపాదించారు. ప్రస్తుతం కోలీవుడ్ డైరెక్టర్ అట్లీతో ఓ మూవీ చేస్తున్నారు బన్నీ. ఇటీవల కోలీవుడ్ కు చెందిన మరో స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ తోనూ ఓ మూవీ చేయను న్నారు అల్లు అర్జున్. ఇందుకు సంబం ధించిన గ్లింప్స్ ఇటీవల విడుదలైంది. అయితే ఇప్పుడు మరో వార్త కూడా నెట్టింట వైరల్ అవుతోంది. సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగాతో బన్నీ ఓ మూవీ చేయనున్నట్లు సమాచారం అందుతోంది. తాజాగా ఈ క్రేజీ కాంబో కన్ఫామ్ అయినట్టు సమాచారం.ఐకాన్ స్టార్ అల్లు అర్జున వరుసగా భారీ మూవీస్ తో దూసుకెళ్తున్నారు. ఇటీవల అల్లు అర్జున్– తమిళ స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ కాంబోలో ఓ సినిమా ఫిక్స్ అయిన విషయం తెలిసిందే. ఈ కాంబోలో సినిమాను కన్ఫార్మ్ చేస్తూ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీస్ ఇటీవల అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ఓ స్పెషల్ వీడియో గ్లింప్స్‌ను మేకర్స్‌సోషల్ మీడియాలో ఓ పోస్ట్ చేశారు. ఈ ఏడాదే ఈ ప్రాజెక్ట్‌పట్టాలెక్కనుంది. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచంద్రన్‌సంగీతం అందించనున్నారు.అయితే ప్రస్తుతం మరో క్రేజీ న్యూస్ వైరల్ అవుతోంది. అల్లు అర్జున్– సందీప్ రెడ్డి వంగా కాంబో ఓకే అయినట్లు సమాచారం. ఈ విషయాన్ని ప్రొడ్యూసర్ భూషణ్ కుమార్ కన్ఫామ్ చేసినట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్ కు సంబంధించిన పూర్తి వివరాలు బయటకు రానున్నాయి. ప్రస్తుతం సందీప్ రెడ్డి వంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో స్పిరిట్ మూవీ చేస్తున్నాడు. ఈ మూవీ వచ్చే ఏడాది మార్చి 5 న విడుదలకు సిద్ధం అవుతోంది. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా సాగుతోంది. ఈ మూవీలో పవర్ ఫుల్ పోలీస్ ఆఫీసర్ గా ప్రభాస్ కనిపించనున్నట్లు సమాచారం.
ఇక సందీప్ రెడ్డి వంగా సినిమాలు చూస్తే.. అని చెప్పొచ్చు.

## హృతిక్‌కు ఏమైంది అభిమానుల్లో మొదలైన టెన్షన్



బాలీవుడ్ సూపర్ స్టార్, అద్భుతమైన డాన్స్ 'గ్రీక్ గాడ్'గా పేరొందిన హృతిక్ రోషన్ ఆరోగ్య పరిస్థితి ఇప్పుడు ఆయన అభిమానులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. తాజాగా ముంబయిలో జరిగిన దర్శకుడు గోల్డీ బెహల్ పుట్టినరోజు వేడుకలకు హృతిక్ హాజరయ్యారు. అయితే అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తూ ఆయన 'ఎల్బో క్రచస్' (ముంజేతి సపోర్ట్ స్టిక్స్) సాయంతో నడుస్తూ కనిపించారు. ఇందుకు సంబం ధించిన ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో, 'హృతిక్‌కు ఏమైంది మళ్లీ పాత గాయం తిరగబెట్టిందా' అంటూ నెటిజన్లు ఆరా తీస్తున్నారు. వేడుకలో చిరునవ్వుతోనే ఉన్నప్పటికీ, ఆయన నడవడానికి ఇబ్బంది పడటం అభిమానుల మనసును కలచివేస్తోంది.వాస్తవానికి హృతిక్ రోషన్ ఇలా కర్ర సాయంతో కనిపించడం ఇది మొదటిసారి కాదు. గత ఏడాది ఫిబ్రవరిలోనూ ఆయన క్రచస్ వాడుతూ కనిపించినప్పుడు స్వయంగా సోషల్ మీడియా వేదికగా వివరణ ఇచ్చారు. కాలి కండరాలకు తీవ్రమైన గాయం కావడం వల్లే తాను సపోర్ట్ తీసుకుంటున్నానని అప్ప ట్లో వెల్లడించారు. తాజా విజువల్స్ చూస్తుంటే, ఆయన మళ్లీ అదే తరహా కండరాల సమస్యతోనో లేదా ఏదైనా కొత్త స్ప్రెయిన్‌తోనో బాధ పడుతున్నట్లు స్పష్టమవుతోంది. అయితే ఈసారి ఆయన నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన రాకపోవడంతో ఆందోళన మరింత ముదిరింది. కొందరు అభిమానులు ఆయన త్వరగా కోలుకోవాలంటూ 'గెట్ వెల్ సూన్' సందేశాలతో సోషల్ మీడియాను నింపేస్తున్నారు.వృత్తిపరంగా స్టేజ్‌లో ఉన్నారు.

## నిర్మాతకు అండగా నిలిచిన రాజాసాబ్..



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన రాజాసాబ్ నిరాశపరిచిన విషయం తెలిసిందే. ఈ సినిమాని ప్రముఖ నిర్మాణ సంస్థ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ నిర్మించింది. ఈ సంస్థ ఇటీవల కాలంలో రిలీజ్ చేసిన సినిమాలు ఫ్లాప్ అవ్వడంతో భారీగా నష్టాలు వచ్చాయి. దీంతో రాజాసాబ్ హిట్ అయితే.. భారీగా లాభాలు వస్తే.. నష్టాల నంచి బయటపడచ్చు అనుకున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత విశ్వప్రసాద్. కానీ.. రాజాసాబ్ ఫ్లాప్ అయ్యింది. నిర్మాతకు నష్టాలను మిగిల్చింది. దీంతో నిర్మాతకు అండగా.. ఆపద్బాంధవుడుగా నిలిచాడట ప్రభాస్. ఇంతకీ.. నిర్మాత కోసం రాజాసాబ్ ఏం చేయనున్నాడు..ప్రభాస్ నటించిన ఆదిపురుష్ మూవీ రైట్స్ ను విశ్వప్రసాద్ తీసుకున్నారు. ఆ సినిమా నష్టాలు మిగల్చడంతో.. సినిమా చేస్తానని మాట ఇచ్చారు. ఆ మాట ప్రకారమే.. రాజాసాబ్ చేశారు. అయితే.. రాజాసాబ్ మూవీ కూడా ఇప్పుడు నిర్మాతకు నష్టాలు తీసుకువచ్చింది. ఇప్పుడు కూడా నిర్మాతకు అండగా నిలిచాడట ప్రభాస్. రాజాసాబ్ ఫ్లాప్ అవ్వడంతో.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి మరో సినిమా చేస్తానని మాట ఇచ్చాడట ప్రభాస్. అంతే కాకుండా.. స్పిరిట్ మూవీ రైట్స్ ను పీపుల్ మీడియా ఫ్యాక్టరీకి ఇచ్చేలా చూస్తానని మాట ఇచ్చారట. నిజంగా ఇంతలా ప్రభాస్ నిర్మాతకు అండగా నిలవడం గొప్ప విషయం.అయితే.. ప్రభాస్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో మరో సినిమా చేస్తానని వార్త బయటకు వచ్చినప్పటి నుంచి ఎప్పుడు చేస్తాడు అనేది ఆసక్తిగా మారింది. మేటర్ ఏంటంటే.. ప్రస్తుతం ప్రభాస్ స్పిరిట్, ఫౌజీ సినిమాల్లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాల తర్వాత కల్కి 2, సలార్ 2 చేయాలి. ప్రస్తుతం సెట్స్ పై ఉన్న స్పిరిట్, ఫౌజీ ఎప్పుడు కంప్లీట్ అవుతాయో క్లారిటీ లేదు. కల్కి 2, సలార్ 2 ఎప్పుడు పట్టాలెక్కుతాయో తెలియాల్సివుంది. అలాగే ప్రశాంత్ వర్మతో కూడా సినిమా చేస్తానని మాట ఇచ్చాడు. ఇన్ని ప్రాజెక్టులు కంప్లీట్ అయిన తర్వాత అంటే.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్ చాలా కాలం వెయిట్ చేయకతప్పదు.

## అతన్ని ప్రేమించా కానీ అమ్మాయిల పిచ్చోడని వదిలేశా స్టార్ బ్యూటీ



ప్రియా భవాని శంకర్ తమిళ సినీ పరిశ్రమలో వరుస సినిమాల్లో నటిస్తూ బిజీగా ఉంది. తనదైన అందం, అభినయంతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. మొదట న్యూస్ రీడర్‌గా కెరీర్ ప్రారంభించి.. ఆ తర్వాత 2014లో సీరియల్స్ ద్వారా టెలివిజన్ రంగంలోకి అడుగుపెట్టింది. 2017లో "మేయా దమాన్" అనే తమిళ సినిమా ద్వారా నటిగా కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. మొదటి మూవీతోనే ప్రేక్షకుల్లో గుర్తింపు తెచ్చుకుంది.అలానే తెలుగులోనూ "కళ్యాణం కమనీయం" మూవీతో ప్రేక్షకులను పలకరించింది. ఆ తర్వాత గోపీచంద్ తో 'భీమా', సత్యదేవ్ సరసన 'జీబ్రా' సినిమాల్లో మెప్పించింది. అలానే డబ్బింగ్ సినిమాలు ఇండియన్ 2, డిమోంటీ కాలనీ 2, బ్లాక్ తో కూడా మంచి గుర్తింపు సంపాదించింది. వీటితో పాటు నాగ చైతన్య సరసన "ధూత" వెబ్ సిరీస్‌లో నటించింది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ ముద్దుగుమ్మ.. తన టాక్సిక్ రిలేషన్ షిప్ గురించి బయటపెట్టింది. తన మాజీ ప్రియుడి గురించి చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ వైరల్ అవుతున్నాయి.ప్రియా భవానీ శంకర్ మాట్లాడుతూ..కాలేజీలో ఒక వ్యక్తితో ప్రేమలో ఉన్నానని తెలిపింది.
కానీ అతడు చాలా మంది అమ్మాయిలతో డేటింగ్ చేశాడని.. విధేయత లేని రిలేషన్ షిప్ లో ఎక్కువకాలం ఉండాల్సిన అవసరం లేదని తెలిపింది.

## విజయ్ దేవరకొండ కొత్త సినిమా టైటిల్ ఇదే.. గూస్ బంప్స్ గ్యారంటీ..






టాలీవుడ్ యంగ్ హీరో విజయ్ దేవరకొండ వరుస సినిమాలతో దూసుకెళ్తున్నాడు. హిట్– ఫ్లాఫ్ టాక్ తో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్నాడు. గతేడాది కింగ్డమ్ మూవీతో వచ్చినా ఆ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజ యం సాధించలేకపోయింది. ఇక ప్రస్తుతం విజయ్ దేవరకొండ దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ తో ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీ రాయలసీమ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతోంది.అయితే తాజాగా ఈ మూవీకి సంబంధించిన టైటిల్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ సినిమాకు 'రణబలి' అనే శక్తివంతమైన టైటిల్ ను పెట్టినట్లు సమాచారం. దీనిపై జనవరి 26 న క్లారిటీ రానుంది. ఎందుకంటే జనవరి 26 రిపబ్లిక్ డే సందర్భంగా ఈ మూవీ టైటిల్ గ్లింప్స్ ను విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ ఇదివరకే ప్రకటించింది. యథార్థ సంఘటనల ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రం ఒక పీరియడ్ యాక్షన్ డ్రామాగా ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు సమాచారం. మూవీ టైటిల్ 'రణబలి' అని వస్తున్న వార్తల నేపథ్యంలో చిత్రంపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి.భారత్ కు స్వాతంత్ర్యం రాకముందు రాయలసీమ ప్రాంతంలో పరిస్థితులు, కరవు, వలసలు, జానపద కథలు, తిరుగుబాటు భావాలు లాంటి పలు అంశాల మేళవింపుతో ఈ కథను దర్శకుడు రాహుల్ సాంకృత్యాయన్ సిద్ధం చేసుకున్నట్లు సమాచారం. ఇక ఈ సినిమాలో విజయ్ దేవరకొండ ఒక వీరయోధుడి పాత్రలో కనిపించబోతున్నట్టు తెలుస్తోంది. దీనిపై మరికొన్ని గంటల్లో స్పష్టత రానుంది.
కరూరు తొక్కిసలాటలో మృతి చెందిన వారికి మీ నివాళులు అర్పించండిఇక ఈ మూవీతో పాటు రవికిరణ్ కోలా దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు విజయ్ దేవరకొండ. అదే 'రౌడీ జనార్దన'.. ఇటీవల ఈ మూవీకి సంబంధించి టైటిల్ గ్లింప్స్‌రిలీజ్ అయింది. గ్లింప్స్ చూస్తే విజయ్ ఇప్పటివరకు టచ్ చేయని జానర్ లో ఇది తెరకెక్కుతుందని అర్థమవుతోంది. 'కొమ్ములు తిరిగిన రాక్షసులు, రక్తానికి మరిగిన రౌడీలు' అనే డైలాగులు గూస్‌బంప్స్ తెప్పిస్తున్నాయి.
రాయలసీమలోని కలింగపట్నం అనే విలేజ్ బ్యాక్?డ్రాప్ లో ఈ సినిమా సాగనున్నట్లు స్పష్టం అవుతోంది.

# టాలీవుడ్ టాప్ రీజినల్ గ్రాసర్స్ లో 'మన శంకరవరప్రసాద్ గారు'



టాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర ఇప్పుడు ఒక కొత్త రికార్డు నమోదైనట్లు తెలుస్తోంది. పాన్ ఇండియా ట్రెండ్ నడుస్తున్న ఈ రోజుల్లో.. కేవలం రీజినల్ మార్కెట్ (హిందీలో రిలీజ్ కాకుండా) మీదనే ఫోకస్ పెట్టి భారీ వసూళ్లు రాబట్టడం ఒక సవాల్. అలాంటి ఛాలెంజ్ లో మెగాస్టార్ చిరంజీవి తన లేటెస్ట్ మూవీ 'మన శంకరవరప్రసాద్ గారు' తో సరికొత్త హిస్టరీ క్రియేట్ చేశారు. కేవలం తెలుగు వెర్షన్ తోనే ఈ స్థాయి వసూళ్లు రాబట్టడం అంటే మెగాస్టార్ క్రేజ్ ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు.గత కొన్నేళ్లుగా రీజినల్ పరంగా అత్యధిక వసూళ్లు రాబట్టిన సినిమాగా అల్లు అర్జున్ 'అల వైకుంఠపురములో' నిలిచింది. కానీ ఇప్పుడు ఆ రికార్డును చిరంజీవి అధిగమిం నట్లు ట్రేడ్ పండితులు చెబుతున్నారు. సంక్రాంతి సీజన్ లో వింటేజ్ బాక్సాఫీస్ రికార్డులను బ్రేక్ చేసే హీరోగా క్రేజ్ తెచ్చుకున్న మెగాస్టార్.. ఈసారి కూడా పండుగను తన ఖాతాలో వేసుకున్నారు. కేవలం 12 రోజుల్లోనే బన్నీ రికార్డును బ్రేక్ చేయడం టాలీవుడ్ లో హాట్ టాపిక్ గా మారింది.ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు సృష్టిస్తోంది. నిన్న 13వ రోజు నాడు బుక్‌మైషో ప్లాట్‌ఫామ్‌లో ఏకంగా 101.79కే టికెట్లు అమ్ముడవ్వడం మెగాస్టార్ స్టామినాకు నిదర్శనం. ట్రేడ్ లెక్కల ప్రకారం.. ఈ సినిమా ఇప్పటివరకు రూ. 255 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి టాప్ ప్లేస్‌కు చేరుకుంది. ఈ వసూళ్లతో అల్లు అర్జున్ 'అల వైకుంఠపురములో' సాధించిన రూ. 250 కోట్ల రికార్డును ఈ సినిమా దాటేసింది.ఈ రేసులో విక్టరీ వెంకటేష్ కూడా గట్టి పోటీ ఇచ్చారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా కూడా సుమారు రూ. 245 కోట్ల మార్కును అందుకుని మూడో స్థానంలో నిలిచింది. మూడు కూడా పండగ సీజన్ లో వచ్చినవే, టాప్ 3 లిస్టులోకి చేరడం విశేషం.

## ఆ బ్యూటీతో మెగాస్టార్ మూవీ చేస్తే బ్లాక్ బస్టర్ పక్కా.. ఎవరా లక్కీ లేడీ



మెగాస్టార్ చిరంజీవి ప్రస్తుతం ఫుల్ సంతోషంలో ఉన్నారు. సంక్రాంతి పండుగను సందర్భంగా ఆయన నటించిన " మన శంకర వరప్రసాద్ గారు" ప్రేక్షకుల ముందుకు వచ్చింది. టాలెంటెడ్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కించిన ఈ చిత్రం ఫస్ట్ షో నుంచే బ్లాక్‌బస్టర్ టాక్‌తో దూసు కుపోతోంది. ఈ చిత్రంతో అటు మాస్, ఇటు ఫ్యామిలీ అలరించారు. అంతే కాకుండా చిరు కెరీర్‌లోనే తొలిసారి రూ.300 కోట్ల క్లబ్‌లోకి ప్రవేశించారు. మొత్తానికి వింటేజ్ బాస్ ఈజ్ బ్యాక్ అంటూ అభిమానులు పండగ చేసుకుంటున్నారు. ఈ విజయంతో చిరు నెక్స్ట్ ప్రాజెక్ట్ పై అంచనాలు భారీగా పెరిగాయి.కాగా ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ గెస్ట్ అప్పియరెన్స్ ఇవ్వగా.. లేడి సూపర్ స్టార్ నయనతార హీరోయిన్ గా నటించింది. కేథరిన్ ముఖ్య పాత్ర పోషించగా.. భీమ్స్ సిసిరీలియో సంగీతం సమకూర్చారు. అలానే ఈ మూవీని చిరంజీవి కూతురు సుస్మిత కొణిదెల, నిర్మాత సాహు గారపాటి తమ గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్, షైన్ స్క్రీన్ బ్యానర్లపై నిర్మించారు. అయితే ఇప్పుడు అనూహ్యంగా సోషల్ మీడియాలో జోరుగా ఓ చర్చ నడుస్తోంది. మెగాస్టార్ చిరంజీవి మూవీలో ఆ నటి ఉంటే హిట్ పక్కా అంటూ కామెంట్స్ చేస్తున్నారు. దీంతో ఆ నటి ఎవరా అని అంతా తెగ కామెంట్స్ చేస్తూ డిస్కషన్ చేస్తున్నారు.మెగాస్టార్ చిరంజీవి సినిమాల్లోకి తిరిగి వచ్చిన తర్వాత వరుసగా ఇది మూడో విక్టరీ. ఖైదీ నెం.150, వాల్తేర్ వీరయ్య, మన శంకర వరప్రసాద్ గారు సినిమాలు బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ గా నిలిచాయి. మిగితా సినిమాలు ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయాయి. దీంతో హిట్ సినిమాలకు ఒకే కామన్ పాయింట్ ఉందని కొందరు అభిమానులు చెబుతున్నారు. అదే.. నటి క్యాథరిన్ ట్రెసా. వాల్తేర్ వీరయ్య, మన శంకర పాత్రలు పోషించింది.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com